# ఉద్యమబాట

టి. దేవేందర్ గౌడ్

దేవేంద్ర ఫౌండేషన్
8-2-50, రోడ్ నెంబర్ 1, బంజారాహిల్స్,
హైదరాబాద్- 500034,
తెలంగాణ రాష్ట్రం.

**Udyama Baata by**
**Sri T. Devender Goud**

**First Edition:**
March-2016

**Copies:** 3000

**Price:** ₹100/-

Published by:
**Devendra Foundation**
8-2-503, Road No. 7,
Pin: 500034
Telangana,India

**Cover Design:**
Myriad Concepts

**DTP :**
Ismaiel Baig

**Design & Layout :**
Balu

**Printed at:**
Anupama Printers,
Shanthi Nagar,
Hyderabad.

“ప్రజా సమస్యల పరిష్కారం కొరకు
రాజీలేని పోరాటాలు, ఉద్యమాలు
నిర్మించి సమాజ చైతన్యానికి కృషి
చేసిన మహానుభావులకు
ఈ పుస్తకం అంకితం”

# అంశాలు

**నేపథ్యం** **7**

**గోదావరి జలసాధన యాత్ర ఎందుకు చేయవలసి వచ్చిందంటే..!** **13**

గోదావరి నదీ జలాలు– ప్రాంతాల వారీ కేటాయింపులు– చారిత్రక వాస్తవాలు

పాదయాత్ర సాగిందిలా...

గోదావరి జలసాధన యాత్ర ప్రారంభం...

ప్రాంతీయ అసమానతలకు ప్రభుత్వం ఆజ్యం

నిజాం కాలేజీలో పాదయాత్ర ముగింపు బహిరంగ సభ

**బాబ్లీ ఉద్యమం** **91**

ఉద్యమంలో ముఖ్య ఘట్టాలు

తెలంగాణకు శాపం– బాబ్లీ అక్రమ నిర్మాణం

బాబ్లీపై అసెంబ్లీలో ప్రస్థావన

ఎస్సారెస్పీ వద్ద మహాధర్నా

మహాజులుం– నెత్తురుచిందిన బాబ్లీ ఆందోళన

తెలంగాణ జిల్లాల బంద్

ఢిల్లీలో బాబ్లీపై మహాధర్నా

**బడుగు వర్గాల సంక్షేమ యాత్ర** **127**

సంక్షోభ వసతి గృహాలు

హాస్టళ్ల సమస్యలపై సమరభేరీ– రాష్ట్ర వ్యాప్త పర్యటనలు

దేవేందర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

వసతి గృహాలపై ఎలుగెత్తిన విపక్షం... శాసనసభ నుంచి నిష్క్రమణ

**పేదలకు ఇళ్ల స్థలాలకై ఉద్యమం** **171**

పాదయాత్ర ప్రారంభం

బహిరంగ సభ

# నేపథ్యం

ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు, సార్వభౌమాధికారులు.. ప్రజలయొక్క ప్రజల కొరకు, ప్రజల చేత పరిపాలించేదే ప్రజాస్వామ్య వ్యవస్థ. ప్రపంచంలో 6వ వంతు జనాభా భారతదేశంలో ఉంది. ఇక్కడి ప్రజలకు విభిన్న ఆచారవ్యవహారాలు, భాషాసంస్కృతులు, కులమతాలు, ఆహారపు అలవాట్లు, సంప్రదాయాలు ఉన్నాయి. ఇంతటి జానాభా, వైవిధ్యం కలిగిన భారతదేశాన్ని పరిపాలించడానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఉత్తమమైనదని రాజ్యాంగ కర్తలు భావించారు. దేశానికి స్వాత్రంత్యం లభించాక ఆ విధానాన్నే ప్రవేశపెట్టారు. ప్రజల మధ్య నున్న ఆర్థిక, సామాజిక అంతరాలు తొలగించి వారి స్థితిగతులను మెరుగుపర్చడానికి, వారి హక్కులను పరిరక్షించడానికి, దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి.. దేశాన్ని, ప్రజలను ఐక్యంగా ఉంచడానికి అనువైన, దృఢమైన రాజ్యాంగాన్ని రూపొందించు కొన్నాము. రాజ్యాంగాన్ని సముచిత రీతిలో అనుసరించ లేకపోతే తప్పు రాజ్యాంగానిది కాదని.. మనిషిలో గూడుకట్టుకొన్న అవలక్షణాలదే అని రాజ్యాంగనిర్మాత డా॥బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదాప్రతిని సమర్పిస్తున్న సందర్భంగానే కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు.ఆరున్నర దశాబ్ధాలుగా భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటోంది. అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలలో విలువలు పతనం చెందటం వల్ల ప్రజాస్వామ్యం వేగంగా తన అర్థాన్ని కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

> **భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటోంది. అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలలో విలువలు పతనం చెందటం వల్ల ప్రజాస్వామ్యం వేగంగా తన అర్థాన్ని కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.**

ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న అనేక సవాళ్లల్లో ముఖ్యమైనది – ఎన్నికలు అత్యంత వ్యయంతో కూడి సామాన్యులు ఎన్నికలలో పోటీ చేసే పరిస్థితి లేకపోవడం. ప్రస్థుత రాజకీయ వ్యవస్థలో కౌన్సిలర్ / కార్పొరేటర్‌గా గెలవడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలవడానికి ఆకాశమే హద్దుగా కొందరు చేస్తున్న విచ్చలవిడి వ్యయం శృతిమించుతున్నది. కొన్ని రాజకీయపార్టీలు ఇపుడు.. ఎన్నికల్లో గెలుపు కొరకు తమ సిద్ధాంతాలను, విధానాలను, ప్రజల విచక్షణను నమ్ముకోవడం లేదు. దండిగా డబ్బు ఖర్చు చేయగల వ్యక్తులను ఎంపిక చేసి వారిని అభ్యర్థులుగా బరిలో దింపుతున్నాయి. ఈ క్రమంలో, ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయగలిగిన నిజాయితీ పరులు, మేధావులు, మధ్యతరగతి వర్గాల ప్రతినిధులు చట్టసభలకు వెళ్లగలిగే అవకాశాలు మృగ్యమైపోతున్నాయి. కులం, మతం, ప్రాంతం ప్రాతిపదికన ప్రజలను ప్రభావితం చేయడం ఎలానూ ఉన్నదే. ఎన్నికలలో మద్యం,

డబ్బు పంపిణీ అన్నది సర్వ సాధారణ విషయంగా పరిగణిస్తున్నారు. ఓటర్లను ఎన్ని రకాలుగా మభ్యపెట్టాలో, ప్రలోభపెట్టాలో అన్ని విధాలుగా లోబర్చుకొనే విధానాలు అవలంభిస్తున్నారు. ఎవరైతే.. కోట్లాది రూపాయలు ఖర్చుచేసి చట్టసభలకు ఎన్నికవుతున్నారో.. వారు పదవి చేపట్టిన మరుక్షణం నుంచే.. తాము చేసిన ఖర్చుకు 10 రెట్లు రాబట్టుకొనే మార్గాలను అన్వేషిస్తున్నారు. అవినీతికి, దోపిడీకి పాల్పడుతున్నారు. ఒకప్పుడు కొన్ని రాజకీయ పార్టీలకు సిద్ధాంతకర్తలు వెన్నుదన్నుగా నిలిచే పరిస్థితి ఉంటే, నేడు పెద్దఎత్తున నిధులు సమకూర్చే వారే పెద్దదిక్కుగా తయారయ్యారు. కార్పోరేట్ శక్తులు రాజకీయ పార్టీలను, రాజకీయ వ్యవస్థలను తమ కనుసన్నల్లో నడిపిస్తూ, వాటిని శాసించే స్థాయికి ఎదిగాయి. ఈ విపరిణామాలు.. ప్రజాస్వామ్యవ్యవస్థ మూలాల్నే దెబ్బతీస్తున్నాయి.

భారత రాజ్యాంగంలోని విశిష్టమైన పలు అంశాలలో – వయోజన ఓటింగ్ ఒకటి. ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా దేశంలోని వయోజనులందరూ తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకునే హక్కును రాజ్యాంగం కల్పించింది. అయితే, ఇటీవలికాలంలో జరుగుతున్న ఎన్నికలను విశ్లేషించినపుడు.. సగటున 50% మంది ఓటర్లు మాత్రమే ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్నారు. అందులో సగంకంటే ఎక్కువ.. అంటే దాదాపు 25% మించి ఓట్లు తెచ్చుకోగలిగినవారు అధికారంలోకి వస్తున్నారు. మరో విధంగా చెప్పాలంటే.. 75% మంది ప్రజలు ఓట్లువేయని పార్టీ సాంకేతిక కారణాలతో అధికారం చేపడుతున్నది. అయితే, ప్రస్తుతం మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి విధానమే అందుబాటులో ఉంది కనుక దానినే అనుసరించి.. ఎంత తక్కువ ఓటింగ్ శాతం వచ్చినా.. అందులో సగం ఓట్లు తెచ్చుకోగలిగినవారు అధికారంలోకి వస్తున్నారు.

> **ఒకప్పుడు కొన్ని రాజకీయ పార్టీలకు సిద్ధాంతకర్తలు వెన్నుదన్నుగా నిలిచే పరిస్థితి ఉంటే, నేడు పెద్దఎత్తున నిధులు సమకూర్చే వారే పెద్దదిక్కుగా తయారయ్యారు. కార్పోరేట్ శక్తులు రాజకీయ పార్టీలను, రాజకీయ వ్యవస్థలను తమ కనుసన్నల్లో నడిపిస్తూ, వాటిని శాసించే స్థాయికి ఎదిగాయి.**

ఈ పరిణామాలను విశ్లేషించి చూస్తే ప్రజాస్వామ్యంలో అధికారపక్షానికి, విపక్షానికి ఓట్లపరంగా పెద్దతేడా ఉండక పోవచ్చు. ఒకటి లేదా రెండు శాతం తక్కువ ఓట్లు రావడం వల్ల ఒక పార్టీసాంకేతికంగా ప్రతిపక్షంలో ఉండాల్సిన పరిస్థితి రావచ్చు. అంతేశాతం ఓట్లు ఎక్కువగా తెచ్చుకోగలిగిన పార్టీ అధికారంలోకి రాగలుగుతున్నది. అంటే అధికారంలోకి వచ్చినపార్టీకి ప్రజల మద్దతు ఎంతైతే లభించిందో.. దాదాపుగా ప్రతిపక్షానికి కూడా అంతే మద్దతు లభించినట్లు అర్థం చేసుకోవాలి. అందువల్ల ప్రతిపక్షానికి ప్రజాస్వామ్యంలో ఎంతో క్రియాశీలకపాత్ర పోషించే బాధ్యత ఉంది. ఈ వాస్తవాన్ని పాలకపార్టీలు విస్మరిస్తున్నాయి. ప్రతిపక్షానికి సమాన గౌరవాన్ని ఇవ్వడం లేదు. ఆ కారణంగానే.. ఏ రాష్ట్రంలో చూసినా క్రిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు

చట్టసభలలో అధికార.. విపక్షాల మధ్య మాటల యుద్ధాలు,వాకౌట్లు, సస్పెన్షన్లు, వాయిదాలు.. ఇలా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే సంఘటనలు, వివాదాలు సర్వసాధారణంగా మారాయి. అధికారప్రతిపక్షాల మధ్య.. అసహనం తారా స్థాయికి చేరుకుంటోంది. ప్రజలపక్షాన నిలబడే బాధ్యతను ప్రతిపక్షం ఎక్కువగా స్వీకరించ గలగాలి. వివిధ వర్గాల ప్రజల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం చట్టాలు రూపొందించే సందర్భంలో వాటిపై సమగ్ర చర్చ చేసి.. నిర్మాణాత్మక సూచనలు అందించే బాధ్యత ప్రతిపక్షానిది. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతిపైసా ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేసే సొమ్ము. అందువల్ల ప్రజాధనం ప్రతిపైసా సద్వినియోగం కావడానికి ప్రభుత్వం ధర్మకర్తగా వ్యవహరిస్తున్నదా.. లేదా? అనే అంశాన్ని ఎప్పటికప్పుడు సునిశితంగా పరిశీలించాలి. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరేందుకు ప్రతిపక్షం వారి గొంతుక (వాయిస్) గా మారాలి. అవసరమైన సందర్భాలలో అధికారపక్షానికి వ్యతిరేకంగా పోరాడాలి. ప్రజల్ని సమీకరించి.. వారికి నాయకత్వం వహించి పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉండాలి.

అలాగే **'అపోజిషన్'** పార్టీ అంటే.. ప్రభుత్వం ఏ కార్యక్రమం తీసుకున్నా.. దానిని నిర్ద్వందంగా వ్యతిరేకించాలనే ఒక తప్పుడు సంప్రదాయం క్రమంగా వ్రేళ్లూనుకొని బలపడటం జరుగుతోంది. అటువంటి సంప్రదాయాలు ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. ప్రభుత్వం చేపట్టే మంచి కార్యక్రమాలకు మద్ధతు ఇవ్వాల్సిన నైతిక బాధ్యత ప్రతిపక్షాలదే. కాని, పాలకపక్షం ఏ పనిచేసినా ఆరోపణలు చేయడం, వ్యతిరేకించడం నిర్మాణాత్మకమైన విధానం కాదు. ఇటీవల జాతీయస్థాయిలో సైతం ప్రతిపక్ష పార్టీలు అనుసరిస్తున్న తీరు అత్యంత అభ్యంతరకరంగా, విడ్డూరంగా ఉంది. అధికారంలో ఉన్నప్పుడు తాము రూపొందించిన బిల్లులు, చేసిన ప్రతిపాదనలు.. కార్యరూపం దాల్చే సమయంలో ఎన్నికలు వచ్చి.. ఆ ఎన్నికల్లో ప్రజాతీర్పు కారణంగా పాత్రలు తారుమారై.. అప్పటివరకు అధికారంలో ఉన్న పార్టీ ప్రతిపక్షంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న బిల్లులు, ప్రతిపాదనలు చట్టసభల ఆమోదానికి ప్రవేశపెట్టినప్పుడు వాటిని గుడ్డిగా వ్యతిరేకించడం జరుగుతోంది. ఇది కచ్చితంగా, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే.

> **అప్పటివరకు అధికారంలో ఉన్న పార్టీ ప్రతిపక్షంలోకి; ప్రతిపక్షంలో ఉన్నపార్టీ అధికారపక్షంలోకి వచ్చిన సందర్భంలో.. పెండింగ్‌లో ఉన్న బిల్లులు, ప్రతిపాదనలు చట్టసభల ఆమోదానికి ప్రవేశపెట్టినప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చిన పార్టీ.. వాటిని గుడ్డిగా వ్యతిరేకించడం జరుగుతోంది.**

ప్రజా శ్రేయస్సు కంటే పార్టీ ప్రయోజనాల కోసం ప్రాకులాడే క్రమంలోనే ఇటువంటి అనైతిక విధానాలకు కొన్ని పార్టీలు దిగజారుతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తున్నాయి.పరిపాలనా సౌలభ్యంకోసం.. అనేక వ్యవస్థలను, చట్టాలను రూపొందించుకొనే వెసులుబాటు రాజ్యాంగం అందించింది. వ్యవస్థలను నిర్మాణాత్మకంగా, పటిష్టవంతంగా,

ప్రజాస్వామ్యయుతంగా ఏర్పాటు చేసుకొనే బాధ్యత చట్టసభల ప్రతినిధులపై ఉంది. అందులో లోపాలుగానీ, సమస్యలుగానీ ఉన్నట్లయితే వాటిని చర్చలు, సలహాలు, సూచనలతో.. కాలానుగుణంగా సవరణలు చేసుకుంటూ.. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిఫలించేట్లు చేయ గలగాలి. కానీ, ఎవరైతే రాజ్యాంగ విలువల్ని కాపాడుతామని ప్రమాణం చేసి అధికారంలోకి వస్తున్నారో.. వారే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం వంటి అనైతిక విధానాలకు పాల్పడి రాజ్యాంగ సూత్రాలను దెబ్బతీస్తున్నారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారు. వ్యవస్థ లోపాలను సరిచేయకుండా వాటిని తమకు అనుకూలంగా మలుచుకోవడం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. నిజానికి, అధికారంలో ఎవరు ఉండాలి, ప్రతిపక్షంలో ఎవరు కూర్చోవాలి.. అని ప్రజలు నిర్ణయించిన తర్వాత.. వారితో నిమిత్తం లేకుండా.. ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధులు అధికారపార్టీలోకి ఫిరాయించడం రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘించడమేకాక, ప్రజాతీర్పును అపహాస్యం చేసినట్లవుతుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానంలో.. అధికారంలో ఉండేది ప్రజా ప్రభుత్వమే అయినప్పటికీ.. ప్రతి నిర్ణయంలో ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పించడం సాధ్యం కాదు గనుక.. ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులు.. ప్రజల తరుపున చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ వాస్తవాన్ని విస్మరించి.. వ్యక్తిగత ఇష్టానుసారం 'పార్టీ' ఫిరాయిస్తే అది ప్రజలను మోసగించడం, రాజ్యాంగాన్ని ధిక్కరించడం అవుతుంది.

> **పాలకపక్షం ఎంత నియంతృత్వంతో వ్యవహరించినా.. దానిని దారికి తేవడానికి, కళ్ళెం వేయడానికి ప్రతిపక్షానికి అవకాశం ఉంది. అయితే అందుకు ప్రతిపక్షానికి నిబద్ధత కావాలి. పోరాటపటిమ ఉండాలి. ప్రజామద్ధతు కూడగట్టాలి.**

ఇటీవలి కాలంలో ప్రజాప్రతినిధుల ప్రవర్తన పోనుపోను రాచరిక పోకడలను మరిపిస్తోంది. హుందాగా, ఆదర్శప్రాయంగా ఉండాల్సిన వారు దర్జా వెలగబెడుతున్నారు. ఒకసారి ఎన్నికైతే.. 5 ఏళ్ల వరకే అధికారంలో ఉంటామన్న స్పృహ లేకుండా అధికారం శాశ్వతమనే భ్రమల్లో మునిగితేలుతున్నారు. ఇక, పాలక పార్టీల వైఖరి అత్యంత ప్రమాదకరంగా మారుతున్నది. అధికారాన్ని ఓ మంత్రదండంలా భావిస్తున్నారు. ప్రాధాన్యతల్ని విస్మరించి తమకు తోచిన విధంగాను, తమ అధికారాన్ని శాశ్వతం చేసుకోవడానికి ఉపయోగపడే కార్యక్రమాలను తలకెత్తుకుంటున్నారు. ఆ క్రమంలో పన్నుల రూపేణ వసూలు చేసే ప్రజాధనాన్ని ఇష్టానుసారంగా ఖర్చు పెట్టేస్తున్నారు.

ఇవన్నీ భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో అనుభవంలోకి వచ్చిన సంఘటనలే. అయితే ప్రజాస్వామ్యంలో పాలకపక్షానికి కూడా అనేక హద్దులు ఉన్నాయి, పరిమితులు ఉన్నాయి. రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడితే అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితులు కూడా ఉన్నాయి. పాలకపక్షం ఎంత నియంతృత్వంతో వ్యవహరించినా.. దానిని

దారికి తేవడానికి, కళ్ళెం వేయడానికి ప్రతిపక్షానికి అవకాశం ఉంది. అయితే అందుకు ప్రతిపక్షానికి నిబద్ధత కావాలి. పోరాటపటిమ ఉండాలి. ప్రజామద్ధతు కూడగట్టాలి. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్ని లోపాలు ఉన్నా.. ప్రతిపక్షాలు రాజీలేని పోరాటం చేస్తే.. ఎంతటి నియంతృత్వమైనా తలవంచక తప్పదు. విపక్ష నేతగా ఉన్నప్పుడు నా స్వీయ అనుభవంలో ఇటువంటి సంఘటనలు ఎన్నో జరిగాయి. 2004-09 మధ్యకాలంలో అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షం ఉపనేతగా ఉన్నప్పుడు. నేను అసెంబ్లీలో, బయట పాలకపక్షంతో అనేక సార్లు తలపడవలసి వచ్చింది. ప్రజల ప్రయోజనాల్ని, ముఖ్యంగా బడుగుబలహీన వర్గాల హితాన్ని విస్మరించి ఏకపక్షంగా, వివక్షతో ఒంటెత్తుపోకడలతో నిర్ణయాలు తీసుకొంటున్న పాలక పక్షంపై రాజీలేని పోరాటాలు చేయవలసి వచ్చింది. ఆ సమయంలో ఎదురైన ఇబ్బందులను, సమస్యలను ప్రజా మద్ధతుతో అధిగమించడం జరిగింది. మీడియా కూడా తన వంతు సహకారం అందించింది.

ఆ నేపథ్యంలో.. అసెంబ్లీలో న్యాయం జరగని పరిస్థితిలో ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ఉద్యమాలు చేయడం జరిగింది. నా నేతృత్వంలో సాగిన **'గోదావరి జల సాధన యాత్ర'** అప్పటి ప్రభుత్వంపై ఎంతో ఒత్తిడి పెంచడానికి దోహదపడింది. దానివల్ల సాగునీటి ప్రాజెక్టుల ప్రాధాన్యతల క్రమాన్ని మార్చుకోవడానికి ఇతరత్రా లోపాలను సరిచేసుకోవడానికి దోహదపడింది. అలాగే, తెలంగాణ ప్రాంతానికి వరప్రదాయని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీళ్లు రాకుండా మహారాష్ట్ర ప్రభుత్వం ఎగువున అక్రమంగా గోదావరిపై బాబ్లీ ప్రాజెక్టు కడుతున్నప్పుడు దానిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయిన పరిస్థితుల్లో.. మేమే స్వయంగా ఆప్రాంతానికి వెళ్లి..ప్రాజెక్టును అడ్డుకొనే యత్నం చేశాం. ఆ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పోలీసుల లాఠీ దెబ్బలు చవిచూడాల్సి వచ్చింది. అరెస్టులు అయ్యాం. ఆ తర్వాత ఆ అంశంపై సుధీర్ఘ పోరాటమే చేయాల్సి వచ్చింది. బాబ్లీ ప్రాజెక్టు సమస్యలను కేంద్రం దృష్టికి, జాతీయ పార్టీల దృష్టికి తీసుకువెళ్లాం. అప్పుడు అధికారంలో ఉన్నవారిని నిద్రలేపాం. ప్రజల సాగునీటి, త్రాగునీటి కష్టాలను, ఇబ్బందులను తెలియజెప్పగలిగాం. తద్వారా.. తెలంగాణ జిల్లాల ప్రజల ప్రయోజనాలు దెబ్బతినకుండా మావంతు ప్రయత్నం, కృషి చేశాం.

> **తెలంగాణ ప్రాంతానికి వరప్రదాయని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీళ్లు రాకుండా మహారాష్ట్ర ప్రభుత్వం ఎగువన అక్రమంగా గోదావరిపై బాబ్లీ ప్రాజెక్టు కడుతున్నప్పుడు దానిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయిన పరిస్థితుల్లో.. మేమే స్వయంగా ఆప్రాంతానికి వెళ్లి..ప్రాజెక్టును అడ్డుకొనే యత్నం చేశాం.**

ఆ తర్వాత చెప్పకోదగ్గది – **సంక్షేమ హాస్టళ్లయాత్ర** – లక్ష కోట్లు పైబడి ప్రవేశపెట్టిన బడ్జెట్లో.. సంక్షేమ హాస్టళ్ల నిర్వహణకు తగిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వానికి ప్రాధాన్యతలు తెలియజెప్పి విద్యార్థులకు న్యాయం చేయడానికి.. ఈ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. శిథిలావస్థకు చేరిన సంక్షేమ హాస్టళ్ల స్థితిగతులు, మరుగుదొడ్లకు నోచని

హాస్టళ్లల్లోని విద్యార్థులు.. బహిర్భూమికి వెళితే అక్కడ పాముకాట్లకు, తేళ్ల కాట్లకు గురై ప్రాణాలు కోల్పోయిన హృదయ విదారక సంఘటనల్ని సభ్యసమాజానికి తెలియజెప్పాము. ప్రభుత్వంలో కదలిక తెచ్చేందుకు **'సంక్షేమ హాస్టళ్ల'**లలో విద్యార్థులతో కలిసి నిద్రించాము. హాస్టళ్ల విద్యార్థుల్లో మనో ధైర్యం నింపాం. ఇక.. నిలువనీడ, గూడు లేని నిర్భాగ్యులకు కనీసం 60 గజాల స్థలం కేటాయించ కుండా.. సెజ్‌ల పేరుతో, పారిశ్రామిక కారిడార్‌ల పేరుతో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను పాలకపక్షం ఇష్టానుసారం సంతర్పణ కావిస్తుంటే.. ప్రభుత్వ చర్యలను నిలదీశాము, ఎండగట్టాము. ప్రజలకు వాస్తవిక పరిస్థితులను వివరించాము. పేదల కాలనీలకు వెళ్లి ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఉద్యమించాం. పేదల బాధల్ని, సమస్యల్ని నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడం ద్వారా ప్రజలకు సహజన్యాయం జరిగేందుకు కృషి చేయడం జరిగింది.

ప్రపంచంలో అనేక ప్రజా ఉద్యమాలు జరిగాయి, జరుగుతుంటాయి, జరగాలి కూడా! నియంతృత్వాన్ని ఎదుర్కొనే ఆయుధం ఉద్యమం. ఉద్యమం అంటే ప్రజా చైతన్యం. ఒక ఉద్యమ స్ఫూర్తి అనేక ప్రజా ఉద్యమాలకు నాంది పలుకుతుంది. ప్రతిపక్ష నేతగా నేను నేతృత్వం వహించిన అనేక ఉద్యమాలలో కొన్ని ఫలితాలు సాధించగలగడం నాకెంతో సంతోషం కలిగిస్తుంది. నేను చేసిన అనేక ప్రజా ఉద్యమాలలో పార్టీ సహచర నేతలు, కార్యకర్తలు, ప్రజలు తమ సంపూర్ణ మద్దతు అందించి విజయవంతం కావడానికి సహకరించారు. లక్షలాది ప్రజల బతుకుదెరువుకు సంబంధించిన ఈ సమస్యలకు మీడియా అందించిన సహకారం మరువలేనిది. వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ప్రతిపక్షనేతగా నేను చేసిన ఉద్యమాలు.. అవి చేయడానికి దారితీసిన పరిస్థితులు, అవి సాధించిన ఫలితాలు కొందరికైనా స్ఫూర్తి కలిగిస్తే.. అవి ప్రజలకు ఉపయోగపడుతుంది. అందుకే.. ఆ నాటి సంఘటనలను , ప్రధాన ఉద్యమాల్లో కొన్నింటిని మాత్రమే సంకలనం చేసి యధాతథంగా **'ఉద్యమబాట'** రూపంలో అందించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా నా ఉన్నతి కోసం అహర్నిశలు పాటుపడిన నా మాతృమూర్తి శ్రీమతి సత్తెమ్మకు, నా వెన్నంటి ఉండి సహకరిస్తున్న నా ధర్మపత్ని శ్రీమతి వినోదకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు. ఈ పుస్తక రచన, ప్రచురణలో నాకు సీనియర్ జర్నలిస్ట్ పి.టి. విక్రమ్, ఎస్. హరిశంకర్, పురుషోత్తం, చారి, ఫోటోగ్రాఫర్ భాస్కర్, డిజైనర్ బాలు సహకరించారు. వారికి ధన్యవాదాలు.

దేవేందర్

(టి. దేవేందర్‌గౌడ్)

## గోదావరి జలసాధన యాత్ర

# ఎందుకు చేయవలసి వచ్చిందంటే..!

మానవాళికి ప్రకృతి ప్రసాదించిన వరప్రసాదాలు నదులు. ప్రకృతి సంపదలో భాగమైన నదీ జలాలు ప్రజలందరికీ చెందాలి. నదీ జలాలపై సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలని ప్రతిపాదించినప్పుడు.. ముందుగా నీటి లభ్యత లేని ప్రాంతాలకు, వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నదీజలాల వినియోగానికి సంబంధించి వివిధ అవార్డులున్నాయి. ప్రజల త్రాగునీరు, సాగునీరు అవసరాలను తీర్చడానికి అవార్డులకు అనుగుణంగా, నదీ బేసిన్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికతో ప్రాజెక్టులు చేపట్టడం ప్రభుత్వం బాధ్యత.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన నదుల్లో ఒకటైన గోదావరినది మొత్తం పరీవాహక ప్రాంతంలో 84% మేర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్, రంగారెడ్డి, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోనే ఉంది. గోదావరి జలాల ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వాటా 1480 టీఎంసీలు. అందులో దాదాపు 750 టీఎంసీల గోదావరి నికర జలాలను సద్వినియోగం చేసుకోలేదు (2006నాటికి). తెలంగాణ ప్రాంతంలో గోదావరిపై శ్రీరాంసాగర్ మినహా మరో పెద్ద ప్రాజెక్టు నిర్మించలేకపోయారు. 1956 తర్వాత రాష్ట్రంలో ఏర్పడిన వరుస ప్రభుత్వాలు తెలంగాణ ప్రాంత సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చూపాయి. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడానికి **'గోదావరి నీటి వినియోగ అథారిటీ'** ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేసే కృషి జరిగింది.

> **నదీ జలాలపై సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలని ప్రతిపాదించినప్పుడు.. ముందుగా నీటి లభ్యత లేని ప్రాంతాలకు, వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.**

2004లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జలయజ్ఞం పేరుతో తొలుత 26 భారీ, మధ్యతరహా నీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రణాళిక బడ్జెట్‌లో దాదాపు 50% నిధులను సాగునీటి రంగంపై ఖర్చు చేయడానికి ప్రతిపాదించారు. అయితే, తెలంగాణ ప్రజల అవసరాలు తీర్చే భారీ ప్రాజెక్టులు అందులో లేవు. తెలంగాణ ప్రాంత మధ్యతరహా ప్రాజెక్టులకు నామమాత్రపు నిధులు కేటాయించారు. పైగా, తెలంగాణ ప్రాంతంలో ఉపయోగించాల్సిన జలాలను వేరే ప్రాంతాలకు మళ్లించడానికి సంకల్పించారు. జలయజ్ఞం పేరుతో నిధులు, నీళ్ల దోపిడీకి

రంగం సిద్ధమైన ఆ సమయంలో ప్రధానప్రతిపక్ష ఉపనేతగా, తెలంగాణ ప్రతినిధిగా ఈ ప్రాంత ప్రయోజనాలను పరిరక్షించే బాధ్యతను నేను స్వీకరించాను.తెలంగాణకు కూడా మిగతా ప్రాంతాలకు ఇచ్చిన ప్రాధాన్యత ఇచ్చి.. అభివృద్ధి పర్చాలని, ముఖ్యంగా తెలంగాణాలో సాగునీటి రంగానికి సముచిత ప్రాధాన్యం కల్పించాలని అప్పటి ముఖ్యమంత్రిని పలు వేదికల నుంచి కోరడం జరిగింది. గోదావరి జలాలను వినియోగంలోకి తెచ్చి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (స్టేజి-2), ఎల్లంపల్లి, దేవాదుల ఎత్తిపోతల, ప్రాణహిత-చేవెళ్ల మొదలైన ప్రాజెక్టులను చేపట్టినట్లయితే గోదావరి జలాలు అందుబాటులోకి వచ్చి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, రంగారెడ్డి, మెదక్, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో సాగునీరు, త్రాగునీరు అందించగలగడమే కాకుండా జంట నగరాలకు త్రాగునీరు అందించే అవకాశం లభిస్తుందని, తెలంగాణలో శాశ్వతంగా కరువు నివారణ జరుగుతుందని అసెంబ్లీలో, బయట అనేక వేదికల ద్వారా తెలియజేయడం జరిగింది.

**ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం ఏ విధంగా సాధ్యమో తెలియజేస్తూ 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్, హైదరాబాద్' ఒక సమగ్ర నివేదికను రూపొందించి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆహ్వానించి రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటుచేసి సవివరంగా తెలియజేశారు.**

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ముందుగా చేపట్టాలని, దేవాదులను పూర్తి సామర్థ్యంతో చేపట్టాలని డిమాండ్ చేశాము. స్థానిక అవసరాలు తీరిన తర్వాతనే మిగిలిన జలాలను ఇతర ప్రాంతాలకు తరలించాలన్న న్యాయమైన కోరికను ప్రభుత్వానికి నివేదించాము. అయినప్పటికీ.. ప్రభుత్వ వైఖరిలో మార్పురాలేదు. అనేక సాకులు, సాంకేతిక కారణాలు చూపి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం సాధ్యం కాదని తేల్చేసింది. అయితే, అదే సమయంలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం ఏ విధంగా సాధ్యమో తెలియజేస్తూ **'ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్, హైదరాబాద్'** వారు ఒక సమగ్ర నివేదికను రూపొందించి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆహ్వానించి రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటుచేసి సవివరంగా తెలియజేశారు. ఆ సమావేశంలో నేను కూడా పాల్గొన్నాను. వారు అందించిన నివేదికను అంద రూ చదివి వాస్తవాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో స్వయంగా నేనే చొరవ తీసుకొని దానిని ఒక పుస్తకంగా ప్రచురించి శాసన సభ్యులందరికీ పంపించాను.

అసెంబ్లీలో ఆ అంశాన్ని ప్రత్యే కంగా చర్చకు తీసుకురావడం జరిగింది. ఆ పుస్తకాన్ని అసెంబ్లీ స్పీకర్‌గారి ద్వారా ముఖ్యమంత్రికి అందజేశాం. ఆ కృషి ఫలితంగా ప్రభుత్వంలో కదలిక వచ్చి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు చేపడతామని ప్రకటించింది. అయితే, తదనంతర పరిణామాలలో..అధికారంలో ఉన్నవారు ఆ ప్రాజెక్టును ఒక అవినీతివనరుగా ఉపయోగించుకున్నారే తప్ప ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కడగండ్లను

తీర్చాలనే చిత్తశుద్ధిని చూపలేదు. ప్రాజెక్టును ప్యాకేజీలుగా విడగొట్టి క్రాంటాక్టర్లకు అప్పజెప్పి మొబలైజేషన్ అడ్వాన్సులు అప్పజెప్పారు. హెడ్‌వర్క్స్ చేపట్టకుండానే కాలువలు తవ్వారు. ఆ విధంగా ఆ ప్రాజెక్టులో కొన్ని వేల కోట్ల రూపాయల అవినీతి జరిగింది. 10 వేల కోట్ల అంచానాతో మొదలై.. ఆ తర్వాత 32 వేల కోట్లకు చేరింది. ప్రస్థుతం ప్రజల అవసరాలకోసం ఉపయోగపడాల్సిన ప్రాజెక్టు అధికార పార్టీ నేతల ఎన్నికల అవసరాలకు సొమ్ము సమకూర్చే కాంట్రాక్టర్ల పరమై ఎటువంటి పురోగతి లేకుండా నిలిచిపోయింది. ఆ సమయంలో బాధ్యత గల ప్రతిపక్ష నేతగా, వెనుకబడిన తెలంగాణాప్రాంత ప్రతినిధిగా జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ సహించలేకపోయాను. నిజానికి, తెలం గాణలో ప్రతీది పోరాటాల ద్వారానే సమకూరాయి. ఏదీ అయాచితంగా రాలేదు. తెలంగాణా ప్రజల పక్షాన నిలబడి పోరాడితే తప్ప ప్రభుత్వం దిగిరాదని తేలిపోవడంతో.. పార్టీ సహచరులతో, నాయకత్వంతో చర్చించి **'గోదావరి జలసాధన యాత్ర'** పేరుతో ఉద్యమించాలని నిర్ణయం తీసుకున్నాము. అందుకు సహచర నాయకులందరూ నాకు మద్ధతు తెలిపారు. ఈ ఉద్యమం ప్రారంభించడానికి ఎంతో కసరత్తు చేశాము. జిల్లా పార్టీ శ్రేణు లను సమాయత్తం చేయడం జరిగింది. జిల్లాలవారీగా కలెక్టరేట్ల ముందు ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించాము. తెలంగాణకు న్యాయం చేయాలని కోరుతూ ప్రభుత్వాన్ని చివరి క్షణం వరకు ఒప్పించడానికి ప్రయత్నించాము. కానీ, ప్రభుత్వ వైఖరిలో మార్పురాలేదు.

**తెలంగాణా ప్రజల పక్షాన నిలబడి పోరాడితే తప్ప ప్రభుత్వం దిగిరాదని తేలిపోవడంతో.. సహచరులతో, నాయకత్వంతో చర్చించి 'గోదావరి జలసాధన యాత్ర' పేరుతో ఉద్యమించాలని నిర్ణయం తీసుకున్నాము. అందుకు సహచర నాయకులందరూ నాకు మద్ధతు తెలిపారు. ఈ ఉద్యమం ప్రారంభించడానికి ఎంతో కసరత్తు చేశాము.**

ప్రభుత్వ మొండివైఖరితో విసిగి ఇక ప్రజల్లోనే తేల్చు కోవాలనే ఉద్దేశంతో జనవరి 28, 2006న ఆదిలాబాద్‌జిల్లా, మంచిర్యాల సమీపంలోని పాలవాగు నుంచి గోదావరి జలసాధన యాత్ర మొదలైంది. 24 రోజుల పాటు ఏకబిగిన 8 జిల్లాల్లో సుమారు 500 కి.మీలపాటు ఈ పాదయాత్ర సాగింది. అప్పటి ప్రభుత్వం ఈ ఉద్యమానికి రాజకీయ దురుద్దేశాలను ఆపాదించింది. అస్థిత్వం కోసం చేస్తున్న ఉద్యమంగా చిత్రీకరించింది. రాజకీయ రాద్ధాంతంగా అభివర్ణించింది. మేము ఉద్యమం ప్రారంభించిన ప్రాంతంలో అప్పటి మంత్రులు శుద్ధి యాత్ర నిర్వహించారు. మా దిష్టి బొమ్మలు కాల్చారు. జలయజ్ఞాన్ని అడ్డుకుంటున్న దుర్మార్గుల మని నిందించారు. తమ వెనకనే ప్రాణహిత నీళ్లు వచ్చేస్తున్నాయంటూ నమ్మబలికారు.

నేను చేసిన పాదయాత్రలో తెలంగాణకు చెందిన అన్ని జిల్లాల తెలుగుదేశంపార్టీ నేతలు నాతోపాటు పాల్గొన్నారు. ప్రజలు పెద్దసంఖ్యలో మద్దతు తెలిపారు. ముఖ్యంగా

రైతులు, మహిళలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఎక్కడికక్కడ ప్రజలు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ యాత్రలో అనేక సమస్యలు ఎదురైనప్పటికీ ప్రజల మద్దతుతో వాటిని అధిగమించాము. ***'గోదావరి జలసాధన యాత్ర'***ను విజయవంతంగా పూర్తి చేయగలిగాము. తెలంగాణ చరిత్రలో.. ఈ ఉద్యమానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా, తెలంగాణాలో ప్రాజెక్టులు కట్టకుండా గోదావరిజలాలను తరలించుకువెళ్లాలన్న అప్పటి ప్రభుత్వ ప్రయత్నానికి గండిపడింది. ప్రాంతాల మధ్య అసమానతలను ప్రభుత్వం ఏవిధంగా పెంచి పోషిస్తున్నదో ప్రజలకు అర్థం అయింది. ప్రభుత్వ వివక్ష వల్ల అప్పటికే బలపడుతున్న తెలంగాణవాదంలో.. ***'నదీజలాలపై ప్రజల హక్కులు అన్నది'*** అంతర్భాగమైంది. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ చైతన్యంతో సంఘటితమై తమ హక్కుల కోసం ఉద్యమించేందుకు గోదావరి జలసాధనయాత్ర నాంది ప్రస్తావనగా ఉపయోగపడింది.

తెలంగాణ ప్రజల ఆకాంక్షలు బహిర్గతమైన తొలి ఉద్యమంగా 'గోదావరి జలసాధన యాత్ర' జరిగి సరిగ్గా దశాబ్దకాలం గడిచింది. ఆ ఉద్యమం తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్య అధ్యాయం. దీనిని తెలంగాణ ప్రజలు.. ముఖ్యంగా భావితరాల వారు తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఆ ఉద్యమ సంఘటనలను యధాతథంగా అక్షర బద్ధం చేయడం జరిగింది.

..............................................

# గోదావరి నదీ జలాలు

## ప్రాంతాల వారీ కేటాయింపులు - చారిత్రక వాస్తవాలు

పవిత్ర హిమాలయాల కన్నా అతి ప్రాచీనమైన దక్షిణ పీఠభూమికి పడమరన ఉన్న పర్వతశ్రేణి పడమటి కొండలలో సహ్య పర్వతశ్రేణిలో బ్రహ్మగిరి ఉంది. ఈ గిరిలో అరేబియా సముద్రానికి 80 కిలోమీటర్ల దూరంలో ఆరువేల అడుగుల ఎత్తున ఉన్న బ్రహ్మగిరిలో నాశికాత్ర్యయంబకం వద్ద గోదావరి పుట్టింది. తెలంగాణలో గంగ, కోస్తా ఆంధ్రలో గౌతమీ గంగగా వినతి కెక్కిన గోదావరి కోస్తాతీరంలో పెద్దనది. ఈ గోదావరి నిడివి 1465 కిలోమీటర్లు. ఈ నది ఆగ్నేయదిశగా ప్రవహిస్తుంది. గోదావరి ఆరగాణి 3,12,810 కిలోమీటర్లు. ఈ గోదావరి పరీవాహక ప్రాంతం మహారాష్ట్రలో 1,52,200 కిలోమీటర్లు, కర్నాటక రాష్ట్రంలో 8210 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో 73,200 కిలోమీటర్లు, మధ్యప్రదేశ్‌లో 62,200 కిలోమీటర్లు, ఒరిస్సా రాష్ట్రంలో 17,700 కిలోమీటర్లు, మొత్తం మీద 3,12,810 కిలోమీటర్లు పరివాహక ప్రాంతం.

> **వార్ధా ప్రాణహితకు ఉపనది. ఇది మధ్యప్రదేశ్‌లో బైరన్ జిల్లాలో, పెన్‌గంగ సియోని జిల్లాలో పుట్టింది. ప్రాణహిత విదర్భలోని బుల్దానాలో పుట్టింది. చాందా జిల్లాలో వార్ధా, పెన్‌గంగలు సంగమం అయిన తర్వాత ప్రాణహితగా రూపాంతరం చెందాయి.**

ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి అడుగిడక పూర్వం అనేక ఉపనదులు ద్వారా నీటిని గ్రహిస్తోంది. మహారాష్ట్రలోని దేవలగడ్ కొండలో పుట్టిన పెన్‌గంగ వార్ధానదిలో కలిసి చిన్నూరు దగ్గర గోదావరిలో కలుస్తుంది. వార్ధా ప్రాణహితకు ఉపనది. ఇది మధ్యప్రదేశ్‌లో బైరన్ జిల్లాలో, పెన్‌గంగ సియోని జిల్లాలో పుట్టింది. ప్రాణహిత విదర్భలోని బుల్దానాలో పుట్టింది. చాందా జిల్లాలో వార్ధా, పెన్‌గంగలు సంగమం అయిన తర్వాత ప్రాణహితగా రూపాంతరం చెందాయి. ఈ నది ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరిహద్దుగా ఉంది. తూర్పున 20 కిలోమీటర్ల దూరంలో కాళేశ్వరం వద్ద గోదావరిలో కలుస్తుంది. దీని ఆరగాణి 1,00,077 కిలోమీటర్లు.

మంజీరానది మహారాష్ట్రలోని భిర్ జిల్లా బాలఘాట్ కొండల్లో పుట్టి, భిర్, ఉస్మానాబాద్, బీదర్, మెదక్ జిల్లాలో ప్రవహించి మెదక్ జిల్లాలో సంగారెడ్డి దగ్గర ఉత్తరానికి తిరిగి గోదావరిలో కలుస్తుంది. ఈ ఉపనది నాందేడ్, నిజామాబాద్ జిల్లాలకు సరిహద్దు అయింది. ఈ ఉపనది పొడవు 924 కిలోమీటర్లు. ఈ నదికి తిర్నకరన ౹్రోజా, హల్లివెంది, నూకర్ ఉప నదులు. ఈ నది ఆరగాణి 30,800 కిలోమీటర్లు.

ఔరంగాబాద్ కొండల్లో గోదావరి ఉపనదుల్లో ప్రధానమైన పూర్ణపులెంది పుట్టింది. ఔరంగాబాద్ జిల్లాలో 75 కిలోమీటర్ల వరకు ప్రవహించి తరువాత మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ప్రవహించిన తరువాత గోదావరి నదిలో చేరుతుంది. కడెం గోదావరికి మరొక ముఖ్యమైన ఉపనది. ఆదిలాబాద్ జిల్లా అడవుల్లో 104 కిలోమీటర్లు ప్రయాణంసాగించి గోదావరిలో కలుస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించిన గోదావరిలో ఎన్నో ఉపనదులు కలుస్తున్నాయి. వాటిలో ప్రధానమైనవి మంజీరా, మానేరు, ప్రాణహిత, ఇంద్రావతి, శబరి. మానేరు నిజామాబాద్ జిల్లాలో తిరుచూపూర్ కొండల్లో పుట్టి 250 కిలోమీటర్లు ప్రయాణం చేసి గోదావరిలో కలుస్తుంది. మానేరు ఉపనది కండ్లేరు. సిద్ధిపేట వరకు తన ప్రయాణాన్ని సాగించింది. ఈ నది అరగాణి 13,150 కిలోమీటర్లు. సముద్రానికి 914 మీటర్లు ఎత్తున తూర్పుకనుమల్లో ఒరిస్సా రాష్ట్రంలో కలహంది జిల్లాలో పుట్టింది ఇంద్రావతి. తూర్పు కనుమల్లో పుట్టినా పడమర దిక్కుగా ప్రవహించిన ఈ నది నిడివి 531 కిలోమీటర్లు. ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు విస్తరించింది. ఈనది అరగాణి 41,665 కిలోమీటర్లు.

> తూర్పుకనుమల్లో పుట్టినా పడమటి దిశగా ప్రవహించే ఉపనది అయిన శబరికి కొలాబ్ అనే మరొకపేరు ఉంది. ఈ ఉపనది సింకారా అడవుల్లో 1372 మీటర్లు ఎత్తులో పుట్టింది. దీని ఉపనది సీలేరు. దీనికి మాచ్‌ఖండక్ అని మరొక పేరుంది.

తూర్పుకనుమల్లో పుట్టినా పడమటి దిశగా ప్రవహించే ఉపనది అయిన శబరికి కొలాబ్ అనే మరొకపేరు ఉంది. ఈ ఉపనది సింకారా అడవుల్లో 1372 మీటర్లు ఎత్తులో పుట్టింది. దీని ఉపనది సీలేరు. దీనికి మాచ్‌ఖండక్ అని మరొక పేరుంది. శబరి, సీలేరు నదుల అరగాణి 20,427 కిలోమీటర్లు. ఈనది కూడా గోదావరిలో సంలీనం అవుతుంది. శబరి మధ్యప్రదేశ్‌లోని కుంట గ్రామం దగ్గర గోదావరిలో కలుస్తుంది. పరీవాహక ప్రాంతంలో కురిసే వర్షాలే గోదావరి నది ప్రధాన నీటి వనరులు. ఈ బేసిన్‌లో మొత్తం మీద సరాసరిన ఏడాది 1130 మిల్లీమీటర్ల వర్షం పడుతుంది. పడమటి కొండలు, మహాదేవ్ కొండలు, మైకాల కొండలు, దక్షిణ ఒరిస్సాలోని తూర్పుకనుమల్లో కురిసే వర్షాలే ఈ నది అరగాణికి

| వ.సం | రాష్ట్రం | అరగాణిప్రాంతం (కి.మీ) | బేసిన్ ప్రాంతం |
|---|---|---|---|
| 1. | మహారాష్ట్ర | 1,52,200 | 48.6 |
| 2. | కర్నాటక | 8,210 | 1.4 |
| 3. | ఉమ్మడి ఏపీ | 73,200 | 23.4 |
| 4. | మధ్యప్రదేశ్ | 62,500 | 20.8 |
| 5. | ఒరిస్సా | 17,700 | 5.8 |
| | మొత్తం | 3,12,810 | 100.00 |

| క్రసం | నది | అరగాణి (చ.కి.మీ) | పొడవు (కి.మీ) | వార్షిక నదీ ప్రవాహం (మిలియన్ హెక్టార్లు) |
|---|---|---|---|---|
| 1. | గంగానది | 3,77,119 | 2,506 | 49.31 |
| 2. | బ్రహ్మపుత్ర | 5,06,241 | 2,898 | 37.69 |
| 3. | గోదావరి | 3,12,810 | 1,440 | 10.41 |
| 4. | మహానది | 84,823 | 842 | 5.94 |
| 5. | కృష్ణా | 2,41,75 | 1,247 | 5.74 |
| 6. | నర్మద | 87,412 | 1,267 | 4.92 |
| 7. | తపతి | 62,160 | 724 | 2.84 |
| 8. | సట్లేజ్ | 59,052 | 440 | 1.85 |
| 9. | కావేరి | 82,362 | 805 | 1.73 |

నీటి ఆధారం. ఈశాన్య దిశగా సీతాకాంలో ఒరిస్సా తీరం వెంబడి కురిసే వర్షాలు కూడా ఈ నదికి నీటి ఆధారం. ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి ప్రవహించేది 770 కిలోమీటర్లు నిడివి. ఇందులో 72 కిలోమీటర్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రాల ఉమ్మడి సరిహద్దు. నది అరగాణి వివిధ రాష్ట్రాలలో ఈ విధంగా ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లో బేసిన్ 23% అయిన్పటికీ ప్రవహించే నిడివి 52%. మహారాష్ట్రలో గోదావరి నది నిడివి 72% కాగా ఆ రాష్ట్రంలో గోదావరి ఆరగాణి 49%. నదికి దిగువన మూడవ వంతు ప్రాంతంలో కురిసిన వర్షాలు వల్ల, నదిలోకి అరగాణిలోకురిసిన వర్షాలు వల్ల నదిలో ప్రవహించే 2/3 వంతు నీరు లభ్యమవుతుంది. భారతదేశంలో ప్రధాన నదులలో గోదావరికి ఎంతో ప్రాముఖ్యం ఉంది.కృష్ణా, గోదావరి కమీషన్ (1962), గోదావరి జలాల వివాద ట్రిబ్యునల్ గోదావరీ పరీవాహక ప్రాంతాన్ని మూడు ప్రధాన ప్రాంతాలుగా 12 సబ్ బేసిన్‌లుగా నిర్వచించింది. లోయ ప్రాంతం అంటే గోదావరి, దాని ఉపనదులు ద్వారా ప్రవహించే ప్రాంతం, డెల్టా, కమాండ్ ఏరియా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 10 జిల్లాలలో గోదావరి, దాని ఉపనదులు ప్రవహిస్తున్నాయి. లోయప్రాంతంలో ఆదిలాబాద్, నిజామామాద్, కరీంనగర్, మెదక్, వరంగల్, ఖమ్మం జిల్లాలు ఉన్నాయి. తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి డెల్టాలో ఉండగా విశాఖపట్నం, హైదరాబాద్ జిల్లాలు కమాండ్ ఏరియాలో ఉన్నాయి.

అరగాణి నుంచి వచ్చి చేరిన వాననీటితో 1440 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి తూర్పు కనుమల్లో చొచ్చుకొని మైదానంలోకి ప్రవేశించి సముద్రంలోకి చేరుతుంది గోదావరి. ఆంధ్రప్రదేశ్‌లో బాసర దగ్గర ప్రవేశించిన గోదావరి 360 కిలోమీటర్ల దూరం ప్రవహించింది. శబరి గోదావరిలో చేరిన తరువాత ప్రయాణం చేసి తూర్పు కనుమల్లో ప్రవేశిస్తుంది. పాపికొండల మధ్య గోదావరి వెడల్పు 200 అడుగులు

| సబ్‌బేసిన్ | ఆంధ్రప్రదేశ్ జిల్లాలు | ఇతర రాష్ట్రాలలోని జిల్లాలు | |
|---|---|---|---|
| ఎగువ గోదావరి | | మహారాష్ట్ర: | అహమ్మద్‌నగర్, ఔరంగాబాద్, ఖీర్, జలగాం, నాందేడు, నాసిక్, ఉస్మానాబాద్, పర్‌బాని |
| ప్రవర | | మహారాష్ట్ర: | అహమ్మద్‌నగర్, అకోలా, ఔరంగాబాద్, ఖుల్‌దానా, పర్‌బాని. |
| పూర్ణ | | మహారాష్ట్ర: | అకోలా, ఔరంగాబాద్, ఖుల్లానా, పర్‌బాని. |
| మంజీరా | మెదక్, నిజామాబాద్ హైదరాబాద్, రంగారెడ్డి | మహారాష్ట్ర: | షోలాపూర్, ఒస్మానాబాద్, ఖీర్, నాందేడ్, కర్నాటక, బీదర్ |
| మధ్య గోదావరి<br><br>మానేరు | అదిలాబాద్, కరీంనగర్ నిజామాబాద్, వరంగల్,<br>కరీంనగర్, మెదక్ నిజామాబాద్, వరంగల్ | | |
| పెన్‌గంగ | అదిలాబాద్ | మహారాష్ట్ర: | అకోలా, బుల్‌దానా, చందా, నాందేడ్, పర్‌బాని, యాత్‌మల్ |
| వార్ధా | అదిలాబాద్ | మహారాష్ట్ర:<br>మధ్యప్రదేశ్: | అకోలా, అమరావతి, చందా, నాగపూర్, వార్ధా, యాత్‌మల్<br>బేతుల్, చింద్వారా. |
| ప్రాణహిత | అదిలాబాద్ | మహారాష్ట్ర:<br>మధ్యప్రదేశ్: | భండారా, చందా, నాగపూర్<br>బాలఘాట్, బేతుల్, దుర్గ, మండ్ల, చింద్వారా. |
| దిగువ | కరీంనగర్, ఖమ్మం | మహారాష్ట్ర: | చందా |
| గోదావరి | వరంగల్,తూ.గోదావరి ప.గో., విశాఖపట్నం | మధ్యప్రదేశ్: | బస్తర్ |
| ఇంద్రావతి | | మహారాష్ట్ర:<br>మధ్యప్రదేశ్:<br>ఒరిస్సా: | చందా,<br>ఒస్తర్, దుర్గ, రాయపూర్<br>కోరాపుట్, కలహంది |
| శబరి | ఖమ్మం, తూ.గోదావరి విశాఖపట్నం | మధ్యప్రదేశ్:<br>ఒరిస్సా: | బస్తర్<br>కోరాపుట్ |

దూరం కూడా ఉండదు. రెండు మైళ్ల వెడల్పు కలిగిన గోదావరి 200 అడుగుల వెడల్పుగా మారి వచ్చే నీటిలో లోతుకు పెంచుకుంటూ ఒక్కొక్కచోట 250 అడుగుల లోతులో సుడులు తిరుగుతూ, సురగలు కక్కుకుంటూ 32 కిలోమీటర్ల దూరం తూర్పు కనుమల్లో చిందులు తొక్కుతూ పోలవరం చేరుతుంది. పోలవరం తరువాత రాజ మహేంద్రవరం (రాజమండ్రి) చేరేటప్పటికి గోదావరి ఏడు కిలోమీటర్ల వెడల్పు గలిగి నదిగా మారి రాజమండ్రి దిగువన ధవళేశ్వరం దగ్గర పాయలుగా చీలిపోయింది. 12 బేసిన్‌లుగా విభజించిన గోదావరి పరీవాహక ప్రాంతంలో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జిల్లాలు..

| గోదావరి బేసిన్‌లో (ఉమ్మడి) ఆంధ్రప్రదేశ్‌కు లభించే జలాలు | | |
|---|---|---|
| మొదటి దశ | నిజాంసాగర్ వరకు | 57.02 టిఎంసీ |
| రెండవ దశ | నిజాంసాగర్ నుంచి శ్రీరాంసాగర్ వరకు | 188.94 టిఎంసీ |
| మూడో దశ | శ్రీరామ్‌సాగర్ నుంచి పోలవరం వరకు | 1227.37 టిఎంసీ |
| నాల్గో దశ | పోలవరం నుంచి ధవళేశ్వరం వరకు | 17.70 టిఎంసీ |
| మొత్తం | | 1491.03 టిఎంసీ లేదా 1490.00 టిఎంసీ |

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి నది పరీవాహక ప్రాంతం (చదరపు మైళ్ళు)**

| జిల్లా | కోస్తా | తెలంగాణా | జిల్లాలో శాతం | బేసిన్ |
|---|---|---|---|---|
| ఆదిలాబాద్ | - | 6236 | 100 | జి5, జి7,జి8,జి9 |
| నిజామాబాద్ | - | 3203 | 100 | జి4, జి5, జి6 |
| కరీంనగర్ | - | 4490 | 99.7 | జి5, జి6, జి10 |
| మెదక్ | - | 3226 | 84.8 | జి4, జి6 |
| హైదరాబాద్ | - | 44 | 1.5 | జి4 |
| వరంగల్ | - | 2796 | 52.5 | జి6, జి10 |
| ఖమ్మం | - | 2383 | 51.8 | జి10, జి12 |
| తూర్పుగోదావరి | 3857 | - | 68.8 | జి10, జి12 |
| పశ్చిమగోదావరి | 598 | - | 20.0 | జి10 |
| విశాఖ | 1430 | - | 27.5 | జి10, జి12 |
| మొత్తం | 5885 | 22378 | - | |
| శాతం | 20.82 | 79.18 | 100 | |
| మొత్తం | 28263 | | | |

## గోదావరి నదీ బెడ్ లెవెల్స్ (సముద్ర మట్టానికి)

| క్రసం. గోదావరి నదీ లోకేషన్ | ప్రారంభం నుండి గోదావరి పొడవు (కి.మీ) | ఎత్తు అడుగులు | ఎత్తు మీటర్లు |
|---|---|---|---|
| 1. నదీ ప్రారంభం - నాసిక్ - త్రయంబకం | 0 | 3500 | 1066.8 |
| 2. మంజీర -గోదావరి కల్సిన చోట | 690 | 1060 | 323 |
| 3. శ్రీరాంసాగర్ డ్యాం వద్ద | 760 | 982 | 299.3 |
| 4. ఎల్లంపల్లి బ్యారేజ వద్ద | 890 | 420 | 128.0 |
| 5. మానేరు నది కల్సిన చోట | 970 | 345 | 105.2 |
| 6. ప్రాణహిత కల్సిన చోట | 992 | 312 | 95.16 |
| 7. ఇంద్రావతి కల్సిన చోట | 1040 | 270 | 82.35 |
| 8. ఇచ్ఛంపల్లి కల్సిన చోట | 1053 | 248 | 75.6 |
| 9. బూర్గంపాడు వద్ద | - | 140 | 43.0 |
| 10. దుమ్ముగూడెం వద్ద | - | 130 | 40.0 |
| 11. శబరి నది కల్సిన చోట | 1261 | 83 | 25.32 |
| 12. పోలవరం వద్ద | 1324 | 45 | 13.7 |
| 13. సర్. ఆర్థర్‌కాటన్ బ్యారేజ వద్ద | 1363 | 30 | 9.15 |
| 14. బంగాళాఖాతం వద్ద | 1465 కి.మీ | 0 | 0 |

**(ఒక చదరపు మైలు = 2.59 చదరపు కిలోమీటర్లు = 640 ఎకరాలు)**

మహారాష్ట్ర 58764 చదరపు మైళ్ళు, కర్నాటక 1701 చదరపు మైళ్ళు, ఆంధ్రప్రదేశ్ 28263 చదరపు మైళ్ళు పరీవాహక ప్రాంతం కలిగి ఉన్నది. మధ్యప్రదేశ్ 25195 చ.మైళ్ళు మరియు ఒరిస్సా 6854 చ.మైళ్ళు, మొత్తం 1,20,777 చదరపు మైళ్లు కలిగిఉంది.

### మొత్తం గోదావరి బేసిన్ 1,20,777 చదరపు మైళ్ళు

గోదావరి నీటి పంపిణీపై పరీవాహక ప్రాంత రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పం దాలను గౌరవించి, నదిలో 75 శాతం నికర జలాలుగా 3000 టి.ఎం.సి.లుగా జస్టిస్ బచావత్ ట్రిబ్యునల్ గుర్తించి 1980 జూలై 7న ఈ దిగువ తీర్పు విలువ రించింది. ఈ ట్రిబ్యునల్‌ను కేంద్ర ప్రభుత్వం 10 ఏప్రిల్ 1969న నియమించింది.

ఈ తీర్పుకు కాలపరిమితి నిర్ణయించలేదు. భూపాల పట్నం హైడల్ ప్రాజెక్టులకు వినియోగించిన 306.87 టి.ఎం.సి.లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో రీ జనరేషన్ అవుతున్న 108.50 టి.ఎం.సి.లతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు 1588.15 టి.ఎం.సి.లు నికర జలాల హక్కు ఉంది. ఈ నికర జలాలలో తెలంగాణాకు 953 టి.ఎం.సి.లు, ఆంధ్రప్రదేశ్‌కు 526.65 టి.ఎం.సి.లు వినియోగించుకోవాలి. మిగులు జలాల వినియోగంపై ఎలాంటి ఆంక్షలు లేవు.

- **మహారాష్ట్రలోని ఇంద్రావతి నదిపై ఉన్న భూపాలపట్నం వద్ద హైడల్ ఉత్పత్తికి వినియోగించిన 306.87 టి.ఎం.సి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వినియోగించుకోవాలి. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మొత్తం 1479.65 టి.ఎం.సి.లు వినియోగించుకునే హక్కు ఏర్పడింది.**

- **తెలంగాణ రీజియన్ నీరు 108.50 టి.ఎం.సి.లను వినియోగించుకోవాలి.**

- **మధ్యప్రదేశ్ - ఆంధ్రప్రదేశ్ 7-11-1975న ఒప్పందం మరియు కర్నాటక - మహారాష్ట్ర 29-1-1979, 30-1-1979 మరియు ఒరిస్సా- మధ్యప్రదేశ్ 11-7-1979న జరిగిన ఒప్పందాలను కమిషన్ ధృవీకరించింది.**


**బచావత్ తీర్పు ప్రకారం కేటాయింపులు (టి.ఎం.సి.లలో)**

| రాష్ట్రం | కేటాయించిన వాటా (75 శాతం నికర జలాలు) | ఆ రాష్ట్రం నుండి గోదావరికి లభ్యమయ్యే నీరు |
|---|---|---|
| మహారాష్ట్ర | 888.90 | 1228 |
| కర్నాటక | 19.90 | 23 |
| ఆంధ్రప్రదేశ్ | 1172.78 | 576 |
| మధ్యప్రదేశ్ | 525.46 | 832 |
| ఒరిస్సా | 292.96 | 341 |
| మొత్తం | 3000.00 | 3000 |

రాష్ట్రాల మధ్య సబ్-బేసిన్ వారీగా నికర జలాల పంపిణీ (టి.ఎంజసి.లలో)

| క్ర.సం | అగ్రిమెంట్ | సబ్ బేసిన్ | మహారాష్ట్ర | కర్నాటక | మధ్యప్రదేశ్ | ఒరిస్సా | ఆంధ్రప్రదేశ్ | ఆంధ్రప్రదేశ్ పున:పంపిణీ చేసినది |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | మహారాష్ట్ర<br>ఆంధ్రప్రదేశ్<br>(6.10.75) | ఎగువ<br>గోదావరి<br>జి-1 | 136.30 | - | - | - | 68.70 | - |
| 2. | కర్నాటక -<br>ఎ.పి.<br>(17.9.75) | ప్రవర<br>జి-2<br>62.60 | - | - | - | - | - | - |
| 3. | కర్నాటక-<br>ఎపి<br>(4.8.79) | పూర్ణ<br>జి-3 | 50.40 | - | - | - | 17.60 | - |
| | | మంజీర<br>జి-4 | 45.60 | 19.90 | - | - | 102.80 | 97.5 |
| 4. | మహారాష్ట్ర-<br>మధ్యప్రదేశ్<br>ఆంధ్రప్రదేశ్ | మ.గోదావరి<br>జి-5 | 1.20 | - | - | - | 122.40 | 272.72 |
| | | మానేరు<br>జి-6 | - | - | - | - | 69.20 | 81.67 |
| | (7.8.78) | పెనుగంగ<br>జి-7 | 105.60 | - | - | - | 32.90 | 21.08 |
| | | వార్దాజి-8 | 157.00 | - | 10 | - | 21.10 | 2.37 |
| | | ప్రాణహిత<br>జి-9 | 288.80 | - | 229.90 | - | 251.00 | 57.46 |
| 5. | మధ్యప్రదేశ్<br>ఆంధ్రప్రదేశ్<br>(7.11.75) | దిగువ<br>గోదావరి<br>జి-10 | 1.00 | - | 25.50 | - | 195.00 | 923.51 |
| 6. | ఒరిస్సా-<br>మధ్యప్రదేశ్<br>(9.12.75) | ఇంద్రావతి<br>జి-11 | - | 4100 | - | 300.00 | 102.00 | 158.00 |
| 7. | ఆంధ్రప్రదేశ్<br>ఒరిస్సా<br>(15.12.78) | శబరి<br>జి-12 | - | - | 60.06 | 190.96 | 134.08 | 23.30 |
| | మొత్తం | - | 888.90 | 19.90 | 628.46 | 292.96 | 1172.78 | 1479.65 |

# గోదావరి జలాల వినియోగం సమగ్ర ప్రణాళిక రేఖాచిత్రం



## పాదయాత్ర సాగిందిలా...

| | |
|---|---|
| **28-1-2006** | : ఉ.10 గంటలకు పాలవాగు నుండి ఎల్లంపల్లి (వయా) క్యాతమ్‌పల్లి, గద్దరగాడి, మంచిర్యాల్, ముల్కాల, వేంపల్లి |
| **29-1-2006** | : ఎల్లంపల్లి నుండి ఉందెడ (వయా) ముర్‌ముర్, అకినాపల్లి,సోమన్‌పల్లి, పాట్యాల్, ఈసంపేట్, మద్దిరాల |
| **30-1-2006** | : ఉందెడ నుండి ధర్మారం (వయా) పాతగూడూరు, రాజారాంపల్లి |
| **31-1-2006** | : ధర్మారం నుండి అర్నకుండ (వయా) ఎర్రగుట్టపల్లి, బంజీర్‌పల్లి, పత్తిపాక క్రాస్ రోడ్స్, మల్లాపూర్ |
| **1-2-2006** | : అర్నకుండ నుండి రామడుగు (వయా) చొప్పదండి, గుమలాపూర్, దత్తోజిపేట |
| **2-2-2006** | : రామడుగు నుండి బోయిన్‌పల్లి (వయా) షానగర్, గందాధర, పోతిగంటిపల్లి, తాగగొండ |
| **3-2-2006** | : బోయిన్‌పల్లి నుండి పొత్తూరు (వయా) మార్గపేట్, విలాసాగర్,నర్సింగాపూర్,వెంకట్రావుపల్లి,కొత్తపేట, మల్లాపూర్ |
| **4-2-2006** | : పొత్తూరు నుండి పెద్దలింగాపూర్ (వయా) నర్సక్కపేట, గాలిపెల్లి, ముస్కాన్‌పేట, ఇల్లంతకుంట, అనంతారం |
| **5-2-2006** | : పెద్దలింగాపూర్ నుండి తెర్లుమద్ది (వయా) చిన్న లింగాపురం, రామచంద్రాపురం, జిల్లెల్ల. |
| **6-2-2006** | : తెర్లుమద్ది నుండి గంభీరావు పేట్ (వయా) ముస్తాబాద్, నామాపూర్, చిప్పలపల్లి కార్స్ రోడ్స్, లింగన్నపేట |
| **7-2-2006** | : గంభీరావుపేట్ నుండి మాచారెడ్డి (వయా) నిర్మల్ (ఎగువ మానేరు) |
| **8-2-2006** | : మాచారెడ్డి నుండి కామారెడ్డి (వయా) మాచారెడ్డి గ్రామం, చుక్కాపూర్, లక్ష్మీరావుపల్లి, పాలొంచ క్రాస్‌రోడ్స్. భవానీపేట క్రాస్‌రోడ్స్, ఉగ్రవాయి, రమేష్‌పల్లి క్రాస్‌రోడ్స్ |
| **9-2-2006** | : కామారెడ్డి నుంచి దామన్‌చెరువు (వయా) సారంపల్లి క్రాస్‌రోడ్స్, పాతరాజంపేట, నర్సన్నపల్లి, పెందుర్తి పెట్రోల్ పంప్, జన్‌గాన్‌పల్లి, దామకొండ క్రాస్‌రోడ్డు, అంతన్‌పల్లి క్రాస్‌రోడ్డు, బిక్నూరు, బస్వాపూర్. |

| | |
|---|---|
| **10-2-2006** | : దామన్‌చెరువు నుండి పొతిరెడ్డిపేట (వయా) రామాయంపేట, కోనాపూర్, నందిగామ, నిజాంపేట. |
| **11-2-2006** | : పొత్తిరెడ్డిపేట నుండి తోర్నాల (వయా) తిమ్మాపూర్. |
| **12-2-2006** | : తోర్నాల నుండి పినాకిని అతిథిగృహము, పొన్నాల (వయా) ఇరుకోడు, బూరుగుపల్లి, ప్రశాంత్‌నగర్, సిద్దిపేట, |
| **13-2-2006** | : పినాకిని అతిధిగృహము నుండి చేర్యాల (వయా) పొన్నాల, దుద్దెడ, మద్రిముత్యాల |
| **14-2-2006** | : చేర్యాల నుండి తమ్మడపనల్లి (వయా) బచ్చన్నపేట |
| **15-2-2006** | : తమ్మడపల్లి నుండి టిప్పుసుల్తాన్ ఎమ్.బి.ఎ కాలేజీ (వయా) షామీర్‌పేట, జనగాం (మీటింగ్) పెంబర్తి |
| **16-2-2006** | : టిప్పుసుల్తాన్ ఎం.బి.ఎ కాలేజీ నుండి వంగపల్లి (వయా) ఆలేరు |
| **17-2-2006** | : వంగపల్లి నుండి పగిడిపల్లి (వయా) రాయగిరి, భువనగిరి |
| **18-2-2006** | :పగిడిపల్లి నుండి అవుసాపురం (వయా) గూడూరు, బీబీనగర్, ఘట్కేసర్ |
| **19-2-2006** | : అవుసాపురం నుండి ఫిర్జాదిగూడ (ఉప్పల్) (వయా) మేడిపల్లి |
| **20-2-2006** | : ఫిర్జాదిగూడ (ఉప్పల్) నుండి నిజాం కాలేజీ గ్రౌండ్స్‌కు చేరుకుని గొప్ప బహిరంగ సభతో ముగింపు. |

## టి. దేవేందర్ గౌడ్ సారథ్యంలో జరిగిన గోదావరి జలసాధన యాత్రకు సంఘీభావం ప్రకటించి యాత్రలో పాల్గొన్న నేతలు

**శ్రీ ఎర్రంనాయుడు, శ్రీ కడియం శ్రీహరి, శ్రీమోత్కుపల్లి నర్సింహులు, శ్రీ వేణుగోపాల చారి, శ్రీ రమేశ్ రాథోడ్, శ్రీఇనుగాల పెద్దిరెడ్డి, శ్రీ హరీశ్వర్‌రెడ్డి, శ్రీ ఎల్. రమణ, శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి, శ్రీమతి ఉమా మాధవరెడ్డి, శ్రీ దామోదర రెడ్డి, శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, శ్రీ మండవ వెంకటేశ్వరరావు, శ్రీ మహేందర్‌రెడ్డి, శ్రీ ప్రకాశ్ గౌడ్, శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డిలతో పాటు ఆయా జిల్లాలలో తెలుగుదేశం ప్రముఖ నేతలు, స్థానిక నేతలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తమ మద్దతు తెలియజేసి పాదయాత్రలో పాల్గొన్నారు. యాత్ర ఏర్పాట్లలో రాజు, నర్సింగరావు, హరిశంకర్ సహకరించారు. మీడియా ఈ అంశానికి ప్రాధాన్యత ఇచ్చింది. యాత్ర ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో తెదేపా అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.**

27-1-2006

## గోదావరి జలసాధన

# పాదయాత్ర ప్రారంభం

27-1-2006 రోజున రసూల్‌పురాలోని స్వర్గీయ ఎన్.టి. రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘననివాళులు అర్పించిన అనంతరం బస్సులో టిడిపి గోదావరి జలసాధన యాత్ర ప్రారంభమయింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్‌కు బయలుదేరి వెళ్ళారు. ఆదిలాబాద్ నుంచి ప్రారంభమయ్యే గోదావరి జలసాధన పాదయాత్రబస్సును హైదరాబాద్‌లో టిడిపి పార్లమెంటరీ నేత ఎర్రన్నాయుడు, ఇతర ముఖ్యనాయకులు, మేయర్ తీగ కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ప్రాణహిత నదీ ప్రాంతానికి రాత్రి 7 గంటలకు బస్సు చేరుకొంది. అక్కడ పూజ చేశారు. అనంతరం మంచిర్యాల సమీపంలోని పాలవాగు వద్ద రాత్రి బసచేశారు.

**గోదావరి నది జలాలను తెలంగాణ ప్రాంతాలకు ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత చర్యలపై టి. దేవేందర్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.**

**28-1-2006** ఉదయం పాలవాగు నుంచి యాత్ర ప్రారంభమై మధ్యాహ్నం ఎ.సి.సి. కి చేరుకుంది. మంచిర్యాలలో మధ్యాహ్న భోజనానంతరం నీటిపారుదలశాఖ అతిథిగృహం బహిరంగసభ జరిగింది. గోదావరి నది జలాలను తెలంగాణ ప్రాంతాలకు ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత చర్యలపై టి. దేవేందర్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరిగి యాత్ర గోదావరి నది ఒడ్డున ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టుకు చేరుకుని, అక్కడ రాత్రి బసచేశారు. ఆ తర్వాత కరీంనగర్ జిల్లాలోకి పాదయాత్ర ప్రవేవించింది.

**29-1-2006** ఉదయం తెలుగుదేశం అగ్రనాయకులు గోదావరి నదికి వెళ్లి, ఈ ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి రానున్న శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాగానే ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో చేపడతామని గోదావరినది తల్లి సాక్షిగా ప్రమాణం చేశారు. ఆ తర్వాత కరీంనగర్ జిల్లా టిడిపి ముఖ్యనాయకులు పాద యాత్రలో కలిసి పయనించారు. ఈ ప్రాంత నీటి అవసరాలు తీర్చిన తర్వాతనే ఇతర ప్రాంతాలకు తరలించాలని కోరారు. మార్గమధ్యంలో ప్రజలు, రైతులు, చేతివృత్తుల వారు, బడుగు బలహీన వర్గాలవారు అఖండ స్వాగతం పలికి, పాదయాత్ర ముఖ్యనాయకులందరిని సాదరంగా ఆహ్వానించి వారి సాధక బాధకాలను విన్నవించుకున్నారు. ఆయా జిల్లాల నుంచి తెదేపా నాయకులు, అభిమానులు, ప్రజలు భారీగా హాజరయ్యారు. డప్పులు, కోలాటం, గొల్లసుద్దులు, వివిధ వేషాలతో

వచ్చిన కళాకారులతో యాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. దేవేందర్‌గౌడ్‌తో పాటుతెదేపా నాయకులు కడియం శ్రీహరి, గుత్తా సుఖేందర్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాలాచారి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, రమేశ్ రాథోడ్, మండవ వెంకటేశ్వరరావు, సానా మారుతి, ఉమా మాధవరెడ్డి, మాణిక్‌రెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్మన్ సుహాసినీ రెడ్డి, ఎమ్మెల్యేలు, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు. ఉదయం రెండు గంటలపాటు దాదాపు 5 కి.మీ పాదయాత్ర సాగింది.

మధ్యాహ్నం భోజనం, విశ్రాంతి తరువాత మంచిర్యాల పట్టణం వరకు దాదాపు 4 కి.మీ దూరం రావడానికి రెండు గంటలు పట్టింది. అక్కడ ప్రజలను, కార్యకర్తలను ఉద్దేశించి నాయకులు మాట్లాడారు. గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు మళ్లించడానికి ప్రభుత్వం చూస్తే అవసరమైతే ప్రాణాలనైనా అర్పిస్తామని, తెదేపా ఉన్నంతవరకు అది సాధ్యం కాదని దేవేందర్‌గౌడ్ అవేశంగా అన్నారు. అమాయకులైన తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. తెలంగాణేతర ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ తెలంగాణా ప్రాజెక్టులకు కేంద్రం ప్రభుత్వ నిధులతో చేపడతామంటున్నారని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు.

## ‘తెలంగాణకు ప్రాణహితే ప్రాణం’

*“ప్రభుత్వం నదీ జలాల వినియోగంలో తీరని ద్రోహం చేస్తోంది. ప్రాణహిత- ఎల్లంపల్లి- చేవెళ్ల లింక్ ప్రాజెక్టును వెంటనే చేపట్టాలి. ఇతర ప్రాంతాల్లో అనుమతులు లేకున్నా, సర్వేలు జరుగకున్నా, ఈపీసీ పద్ధతుల్లో నిర్మాణాలు చేపడుతున్నారు. మహబూబ్‌నగర్, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాలకు తప్ప తెలంగాణలోని మిగతా 7 జిల్లాలకు గోదావరి జలాలు దిక్కు. మహబూబ్‌నగర్‌లో నెట్టెంపాడు, కల్వకుర్తి, జూరాల ప్రాజెక్టులు కృష్ణాజలాల ఆధారంగా కొనసాగుతున్నాయి. మిగతా జిల్లాల్లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఒక్కటే గోదావరి జలాల ఆధారంగా నిర్మితమైంది. ఎస్సారెస్పీ స్టేజ్-2 పనులే పూర్తికాలేదు. 20-30 ఏళ్లకు ఒకసారి నీరొచ్చే వరద కాలువకు నిధులు కేటాయించటం సరికాదు. దేవాదుల ప్రాజెక్టుల పనులను కుదించారు. ఎల్లంపల్లి పనులు సాగడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోదావరి అథారిటీని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు రూపొందించిన ప్రాణహిత-ఎల్లంపల్లి-చేవెళ్ల ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించాం. తెలంగాణ ప్రాణహితే ప్రాణం. 180 టీఎంసీల నీటితో ప్రాణహిత లింక్ ప్రాజెక్టు కోసం 5 ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తే 32 లక్షల ఎకరాలకు సాగునీరు ఖాయం. కానీ, సర్వేల పేరుతో నాన్చుతున్నారు. తెలంగాణ ప్రాజెక్టుల విషయంలోనే కేంద్ర నిధుల కోసం వేచి ఉండాలనటం దుర్మార్గం”.*

*-టి. దేవేందర్ గౌడ్*

## గోదావరి జలసాధన యాత్ర -2

# నిబంధనల పేరుతో నిర్వాసితులకు అన్యాయం

నిన్న మొన్నటి వరకూ మావోయిస్టుల కంచుకోట.. గోదావరి (శ్రీరాంసాగర్ ప్రాజెక్టు) జలాలతో సస్యశ్యామలమైన ప్రాంతం.. ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో తెదేపా జెండాలు రెపరెపలాడాయి. ఎల్లంపల్లి, ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు సాధన పాదయాత్ర రెండోరోజు శ్రీపాదసాగర్ (ఎల్లంపల్లి) ప్రాజెక్టు నుంచి మొదలైంది. గోదావరి నదీ జలాలకు పూజ చేసి.. ఉదయం 9.45 గంటలకు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. శ్రీపాదసాగర్‌లో ముంపునకు గురయ్యే ఎల్లంపల్లి, ముర్మూర్, పొట్యాల, సోమన్‌పల్లి కుక్కలగూడురుల మీదుగా సాయంత్రం ఐదు గంటలకు ఉండెడ వద్ద రెండో రోజు పాదయాత్ర ముగించారు. మార్గం పొడవునా ప్రజలు యాత్రకు మద్దతు పలికారు. తమ సమస్యల్ని తెలియజేశారు. *“శ్రీపాదసాగర్ ప్రాజెక్టు వల్ల మేం సరస్వం కోల్పోవాల్సి వస్తోంది. దీనికి మేం బాధపడటం లేదు. అయితే ప్రభుత్వం ఏ మూలకూ సరిపోని విధంగా నష్టపరిహారం చెల్లిస్తోంది. మీరే న్యాయం చేయాలి”..* అంటూ ముంపు గ్రామాల నిర్వాసితులు తెదేపా శాసనసభపక్ష ఉపనేత టి. దేవేందర్‌గౌడ్‌కు విన్నవించుకున్నారు. ***“ప్రభుత్వం ఒక్కో ప్రాజెక్టుకు ఒక్కో నిబంధన పెట్టి.. నిర్వాసితుల నడ్డి విరుస్తోంది. ఇతర ప్రాజెక్టుల్లో ఇస్తున్న నష్టపరిహారాన్ని మీకు ఇప్పించేందుకు పోరాటంచేస్తాం. శాసనసభలో ఈ అంశాన్ని ప్రస్తావించి న్యాయం చేస్తాం”*** అంటూ నిర్వాసితులకు ఆయన సాంత్వన పలికారు. కార్యకర్తల ప్రేరణ, నినాదాలతో ఎప్పటికప్పుడు ఉత్సాహం తెచ్చుకుంటూ దేవేందర్ గౌడ్, కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, హరీశ్వర్‌రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, ఇ. పెద్దిరెడ్డి, దామోదరరెడ్డి, ఎం. నర్సింహులు, వేణుగోపాలాచారి తదితర నేతలు పాదయాత్రను సాగించారు.

**ప్రభుత్వం ఒక్కో ప్రాజెక్టుకు ఒక్కో నిబంధన పెట్టి.. నిర్వాసితుల నడ్డి విరుస్తోంది. ఇతర ప్రాజెక్టుల్లో ఇస్తున్న నష్టపరిహారాన్ని మీకు ఇప్పించేందుకు పోరాటంచేస్తా.**

**ఏకతాటిపై తెలంగాణం:** తెలంగాణా ప్రాంతానికి తెదేపా అగ్రనేతలు, ఎమ్మెల్యేలు ఈ పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఏకతాటిపై కదులుతున్నామని ఓ అగ్రనేత పేర్కొన్నారు. తెదేపా నాయకులు చేపట్టిన పాదయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. పోలీసుల పహారా మధ్య పాదయాత్ర సాగింది.

## గోదావరి జలసాధన యాత్ర -3

# రెండేళ్లలో ఏం ఒరగబెట్టారు?

పాదయాత్ర మూడోరోజు కరీంనగర్ జిల్లా వెల్గటూరు మండలం నుంచి ప్రారంభమై ధర్మారం వద్ద ముగిసింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతమైన వెల్గటూరు మండలంలో దేశం పాదయాత్ర జరిగింది. తెదేపా పాదయాత్రను సాగిస్తున్న స్థానిక నాయకులు ఇతర ప్రాంతాల నుంచి కార్యకర్తలు వచ్చారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణాకు ఒరగబెట్టిందేమీ లేదని తెదేపా శాసనసభపక్ష ఉపనేత టి. దేవేందర్‌గౌడ్ విమర్శించారు. గోదావరి జలసాధన పాదయాత్రలో సోమవారం వివిధ సందర్భాల్లో ఆయన మాట్లాడారు. కడప జిల్లాకు సాగునీరు అందించేందుకు కృష్ణా జలాలను తరలించడానికి పోతిరెడ్డిపాడు ప్రాజెక్టును ఆగమేఘాలపై చేపట్టి ముఖ్య మంత్రి వైఎస్‌ఎస్సార్.. తెలంగాణా ప్రాజెక్టుల విషయంలో లేని ప్రేమను ఒలకబో స్తున్నారని మండిపడ్డారు. కృష్ణాజలాలను తరలించే కుట్రపై ఒక ప్రాంత ప్రజలు ఆగ్రహిస్తే.. గోదావరి నీటిని ఇస్తామని వారిని సంతృప్తిపరిచారని చెప్పారు. గోదావరి జలాలను మొత్తం తరలించి తెలంగాణాను ఎడారిగా మార్చే పన్నాగం పన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణాను సస్యశ్యామలం చేయాలన్న లక్ష్యంతో పాదయాత్ర చేపడితే, వస్తున్న ప్రజా స్పందనను చూసి ఓర్వలేని కాంగ్రెస్ నేతలు కారుకూతలు కూస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కొన్ని ప్రశ్నలు సంధించారు.

1. **తెలంగాణా ప్రాజెక్టులకేమో కేంద్ర నిధులు, ఇతర ప్రాజెక్టులకేమో రాష్ట్ర నిధులా. ఇదేం న్యాయం?**
2. **అధికారంలోకి వస్తే 12 గంటల సేద్యానికి ఉచితవిద్యుత్తు ఇస్తామన్నారు. ఎక్కడిస్తున్నారో చెప్పాలి?**
3. **గ్యాస్ సిలిండర్ ధర రూ. 250 ఉన్నప్పుడు రూ.వంద రాయితీ ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు సిలిండర్ ధర రూ. 345కు చేరింది. మీరిస్తామన్న రాయితీ ఎక్కడికెళ్లింది?**
4. **రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు రూ. 500 కోట్ల నిధిని ఏర్పాటు చేస్తామన్నారు. ఇంతవరకు ఎందుకు ఏర్పాటు చేయలేదు?**
5. **ఏటా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ఏమైంది?**
6. **అధికారంలోకి రాగానే 25 వేల ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. అదేమైంది?**
7. **మైనార్టీలకు 5% రిజర్వేషన్లు కల్పిస్తామని నమ్మబలికి పురపాలన ఎన్నికల్లో లబ్ధి పొందారు. ఇంతవరకూ ఆ రిజర్వేషన్‌ను ఎప్పటికి కల్పిస్తారు?**
8. **ఐదేళ్ల తెదేపా పాలనలో కొత్తగా 18 లక్షల ఎకరాలకు నీరు అందించాం. రెండేళ్లలో మీరు చేసిందేమిటి?**
9. **నిరుపేదలకు గృహావసరాలకు ఉచితంగా విద్యుత్తు ఇస్తామని చెప్పి.. వారిని నట్టేట ముంచింది వాస్తవం కాదా?**
10. **ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఒక్క హామీనైనా న్యాయంగా అమలుచేశారా?**

## గోదావరి జలసాధన యాత్ర - 4

# ఇప్పుడు చేస్తే జనం కొడతారు

శాసనసభ ఎన్నికలకు ముందు పాదయాత్రలో ఊకదంపుడు ఉపన్యాసాలతో డ్రామా చేసి, హామీలు గుప్పించి ముఖ్యమంత్రి పీఠమెక్కిన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి.. దమ్ముంటే ఇప్పుడు పాదయాత్ర చేయాలని తెదేపా శాసనసభపక్ష ఉపనేత టి. దేవేందర్‌గౌడ్ సవాల్ విసిరారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అటకెక్కించి ప్రజలను నట్టేట ముంచారని మండిపడ్డారు. ఇప్పుడు ముఖ్యమంత్రి పాదయాత్ర చేస్తే ప్రజలు తరిమికొట్టడం ఖాయమన్నారు. కరీంనగర్ జిల్లా ధర్మారం నుంచి మంగళవారం గోదావరి జలసాధన పాదయాత్ర చొప్పదండికి చేరింది. పాదయాత్ర 18 కి.మీలు సాగింది. చొప్పదండిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ 20 నెలలుగా రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోందని తీవ్రస్థాయిలో కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ***'కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు రాష్ట్ర నిధులు వెచ్చించి.. తెలంగాణాలోని ప్రాజెక్టులను కేంద్ర నిధులతో చేపడతాం'*** అని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారన్నారు. కేంద్ర నిధులతో నిర్మించిన ప్రాజెక్టు ఒక్కటీ లేదని.. ఈ నేపథ్యంలో తెలంగాణాలో ప్రాజెక్టులు కట్టరన్నది రూఢీ అవుతోందన్నారు.

> **శాసనసభ ఎన్నికలకు ముందు పాదయాత్రలో ఊకదంపుడు ఉపన్యాసాలతో డ్రామా చేసి, హామీలు గుప్పించి ముఖ్యమంత్రి పీఠమెక్కిన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి.. దమ్ముంటే ఇప్పుడు పాదయాత్ర చేయాలి.**

కృష్ణా జలాలను కడప జిల్లాకు తరలించి కృష్ణాడెల్టా ప్రజల ఆగ్రహానికి గురైన వైఎస్సార్.. గోదావరి జలాలను కృష్ణాడెల్టాకు తరలించి తెలంగాణా ప్రజల నోట్లో మట్టికొడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెదేపా ప్రభుత్వ హయాంలో గోదావరి ఆథారిటీని ఏర్పాటుచేసి.. 700 టీఎంసీల నీటిని వినియోగించి తెలంగాణాను సస్యశ్యామలం చేయడానికి సర్వే చేయించామని వివరించారు. మేం అధికారం చేపట్టిన తక్షణమే సర్వేలో వెల్లడైన అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రాజెక్టులను నిర్మించి.. తెలంగాణాను సుభిక్షం చేస్తామని చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ఆహారం అందించడానికి కేటాయించిన నిధులను.. ప్రాజెక్టు నిర్మాణానికి తరలించి, వాటిలో ముడుపులు దండుకుని పిల్లల నోటికాడ ముద్దను లాగేసుకుంటున్నారని మండిపడ్డారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్నే ఎదుర్కొనేందుకు పాదయాత్ర చేపట్టామని చెప్పారు.

గోదావరి జలసాధన యాత్ర -5

# కనుమరుగవుతున్న చేతివృత్తులు

కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణకు అన్యాయం జరగడమేగాక చేతివృత్తులు కూడా మంటగలిసిపోయాయని, ప్రజలు గ్రామాలు వదిలి వలసలు పోతున్నారని, టిడిపి శాసనసభా పక్ష ఉపనాయకుడు, మాజీమంత్రి టి.దేవేందర్‌గౌడ్ అన్నారు. గోదావరి జలసాధన పేరుతో చేపట్టిన పాదయాత్ర ఐదో రోజుకు చేరింది. పాదయాత్రలో భాగంగా జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ నుంచి పారుతున్న గోదావరి నీళ్లను ఇక్కడి జిల్లాలకు అందించకుండా కృష్ణాకు అనుసంధానం చేసి, కృష్ణా జలాలను కడప ప్రాంతానికి తీసుకువెళ్లడానికి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి చేస్తున్న కుట్రను ప్రజలకు తెలియజేసి చైతన్యపరచడానికి తాము పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఓట్ల కోసం తాము పాదయాత్ర చేపట్టడం లేదని, పాదయాత్ర వల్ల ప్రభుత్వం కూలిపోతుందని కూడా తాము భావించడం లేదన్నారు. తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాన్ని తెలియజెప్పడానికి తాము కఠినమైన నిర్ణయం తీసుకోకతప్పలేదన్నారు. రాష్ట్ర నిధులతో కడప ప్రాంతానికి నీళ్లు తీసుకుపోతూ, కేంద్రం నిధులతో తెలంగాణ జిల్లాలకు నీళ్లందిస్తామనడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. చెరువుల్లో నీరు లేక చేపలు పట్టుకునే పరిస్థితి లేక గంగపుత్రులు వలసలు పోతున్నారని, గౌరెకాపరులు కనీస భృతికూడా కరువై అవస్థలు పడుతున్న తీరు మనకు కనిపిస్తున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీకి పెద్దమనిషిగా ఉన్న మంత్రి ఎం. సత్యన్నారాయణరావు చెబుతున్న హితవులు వినాలని సూచించారు.

> **కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణకు అన్యాయం జరగడమేగాక చేతివృత్తులు కూడా మంటగలిసి పోయాయని, ప్రజలు గ్రామాలు వదిలి వలసలు పోతున్నారు.**

## 'ఈ పాదయాత్ర మొదటి నిరసన మాత్రమే'

*"ఈ పాదయాత్ర మొదటి నిరసన మాత్రమే... భవిష్యత్తులో ఇంకా చాలా చూస్తారు. మా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు గోదావరి జలాల తరలింపు సాధ్యం కాదు. ఈ జలాలను అక్రమంగా తీసుకెళ్తే మరింత తీవ్రంగా ఉద్యమిస్తాం. నికరజలాలపై ఆధారపడ్డ తెలంగాణ జిల్లాలకు వరద నీరిస్తామంటున్నారు. ఇది ప్రజలను మోసం చేయటమే. మేము పాదయాత్ర మొదలుపెట్టగానే.. ప్రజల్లో వస్తున్న చైతన్యాన్ని చూసి పాలకులు బెదిరిపోతున్నారు. మా పాదయాత్రకు రాజకీయ కారణాలను ఆపాదిస్తున్నారు. అయినా లెక్కచేయం. న్యాయం కోసం ఉద్యమిస్తాం" అని దేవేందర్‌గౌడ్ తీవ్రస్వరంతో మాట్లాడారు.*

# 'నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలగుతా'

***"తెలుగుదేశం ప్రభుత్వం వెనుకబడ్డ తెలంగాణ ప్రాంత అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, ఇతర ప్రాంతాలకంటే తక్కువ నిధులను తమ హయాంలో ఇచ్చినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవినుంచి కాదు రాజకీయలనుండి తప్పుకుంటా"*** అని తెలుగుదేశం ఉపనాయకుడు మాజీమంత్రి టి.దేవేందర్‌గౌడ్ కాంగ్రెస్ వారికి సవాల్ విసిరారు. గోదావరి జలసాధన పాదయాత్ర సందర్భంగా చొప్పదండి కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ***"తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సారెస్పీ పనులను అధునీకరించి లక్షలాది ఎకరాలు అదనంగా సాగులోకి తెచ్చింది, ఈ రెండు సంవత్సరాల్లో మీరు ఎన్ని ఎకరాలు అదనంగా సాగులోకి తెచ్చారో వివరించాలి. ప్రాజెక్టుల నిర్మాణం తమ ఉద్దేశంలో తప్పుకాదు, మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలని డిమాండ్ చేస్తున్నాం"*** అని అన్నారు.

సమగ్రసాగు నీటి అభివృద్ధి పథకం (ఎఐబిపి) కింద నిధులు వస్తే సంతోషమేమని, ఇవి ఏ ప్రభుత్వం ఉన్నా వచ్చేవని, కేంద్రం కొత్తగా ఇచ్చేది ఏమీకాదని దేవేందర్‌గౌడ్ అన్నారు. ప్రాణహిత నుంచి చేవెళ్ల వరకు గోదావరి జలాలను మళ్లించాలని తాము పాదయాత్ర ప్రారంభించిన అనంతరమే ప్రభుత్వం సర్వేకు అదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకులు పాదయాత్రలు చేస్తున్న తమను విమర్శించడం కంటే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తే బాగుంటుందని అన్నారు.

## అవమానాలకు గురిచేసినా బెదరం.. ప్రజల కోసం సహిస్తాం...

*ప్రతిపక్షంలో ఉండగా డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి పాదయాత్ర చేస్తే.. అప్పుడు అధికారంలో ఉన్న తాము విమర్శలకు దిగలేదని, ఆటంకాలు సృష్టించలేదని, ప్రొటోకాల్ ప్రకారం మర్యాదలు చేశామని, ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని దేవేందర్ గౌడ్ గుర్తు చేశారు. ఇప్పుడు అందుకు భిన్నంగా తాము పాదయాత్ర చేస్తుంటే కాంగ్రెస్ నేతలు 'శుద్ధి కార్యక్రమం' చేపట్టారని, రాజకీయ విమర్శలు చేస్తూ అవమానాలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నదని గొంతు చించుకున్నారని మరి ఇప్పుడు తమ పాలనలో కృష్ణాజలాలను రాయలసీమకు, గోదావరి జలాలను ఆంధ్రకు తరలించుకుపోతుంటే నోరు మెదపడం లేదని దేవేందర్‌గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ నేతుల కాంట్రాక్టులు సంపాదించుకున్నారని, పదవులు నిలుపుకోవాలని ఆశతో ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.*

గోదావరి జలసాధన యాత్ర -6

# తెలంగాణ జల దోపిడీ

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ జలాలు దోపిడీకి గురవుతున్నాయని, తెలంగాణ శాశ్వతంగా ఎడారిగా మారే ప్రమాదం ఉందని తెదేపా నాయకుడు దేవేందర్‌గౌడ్ విమర్శించారు. కరీంనగర్ జిల్లా బోయినపల్లికి తెదేపా పాదయాత్ర చేరుకొన్న సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రాంతాన్ని పక్షపాత బుద్ధితోనే నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నది తెలంగాణ జిల్లాలలో పారుతుంటే ఆంధ్రప్రాంతానికి నీరందించే జలాశయాలను నిర్మిస్తున్నారని పేర్కొ న్నారు. వరద కాలువ పనులకు, దేవాదుల ప్రాజెక్టుకు టిడిపి శంకుస్థాపన చేసింద న్నారు. వరద కాలువ పనులకు నిధులు మంజూరు చేసి సగం నిధులు కాజేసి మరో సగం డబ్బులతోనే పనులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వై.ఎస్, కేసీఆర్‌లు మాయల ఫకీరు వేషాలు వేసి తెలంగాణ ప్రజలను నిలువుదోపిడి చేస్తున్నారని దేవేందర్‌గౌడ్ ధ్వజమె త్తారు. తెలంగాణ ప్రజలను అన్ని విధా లుగా మోసం చేసి నయవంచన చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలే చరమగీతం పాడాలన్నారు. టిడిపి రాష్ట్ర నాయకులు ఇ.పెద్దిరెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

> **వై.ఎస్, కేసీఆర్‌లు మాయల ఫకీరు వేషాలు వేసి తెలంగాణ ప్రజలను నిలువుదోపిడి చేస్తున్నారని దేవేందర్‌గౌడ్ ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసి నయవంచన చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలే చరమగీతం పాడాలన్నారు.**

**ప్రాజెక్టుల పేరుతో దోపిడీ:** ప్రాజెక్టుల పేరుతో తెలంగాణా ప్రజలను ప్రభుత్వం దోచుకుంటోందని మాజీ మంత్రి, టీడీఎల్‌పీ ఉపనాయకుడు టి.దేవేందర్‌గౌడ్ ఆరోపిం చారు. గోదావరి జలసాధన పాదయాత్ర శుక్రవారం కరీంనగర్ జిల్లా బోయినపల్లి మండలం మర్లపేట, విలాసాగర్ గ్రామాల్లో జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ ప్రసంగించారు. ఎన్నికలనాడు ప్రజలకు లేనిపోని హామీలిచ్చి అధి కారంలోకి వచ్చిన వైఎస్, కేంద్రమంత్రి చంద్రశేఖర్‌రావులకు ప్రజలే బుద్ధి చెప్పాల న్నారు.రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం గోదావరి, ప్రాణహిత ప్రాజెక్టుల నిర్మాణానికి రూ. 500 కోట్లు మంజూరు చేస్తే పాదయాత్రను విరమించుకుంటామన్నారు. బిక్షం వేసి నట్లు ఆర్థిక మంత్రి రోశయ్య సర్వే కోసం రూ.2 కోట్లు మంజూరు చేశామని ప్రకటిస్తే గోదావరి జల సాధన, ప్రాణహిత ప్రాజెక్టులు నిర్మాణం పూర్తయినట్లేనా అని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలల పరిపాలన చూసి ఆవేదనకు గురయ్యామని ఆయన అన్నారు. ప్రజలను మేల్కొలిపేందుకు పాదయాత్ర చేస్తున్నామని స్పష్టం చేశారు.

గోదావరి జలసాధన యాత్ర -7

# ప్రాజెక్టుల ప్రగతిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

రాష్ట్రంలో రూ. 46వేల కోట్ల వ్యయంతో చేపడుతున్న భారీ ప్రాజెక్టుల ప్రగతిపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. గోదావరి జలసాధన పాదయాత్రలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రాజెక్టుల పనులు ప్రారంభించక ముందే రూ. 5వేల కోట్లకుపైగా కాంట్రాక్టర్లకు ఇచ్చిన డబ్బులో పర్సంటేజీ ఎంత తీసుకున్నారో ముఖ్యమంత్రి వివరించాలన్నారు. సాంకేతిక అంశాలను అడ్డం పెట్టుకుని జలయజ్ఞం పేరిట ధనయజ్ఞానికి పాల్పడుతున్న వైఎస్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ప్రాజెక్టులకు సంబంధించి అన్ని డాక్యుమెంట్లను వచ్చే బడ్జెట్ సమావేశాల్లో స్పీకర్ సమక్షంలో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

> **ప్రాజెక్టుల పనులు ప్రారంభించక ముందే రూ. 5వేల కోట్లకుపైగా కాంట్రాక్టర్లకు ఇచ్చిన డబ్బులో మీరు పర్సంటేజీ ఎంత తీసుకున్నారో ముఖ్యమంత్రి వివరించాలన్నారు.**

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తమ విజయంగా భావిస్తూ ప్రభుత్వ సొమ్ముతో ప్రచారం చేసుకుంటే తమ పార్టీకేమీ అభ్యంతరంలేదన్నారు. ప్రాజెక్టుల వ్యయం పెరుగుతున్నదానిపై వివరణ ఇవ్వాలని తాము కోరుతుంటే, చేపడుతున్న ప్రాజెక్టులు అడ్డుకుంటున్నారంటూ కాంగ్రెస్‌పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదని ధ్వజమెత్తారు. మొదటిగా నిర్ణయించిన వ్యయం కాకుండా రెండింతలు పెంచడానికి గల కారణాలు వివరించాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో శ్రీరాంసాగర్ వరద కాలువకు రూ. 480 కోట్లకు టెండర్లు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1480 కోట్లకు పెంచడానికి గల కారణాలు ప్రజల ముందుంచాలన్నారు.

రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో వేల కోట్లతో ప్రాజెక్టులు చేపట్టి తెలంగాణలో మాత్రం నామమాత్రపు నిధులు కేటాయిస్తే ఈ ప్రభుత్వం ఏరకంగా మేలు చేసినట్లు అవుతుందని ప్రశ్నించారు. ప్రాజెక్టుల పనుల్లో అవినీతి అక్రమాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయని దేవేందర్ గౌడ్ ఆరోపించారు.

## గోదావరి జలసాధన యాత్ర -8

# ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు

ప్రభుత్వం చేపడుతున్న సాగునీటి ప్రాజెక్టులకు వ్యతిరేకులం కాదని తెదేపా శాసనసభపక్ష ఉపనాయకుడు దేవేందర్‌గౌడ్ అన్నారు. గోదావరి జలసాధన పాదయాత్ర కరీంనగర్ జిల్లాలోని ఇల్లంతకుంట మండలంలోని నర్సక్కపేట, గాలిపెల్లి, తాళ్లపెల్లి, ముస్కానిపేట, ఇల్లంతకుంట, అనంతారం, తిప్పాపూర్, క్రాస్‌రోడ్డు మీదుగా పెద్ద లింగాపూర్ వరకు జరిగింది. ఈసందర్భంగా ఆయన ***"వై.ఎస్‌కు తెలంగాణ ప్రజలన్నా, తెలంగాణా ప్రాజెక్టులన్నా ఎంత మక్కువో నిధుల కేటాయింపులనుబట్టే అర్థమవుతోంది. తెరాస, కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడానికి సరిపోతోంది, ఏ ఒక్కరితోనో తెలంగాణ సాధన సాధ్యం కాదు యావత్తు తెలంగాణ సమాజం ఏకం కావాల్సిందే"*** అని అన్నారు.

**ప్రాణహిత, ఎల్లంపల్లి ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి నీటి వనరు కల్పించిన తర్వాతే మిగులు నీటిని తీసుకెళ్లాలి.**

ప్రాణహిత, ఎల్లంపల్లి ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి నీటి వనరు కల్పించిన తర్వాతే మిగులు నీటిని తీసుకెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. గోదావరి నదీ జలాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే ఈ పాదయాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట కడియం శ్రీహరి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి, వేణుగోపాలచారి, మోత్కుపల్లి నర్సింహులు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ శాసనసభ్యులు సుద్దాల దేవయ్య, ఎల్. రమణ, రావుల చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, హరీశ్వర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

***"తెలంగాణ భవిష్యత్తుపైనే ఇప్పుడు ఆందోళన అంతా, ప్రభుత్వం తెలంగాణపై పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల ప్రాజెక్టులపై చూపిన శ్రద్ధాసక్తులు తెలంగాణ ప్రాజెక్టులపై చూపడం లేదు. దుమ్ముగూడెం నుంచి ఐదు ఎత్తిపోతల ద్వారా టేల్‌పాండ్‌కు నీరు తీసుకుపోయి నాగార్జునసాగర్‌లో కలుపడానికి రూ. 10 వేల కోట్లు కేటాయించామని ప్రభుత్వం పేర్కొంటోంది. ఇదెక్కడి అన్యాయం, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు 5 ఎత్తిపోతల పథకాలు పెడితే 8 తెలంగాణ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ పక్కకు పెట్టి ప్రభుత్వం ప్రాంతాల పేరుతో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఇతర ప్రాంతాల ప్రాజెక్టులకు కోట్లు కేటాయిస్తే తెలంగాణా ప్రాజెక్టులకు తూట్లు పొడుస్తున్నారు"***

## గోదావరి జలసాధన యాత్ర -9

# సమన్యాయం కోసమే...

ఎన్నికల ముందు ప్రజలకు మాయమాటలు చెప్పి రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతోపాటు రైతురాజ్యం తీసుకువస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి తీరా అధికారంలోకి రాగానే ప్రజలను వంచిస్తున్నారని టిడిఎల్పి ఉపనాయకులు దేవేందర్‌గౌడ్ ఆరోపించారు. పాదయాత్రలోభాగంగా ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలను నయవంచన చేస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

> ఎన్నికల ముందు ప్రజలకు మాయమాటలు చెప్పి రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతోపాటు రైతురాజ్యం తీసుకువస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి తీరా అధికారంలోకి రాగానే ప్రజలను వంచిస్తున్నారు

తెలుగుదేశం పార్టీ అధికారపార్టీ ప్రతినిధి పెద్దిరెడ్డి మాట్లాడుతూ తమది రైతు ప్రభుత్వమని చెప్పిన వైఎస్ ప్రభుత్వం చెప్పిన వైఎస్ ప్రభుత్వం రైతులపట్ల నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర పోలిట్‌బ్యూరో సభ్యులు ఎల్.రమణ మాట్లాడుతూ చేతివృత్తుల వారిని మోసం చేస్తున్నారని ఈ ప్రభుత్వం హయాంలో వీరి బ్రతుకు దయనీయంగా మారిందని అన్నారు. ఉచిత విద్యుత్ ఉట్టి నినాదంగా మారిందని దామోదర్‌రెడ్డి విమర్శించారు. సీనియర్ నేత సీహెచ్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ గడచిన రెండేళ్లలో ఈ ప్రభుత్వం తెలంగాణా ప్రాంత ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే సానా మారుతి మాట్లాడుతూ ఈ రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల్లో జరుగుతున్న అవినీతిని ప్రజలకు వివరించారు.

ఎల్లంపల్లి నుండి ఎగువమానేరుకు నీరందించి ఈ ప్రాంత కరువు సమస్యను తీర్చాలని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో గంద్ర నళిని, వెంకటేశ్వరరావు, కటారి దేవేందర్‌రావు, మాతంగి నర్సయ్య, గోపు ఐలయ్యయాదవ్, కౌశిక్ హరి, సోమారపు సత్యనారాయణ, వడ్డెపల్లి శ్రీనివాసరెడ్డి, అచ్చయ్యగౌడ్, విద్యాసాగర్‌రెడ్డి, గోపాల్ యాదవ్, సాహితికుమారి, గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలసాధన యాత్ర -10

# ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు.. అవినీతికే!

"గోదావరి జలసాధన యాత్ర".. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకం కాదని, అందులో జరుగుతున్న అవినీతికే వ్యతిరేకమంటూ పాదయాత్ర సారథి దేవేందర్‌గౌడ్, ఇతర నేతలు స్పష్టం చేశారు. పాదయాత్ర పొడవున ప్రజలను కలుస్తూ, గోదావరి జలాలను పూర్తిగా సద్వినియోగపర్చి తెలంగాణను సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేస్తామని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితిలో కూడా తెలంగాణకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గోదావరి జల సాధన పాదయాత్ర రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఎల్లంపల్లి నుంచి ఎగువ మానేరు మీదుగా మాచారెడ్డి వరకు జిల్లాలో దేవేందర్ గౌడ్ నేతృత్వంలో 200 కి.మీ మేర 'దేశం' శ్రేణులు పదిరోజుల పాటు కాలినడకన పల్లెబాట పట్టారు. ప్రాణ హిత నదిని శ్రీపాదసాగర్ ప్రాజెక్టుతో అనుసంధానం చేసి చేవెళ్ల వరకు సాగునీటిని అందించాలనే ప్రధాన డిమాండ్‌తో చేపట్టిన ఈ పాదయాత్రకు ప్రజల్లో మంచి స్పందనే లభించింది. మిగులు జలాలను ఇక్కడ అవసరాలు తీర్చిన తర్వాతే కృష్ణానది ద్వారా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు తరలించాలనే డిమాండ్‌ను ఈ పాదయాత్ర ప్రభుత్వం ముందు ఉంచింది. యాత్ర పొడవునా జరిగిన సభల్లో టీడీపీ నేతలు తాము ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకం కాదని, అందులో జరుగుతున్న అవినీతిని మాత్రమే ప్రశ్నిస్తున్నామని పదేపదే పేర్కొంటూ ప్రజల్లో ఈ విషయంలో అవగాహన పెంచారు.

> **గోదావరి జలాలను పూర్తిగా సద్వినియోగపర్చి తెలంగాణను సస్యశ్యామలం చేయడానికే ప్రభుత్వంపై ఒత్తిడి తేస్తామని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితిలో కూడా తెలంగాణకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోం.**

### కాళ్లకు బొబ్బలు.. చారి కంటతడి..

కేంద్రమాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి కరీంనగర్ జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో మంగళవారం మధ్యాహ్నం కంటతడి పెట్టారు. కాళ్లు బొబ్బలెక్కి, కండరాలు వాచి తీవ్ర వ్యధకు గురవుతున్న ఆయన పీటపై నడుంవాల్చగా వైద్యబృందం పట్టీలు కట్టి చికిత్స చేసింది. ఆయన అంత తీవ్రంగా ఇబ్బంది పడటాన్ని అపుడే అక్కడికి వచ్చిన పాద యాత్ర సారథి దేవేందర్‌గౌడ్, కడియం, పెద్దిరెడ్డిలు చూసి చలించిపోయారు. వారు ఆయనను ఓదార్చే సమయంలో చారి కంటతడిపెట్టారు. తెలంగాణా ప్రజల కోసం తాను ఇదే నడకతో నిర్దేశిత గమ్యానికి చేరుకుంటానని మీడియాతో అన్నారు. కాస్త లావుగా ఉన్నా పాదయాత్రలో ఆయన అందరికంటే వేగంగా ముందు వరుసలో నడిచారు.

## గోదావరి జలసాధన యాత్ర - 11

# 'ఈ ప్రాంత ప్రయోజనాలను కాలరాస్తే సహించం'

"కోటి రతనాల వీణ నా తెలంగాణా" అని దాశరధి పలికినా, నేటి తెలంగాణా అన్నిటా దగా పడుతూ వస్తోంది. అభివృద్ధిలో నిధుల కేటాయింపులో, చివరికి నీటి ప్రాజెక్టులు చేపట్టడంలో తెలంగాణాకు అన్యాయమే జరుగుతూ ఉందని టిడిపి శాసనసభ ఉపనాయకులు, మాజీమంత్రి టి. దేవేందర్‌గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి జలాలతో తెలంగాణా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన తర్వాతనే, ఇతర ప్రాంతాలకు గోదావరి జలాలు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రాంత ప్రయోజనాలను కాలరాయాలని చూస్తున్న ముఖ్యమంత్రి పన్నాగంపై దేవేందర్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

> **ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా తాము అధికారంలోకి వస్తే తమ పరిపాలన ఉంటుందని వాగ్దానాలు చేసిన వైఎస్ అధికార దండం చేపట్టిన తర్వాత అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు.**

ఎన్నికల ముందు తెలంగాణా సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యత ఇచ్చి చేపడతామని, ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా తాము అధికారంలోకి వస్తే తమ పరిపాలన ఉంటుందని వాగ్దానాలు చేసిన వైఎస్ అధికార దండం చేపట్టిన తర్వాత అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని దేవేందర్‌గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. ***"ఇంకానా, ఇకపై చెల్లవు మీ కల్లబోల్లి మాటలు"*** అని వైఎస్‌పై దేవేందర్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాజీమంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రైతు ప్రభుత్వమని చెప్పుకున్న రాజశేఖరుని ప్రభుత్వం రైతుల వెన్నువిరుస్తోందన్నారు. గ్రామాల్లో విద్యుత్ సరఫరా సరిగా లేదని ఎద్దేవా చేశారు. మాజీమంత్రి మండవ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే జిల్లాలో 'అలిసాగర్, గుత్ప' ఎత్తిపోతల పథకాలను చాలావరకు పూర్తి చేశామని, ఈ ప్రభుత్వం ఒరగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి యూసుఫ్ అలీ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిందని, అదేవిధంగా మైనార్టీల సంక్షేమానికి కృషి చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, మాజీమంత్రి నేరెళ్ల ఆంజనేయులు, అరికెల నర్సారెడ్డి, గంగాధర్‌గౌడ్, అన్నపూర్ణమ్మ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

గోదావరి జలసాధన యాత్ర - 12

# మాది ప్రాంతీయవాదం కాదు

తెలంగాణా ప్రాంతానికి కూడా రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు ఇచ్చినట్లే ప్రాధాన్యతను ఇచ్చి అభివృద్ధి పరచాలని ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని టిడిపి శాసనసభ ఉపనాయకులు, మాజీమంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణా ప్రాంతానికి ముఖ్యమంత్రి ఉద్దేశపూర్వకంగా అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోవడం తమ నైజం కాదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వం అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకుంటే ప్రజలు తమను క్షమించరని చెప్పారు. మిగతా ప్రాంతాల అభివృద్ధితో పాటు తెలంగాణా ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయాలని తాము కోరితే, తమను ప్రాంతీయ వాదులుగా చిత్రీకరించటం తగదని దేవేందర్‌గౌడ్.. ముఖ్యమంత్రి వైఎస్‌కు హితవు పలికారు.

> **తెలుగువారందరి ప్రయోజనాలను కాపాడాలన్నదే తమ ఆకాంక్షని, అలాగని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తమ ప్రాంతానికి అన్యాయం చేయడాన్ని చూస్తూ ఊరుకోం.**

తెలుగువారందరి ప్రయోజనాలను కాపాడాలన్నదే తమ ఆకాంక్షని, అలాగని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తమ ప్రాంతానికి అన్యాయం చేయడాన్ని చూస్తూ ఊరుకోమని అన్నారు. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలతో పాటు తెలంగాణా ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరితే, తమను ప్రాంతీయవాదులగా చిత్రీకరించి, పెడ అర్థాలు తీస్తే, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని దేవేందర్‌గౌడ్ తెలిపారు.

తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి వేణుగోపాలచారి మాట్లాడుతూ ప్రాణహిత ద్వారా ఆదిలాబాద్ జిల్లాకు నీరివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శిం చారు. బోడ జనార్ధన్, హన్మంతరావు, రాథోడ్ రమేశ్, జి.నగేశ్‌లు మాట్లాడుతూ ప్రాణహిత నీటిని ఆదిలాబాద్ జిల్లాకు ఇవ్వాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎ. శ్రీదేవి, ఎమ్మెల్యే, తరిగెల నాగేశ్వరావు, పాల్వాయి రాజ్యలక్ష్మి, లోలం శ్యాంసుందర్, జి. నారాయణరావు, బుచ్చిలింగం, ముఖేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలసాధన యాత్ర -13

# ప్రాజెక్టు ఫైళ్లు
# స్పీకర్ ముందుంచాలి

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై చేపట్టిన పనుల ఫైళ్లను స్పీకర్ ముందుంచాలని టీడీపీ శాసనసభ ఉప నాయకులు, మాజీ మంత్రి టి. దేవేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాగునీటికి సంబంధించిన అంచనాలు, బడ్జెట్ కేటాయింపులు, పనుల ప్రగతి, గోదావరి జలాల్లో తెలంగాణకు వాటా కేటాయింపులు, ఒక్కో ప్రాజెక్టుపై ప్రభుత్వ వ్యయం, ప్రగతి తదితర అంశాలతో కూడిన సమగ్ర సమాచారంతో కూడిన ఫైళ్లను శాసనసభ స్పీకర్ ముందుంచాలని ఆయన కోరారు. సాగునీటి ప్రాజెక్టుల పనులను ప్రభుత్వం గోప్యంగా ఉంచకుండా చూడాలని దేవేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గోదావరి మిగులు జలాలతో ఇక్కడి ప్రజలు సాగునీరు, త్రాగునీరు అవసరాలు తీర్చిన తర్వాతనే ఇతర ప్రాంతాలకు నీటిని తరలించాలని ఆయన కోరారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో కిలోమీటరు కాలువ తవ్వకానికి 5కోట్లు చెల్లిస్తే ఈ ప్రభుత్వం 11కోట్ల రూపాయలు చెల్లిస్తోందని దేవేందర్‌గౌడ్ ఆరోపించారు.

> **టీడీపీ ప్రభుత్వ హయాంలో కిలోమీటరు కాలువ తవ్వకానికి 5కోట్లు చెల్లిస్తే ఈ ప్రభుత్వం 11కోట్ల రూపాయలు చెల్లిస్తోంది.**

మాజీ మంత్రి ముత్యంరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతోందని చెప్పి, ఎన్నికల్లో ఓట్లు దండుకున్న టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మంత్రి పదవులకు ఆశపడి ఈప్రాంత ప్రజల సమస్యలను విస్మరించిన స్వార్థపూరిత తీరును నిశితంగా విమర్శించారు. ఎంతో వెనుకబడ్డ మెదక్ జిల్లాకు సింగూరు జలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్యే బాబుమోహన్ మాట్లాడుతూ ఈప్రాంతం నుంచి ఎన్నికైన కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకులు ప్రజలను మోసం చేస్తూ ప్రజలకు అందుబాటులో లేకుండా ఈప్రాంతానికి తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇంకను ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి మాణిక్‌రెడ్డి, బట్టి జగపతి, మైనంపల్లి హన్మంతరావు, బక్కి వెంకటయ్య, మురళీయాదవ్, ఎ. లక్ష్మణ్ రెడ్డి, మదన్‌రెడ్డి, ఆర్. శ్రీనివాస్‌గౌడ్‌చ రాంచంద్రారెడ్డి, రవీందర్‌రెడ్డి, ఉడుత మల్లేశం, గుండప్ప, దుర్గయ్య, బెజ్జ లక్ష్మణ్, శాభారాణి, వి. రామాగౌడ్, ఎ.కె గంగాధర్‌రావు, సపాన్‌దేవ్, జితేందర్‌గౌడ్, జోగినాథ్, టి. రాజు, నంది వెంకటయ్య, జయ్‌పాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలసాధన యాత్ర - 14

# 'సర్కారుకు బుద్ధి చెబుతాం'

ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డివి రాక్షస విధానాలని తెదేపా నేత టి. దేవేందర్‌గౌడ్ ధ్వజమెత్తారు. ***"తెలంగాణా ప్రాంత భవిష్యత్తు తరాలకు అన్యాయం జరగకుండా.. గోదావరి జలాల తరలింపును అడ్డుకోవాలి. తెలంగాణ పేరుతో గద్దెనెక్కిన తెరాస నేతలు కాంగ్రెస్ వైఖరిని తప్పు పట్టకపోవడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం"*** అని అన్నారు. తెదేపా తెలంగాణ నేతలు నిర్వహిస్తున్న గోదావరి జలసాధన పాదయాత్ర ఆదివారం మెదక్‌జిల్లా సిద్ధిపేటకు చేరింది. ఇక్కడ రెండు బహిరంగ సభల్లో దేవేందర్‌గౌడ్ మాట్లాడారు. ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. దీనిపై ప్రజలను చైతన్యపరిచి సర్కారుకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సభలో తెదేపా నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆంధ్రప్రాంత నేతగా తాను దేవేందర్‌గౌడ్ పాదయాత్రకు పూర్తి మద్దతు ఇస్తున్నానని ప్రకటించారు. పార్టీలో ప్రాంతాల వారీ విభేదాలు లేవన్నారు. అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి కావాలన్నదే తెదేపా ఆశయమని పేర్కొన్నారు. చంద్రబాబు మద్దతుతోనే పాదయాత్ర సాగుతోందని స్పష్టం చేశారు.

**తెలంగాణా ప్రాంత భవిష్యత్తు తరాలకు అన్యాయం జరగకుండా.. గోదావరి జలాల తరలింపును అడ్డుకోవాలి. తెలంగాణ పేరుతో గద్దెనెక్కిన తెరాస నేతలు కాంగ్రెస్ వైఖరిని తప్పు పట్టకపోవడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం.**

## నల్లగైండు: దేవేందర్ మాతృమూర్తి

పదహారు రోజులుగా పాదయాత్రలో ఉన్న దేవేందర్‌గౌడ్‌ను చూడటానికి ఆయన తల్లి సత్తమ్మ (86) ఆదివారం సిద్ధిపేట వచ్చారు. దేవేందర్ కుమారులు విజయ్, వినయ్, వీరేందర్‌లతో కలిసి ఆమె హైదరాబాద్ నుంచి వచ్చి.. సిద్ధిపేట శివారులో బసచేసిన కుమారుడిని కలిశారు. ఆప్యాయంగా పలకరించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, కలిసి భోజనం చేశారు. తర్వాత తల్లిని స్వయంగా వాహనం దగ్గరకు తీసుకెళ్లి వీడ్కోలు పలికారు. ఈ సమయంలో సత్తెమ్మ విలేకరులతో మాట్లాడతూ.. **"నాకొడుకు నల్లగైండు. బక్కగైండు. అందర్ని మంచిగా చూసుకుంటడు"** అని వ్యాఖ్యానించారు.

గోదావరి జలసాధన యాత్ర -15

# సమగ్ర జలవిధానంపై
# చిత్తశుద్ధిలేని ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశంలో సమగ్ర జలవిధానం ప్రకటిస్తామని నెలలు గడిచినా నేటికి ఉలుకూ,పలుకూ లేదని టిడిపి గోదావరి జలసాధన పాదయాత్రకు నాయకత్వం వహించిన టిడిపి శాసనసభా పక్ష ఉపనేత టి. దేవేందర్‌గౌడ్ విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షంగా తాము పాదయాత్ర చేపడితే కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతున్నదన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశంలో సమగ్ర జలవిధానం ప్రకటిస్తామని నెలలు గడిచినా నేటికి ఉలుకూ, పలుకూ లేదు. ప్రధాన ప్రతిపక్షంగా తాము పాదయాత్ర చేపడితే కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతున్నదన్నారు.**

కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలుగుదేశ ప్రభుత్వ ఆదాయంలో దేవాదుల ఎత్తిపోతల పథకం 50 టీఎంసీలతో చేపట్టితే, ఈ ప్రభుత్వం దానిని 12 టీఎంసీలకు కుదించి పనులు నత్తనడకన సాగిస్తోందని విమర్శించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు రాజశేఖర్‌రెడ్డి ఎన్నో మాయమాటలు చెప్పి, అమలు జరగని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన మాటలు నీటిమూటలుగా తయారయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రేవూరి ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎంపీలు సురేశ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వేం నరేందర్‌రెడ్డి ఎమ్మెల్యే, సమ్మారావు జడ్‌పి. ఛైర్మన్, బస్వారెడ్డి, మండల శ్రీరాంలు, ఎన్.సుధాకర్‌రావు, దాల్మేటి సాంబయ్య, సుధారాణి, అల్లం బాల్‌రెడ్డి, సీతక్క ప్రేమలతారెడ్డి, గట్టు ప్రసాద్‌బాబు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

*తాము ఆషామాషిగానో, ఎన్నికల కోసమో పాదయాత్ర చేయటం లేదని.. 8 జిల్లాల ప్రజల భవిష్యత్తు కోసం చేస్తున్నామని దేవేందర్ గౌడ్ పేర్కొన్నారు. పోతిరెడ్డిపాడు మంజూరు 24 రోజుల్లో జరిగిపోయిందని, అదే తెలంగాణ ప్రాజెక్టులకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజలు మనుషులు కారా? అని ప్రశ్నించారు. ప్రణాళికబద్ధంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం ఒక్క పంట కూడా రాని ప్రాంతాలకు, తాగునీటికి కటకటలాడే ప్రాంతాలకు ప్రాధ్యాన్యత ఇవ్వకుండా చిత్తం వచ్చినట్లు వ్యవహరిస్తున్నదని.. దీనిని చూస్తూ ఊరుకోబోమని దేవేందర్ గౌడ్ ఆవేశంగా మాట్లాడారు.*

## గోదావరి జలసాధన యాత్ర -16

# తెలంగాణా సాగునీటి ప్రాజెక్టులపై పోరు... బతుకు పోరు

చైతన్యానికి, ఆలోచనాసరళి, మేధా సంపత్తికి నెలవైన తెలంగాణాపై ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో చేస్తున్న 'జలయజ్ఞం'లో తెలంగాణా జనానికి జరుగుతున్న అన్యాయం చూడలేక జలసాధన పేరిట పాదయాత్ర చేపట్టామని టిడిపి శాసనసభ ఉపనాయకులు టి.దేవేందర్‌గౌడ్ స్పష్టం చేశారు. దేవేందర్‌గౌడ్ సారథ్యంలో ప్రారంభమై కొనసాగిన పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. నిత్యం దగా పడుతున్న తెలంగాణా ప్రజల బ్రతుకులు పదిలంగా ఉండాలంటూ సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే తప్ప తెలంగాణా జనం బతుకులు తెల్లారే పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ప్రాజెక్టులపై చూపుతున్న వివక్షను సహించలేక టిడిపి శాసనసభ ఉపనాయకులు టి.దేవేందర్‌గౌడ్ తెలంగాణా ప్రజల పక్షాన తన గళం విప్పి తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాలను బహిర్గతం చేశారు.

> **తెలంగాణా ప్రాంతం సస్యశ్యామలం కావాలంటే సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు పూర్తయితే తప్ప బీడుబారిన భూములు పసిడి పంటలతో పచ్చగా విలసిల్లేది. అందుకేతాము కొనసాగిస్తున్న పోరు బతుకు పోరు.**

తెలంగాణా జనం బతుకంతా పోరు బతుకే. ఏదీ అయాచితంగా వారికి చెందలేదు. పోరాటాల ద్వారానే ఇవైనా సమకూరాయి. తెలంగాణా ప్రాంతం సస్యశ్యామలం కావాలంటే సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు పూర్తయితే తప్ప బీడుబారిన భూములు పసిడి పంటలతో పచ్చగా విలసిల్లేది. అందుకేతాము కొనసాగిస్తున్న పోరు బతుకు పోరు అని టిడిపి శాసనసభ ఉపనాయకులు, మాజీ హెూంమంత్రి టి. దేవేందర్‌గౌడ్ స్పష్టం చేశారు. చేనేత కార్మికుల ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు, చేతివృత్తులపై ఆధారపడ్డ ప్రజలు, దళితులు,గిరిజనులు, నిరాశ, నిస్పృహలతో ఉన్న మైనార్టీలు, కరువుతో వలసలు, ఇది తెలంగాణా బ్రతుకుచిత్రం. అందుకే తమ ప్రాంత ప్రజల బతుకుల బాగు చేయడానికే ఈ పోరును బ్రతుకు పోరుగా చేపట్టినట్టు దేవేందర్‌గౌడ్ వివరించారు.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణా ప్రాజెక్టులపట్ల చిత్తశుద్ధితో వ్యవహరించింది. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడానికే.

తెలంగాణా జిల్లాలను అభివృద్ధి చేయడానికి గోదావరి జలాలను సద్వినియోగంచేసుకోవడానికి గోదావరినీటి వినియోగ ఆథారిటీని ఏర్పాటు చేసింది. అన్ని ప్రాంతాలకు సమానన్యాయం చేసే ప్రయత్నం చేసిందని దేవేందర్‌గౌడ్ వివరించారు. మాజీమంత్రి నర్సింహులు మాట్లాడుతూ నల్గొండ జిల్లాకు దేవాదుల, ప్రాణహిత నీరు తేవాలని, కరువుతో అల్లాడుతున్న ఆలేరుకు ఎట్టి పరిస్థితుల్లోనైనా గోదావరి నీరు తీసుకురావాలని కోరారు.

కాంగ్రెస్ అధికారంలో ఉండగా ఈ ప్రాంతానికి నీరు రాకున్నా, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ప్రాంత సమస్యలను తీరుస్తామని అన్నారు. మాజీమంత్రి సంకినేని వెంటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీరాంసాగర్ స్టేజ్-2 కు ఈనాడు నీళ్లే లేవు. ఈ స్టేజ్-2కు నీరు కావాలంటే ప్రాణహిత, దేవాదుల నీరు తెస్తే తప్ప ఇతర మార్గం లేదని అన్నారు. భవనగిరి ఎమ్మెల్యే ఉమా మాధవరెడ్డ మాట్లాడుతూ భవనగిరి ప్రాంతానికి తాగునీరు, సాగునీరు కావాలంటే గోదావరి నీరే శరణ్యమని, ప్రానహిత నీటితో షామీరుపేట రిజర్వాయర్ నిండితే భవనగరికి నీరందించ వచ్చునన్నారు. మాజీ ఎంపీ సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టులు చేపట్టింది కాని పూర్తి చేసింది మాత్రం ఏదీ లేదు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్.ఎల్.బి.సి పూర్తి చేసిందని, ఆ ఘనత టిడిపికే దక్కుతుందని అన్నారు.

**సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం దిగిరాకపోతే, ఈ ప్రాంతాల నేతలతో కలిసి రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని దేవేందర్‌గౌడ్ తెలిపారు. తెలంగాణా ప్రాంత రైతుల భూములకు నీరుఇచ్చిన తర్వాతనే గోదావరి నీటిని ఇతర ప్రాంతాలకు తరలించాలి.**

## సమగ్ర జలవిధాన రూపకల్పన

ప్రాంతీయ అసమానతలను తొలగించి సమగ్ర జల విధానాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని టిడిపి రాష్ట్ర నాయకులు, టిడిపి శాసనసభ ఉపనాయకులు టి. దేవేందర్‌గౌడ్ చెప్పారు. టిడిపి ప్రయోజనాల కోసం కాకుండా తెలంగాణా ప్రాంతానికి నీరందించాలనే సదుద్దేశంతోనే 'గోదావరి జల సాధన యాత్ర' చేపట్టినట్లు ఆయన తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం దిగిరాకపోతే, ఈ ప్రాంతాల నేతలతో కలిసి రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని దేవేందర్‌గౌడ్ తెలిపారు. తెలంగాణా ప్రాంత రైతుల భూములకు నీరుఇచ్చిన తర్వాతనే గోదావరి నీటిని ఇతర ప్రాంతాలకు తరలించాలని ఆయన అన్నారు. ప్రాంతీయ విభేదాలు లేకుండా నిధులు కేటాయించాలని తాము ఏ ప్రాంతానికి, పార్టీకి, ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదన్నారు.

## గోదావరి జలసాధన యాత్ర - 17

# జలయజ్ఞం పేరుతో దగా

జలయజ్ఞం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను దగా చేస్తోందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు టి. దేవేందర్‌గౌడ్ అన్నారు. గోదావరి జలసాధన పాదయాత్ర సందర్భంగా నల్గొండ జిల్లాలోని ఆలేరులో ప్రవేశించింది. జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ తాము ఓట్ల కోసం పాదయాత్రలు చేపట్ట లేదని, ఎడారిగా మారుతున్న తెలంగాణకు సాగు నీటినందించాలని చేపట్టామన్నారు. గోదావరి జలాలను తెలంగాణకు ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తే ప్రాణాలు అర్పించైనా అడ్డుకొంటామని తెలిపారు. ప్రభుత్వం తెలంగాణ ప్రాంత ప్రాజెక్టులకు ఎంత ఖర్చు పెడుతుందో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ 20 నెలల పాలనలో బి.సి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వివక్షచూపుతోందని విమర్శించారు. ప్రభుత్వం సమగ్ర జల విధానాన్ని అనుసరించడం లేదని, ఇది వై.ఎస్ జల విధానంగా ఉందని వ్యాఖ్యానించారు. లిఫ్ట్‌ల నిర్వహణ బాధ్యతలను రైతులకు అప్పగించాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం దారుణమన్నారు. ఎక్కడ కూడా రైతులకు 9 గంటలు కరెంటు ఇవ్వటం లేదని పాదయాత్రలో తమ దృష్టికి వచ్చిందన్నారు.

### బడ్జెట్‌లోనూ భరోసా లేదు..

## ఈ ప్రాంత ప్రజలు ఏం పాపం చేశారు?

బడ్జెట్‌లోనూ తెలంగాణ సేద్యపు నీటి రంగానికి ప్రాధాన్యమిచ్చే భరోసా కనపడడం లేదని దేవేందర్‌గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. దుమ్ము గూడెం-నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్‌కు రూ. 10 వేల కోట్లు ఇస్తున్నట్లుగా తమ పాదయాత్రల నేపథ్యంలో ప్రభుత్వం వెలువరించిన బ్రోచరులో ప్రస్తావించారని, అదే తెలంగాణాకు లబ్ధి చేకూర్చే అంశాలకు చోటు ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజలు ఏం పాపం చేశారని నిలదీశారు. ప్రభుత్వం చెబుతున్నదాని ప్రకారం చూసినా దేవాదుల ప్రాజెక్టు ద్వారా 12 టీఎంసీలు, ఎల్లంపల్లి ద్వారా 60 టీఎంసీలు మాత్రమే ఈ ప్రాంతానికి వస్తాయని, ఈ లెక్కలను చూస్తే నిరాశే కలుగుతుందని అన్నారు. ఓ వైపు బాబ్లీ ప్రాజెక్టు పుణ్యమా అని ఎస్ఆర్ఎస్‌పిలోకి నీటి ప్రవాహం దారుణంగా పడిపోయే ప్రమాదం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.

## గోదావరి జలసాధన యాత్ర -18

# గోదావరి జలాలే శరణ్యం

పెరిగిపోతున్న జనాభాకు అనుగుణంగా సాగునీటి, త్రాగునీటి అవసరాలు తీరాలంటే గోదావరి జలాలే తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని , రాష్ట్రంలో అతితక్కువ నీటి వనరులున్న జిల్లా రంగారెడ్డి జిల్లా. కనుక ప్రాణహిత నీటిని షామీర్‌పేట్ మీదుగా చేవేళ్ల, అటు ఇబ్రహీంపట్నం వరకు తీసుకెళ్లాలని దేవేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. డిప్యూటీ స్పీకర్, పరిగి ఎమ్మెల్యే హరీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, నిత్యం కరువుతో బాధపడుతున్న రంగారెడ్డి జిల్లా ప్రజానీకానికి గోదావరి నీటిని అందించి, రైతులకు కరెంటు సరఫరా మెరుగుపర్చాలని, పంటలకు గిట్టుబాటు ధరను కల్పించాలని ఆయన కోరారు. డా. పి.మహేందర్‌రెడ్డి, ఎం. కిషన్ రెడ్డి, నర్రా రవికుమార్‌లు మాట్లాడుతూ, వెనుకబడ్డ రంగారెడ్డి జిల్లా ప్రాంతానికి గోదావరి జలాలను తరిలించినప్పుడే తగిన న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోఎం. సుధీర్‌రెడ్డిచ, స్వామియాదవ్, బండారి శ్రీను, ఎదగని కృష్ణమూర్తి, బి. దేవేందర్ గేడ్, జిల్లె కృష్ణారెడ్డి, సిహెచ్, ప్రభాకర్ గౌడ్, హన్మతంరావు, ఎం. శాగాలింగం, సామా భూపాల్‌రెడ్డి, సంజీవ రావు, సుభాష్‌యాదవ్, బి. రాంచందర్ గౌడ్, కొత్త రామారావు, యాదవరెడ్డి, రాములు యాదవ్,వంశరాజ్, మల్లేశ్, శ్రవణ్‌కుమార్, బి. లింగం గౌడ్, కనకచారి, సిహెచ్. వెంకటేశ్ ముదిరాజ్, రజితరత్నం, యస్.గిరి, యన్. ప్రభాకర్ గౌడ్, సురేశ్, యం. రాంరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, రఘుమారెడ్డి తదితరులు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

> **రాష్ట్రంలో అతితక్కువ నీటి వనరులున్న జిల్లా రంగారెడ్డి జిల్లా. కనుక ప్రాణహిత నీటిని షామీర్‌పేట్ మీదుగా చేవేళ్ల, అటు ఇబ్రహీంపట్నం వరకు తీసుకెళ్లాలి.**

> ***"బాధ్యత కలిగిన ప్రతిపక్షం ఒక ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజాచైతన్యం ద్వారా చాటిచెప్పడానికి ప్రజా ఉద్యమం పాదయాత్రల రూపంలో చేపట్టాం. రాజకీయ లబ్ధి కోసం ఈ పాదయాత్ర చేపట్టలేదు. ప్రాంతాల వారీగా జరుగుతున్న వివక్షపై ప్రజల్లో వెళ్లాలని నిర్ణయించుకొని అలా చేస్తున్నాం. దీనికి ప్రభుత్వం రాద్ధాంతం చేస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు కించపరిచే విధంగా మాట్లాడతున్నారు. మా వెంటపడి అవాకులు చవాకులు విసురుతున్నారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రాణహిత-చేవేళ్ల లింక్ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి మాట్లాడండి. ప్రజలను తప్పుదారిపట్టించే ప్రచారం కూడదు".***

# ప్రాంతీయ అసమానతలకు ప్రభుత్వం ఆజ్యం



**ఆర్థికవ్యవస్థకు నాడీమండలం వంటి విద్యుత్‌పై పెట్టుబడులు పెట్టాం. ఇప్పటి ప్రభుత్వం కేవలం సాగునీటి రంగాన్నే ప్రాధాన్యతగా తీసుకుంది. అయితే అన్ని ప్రాంతాలను సమానంగా చూడటం లేదు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఇష్టానుసారం ప్రాజెక్టులను చేపట్టింది. తెలంగాణలో ప్రాజెక్టులను సర్వేలతో సరిపుచ్చుతూ ఇతర ప్రాజెక్టుల నిర్మాణాన్ని మాత్రం త్వరితగతిన చేపడుతోంది. అందుకే మా పోరాటం.**

కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రధానంగా ముఖ్య మంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రంలో ప్రాంతాల వారీగా అసమానతలు సృష్టించి ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొడు తోందని, నదీ జలాల వినియోగంలో తెలంగాణకు తీరని ద్రోహం చేస్తోందని, ఫలితంగానే తమ పార్టీ నేతృత్వంలో ప్రాంతాల వారీగా పరిమితుల మేరకు ఆందోళనలు, ఉద్యమాలు చేయవలసి వస్తుందని తెలుగుదేశం పార్టీ శాసనసభ పక్ష ఉపనేత టి. దేవేందర్‌గౌడ్ చెప్పారు. ఈ సందర్భంగా దేవేందర్‌గౌడ్ జిల్లాలోని చొప్పదండిలో జరిగిన మీడియా సమావేశంలో పలు ప్రశ్నలకు జవాలిచ్చారు.

- **తొమ్మిదేళ్లు అధికారం అనుభవిం చిన మీరు తెలంగాణలో ప్రాజెక్టులపై ఎందుకు నిర్లక్ష్యం చేశారు? మీరు డిమాండ్ చేస్తున్న ప్రాణహితను ఎందుకు చేపట్టలేకపోయారు?**
- మా పార్టీ అధికారంలో ఉన్న క్రమంలో ప్రాధాన్యతలు వేరు. ఇప్పటి ప్రభుత్వ ప్రాధాన్యతలు వేరు. మా ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమదృష్టితో చూసింది. మానవవనరుల వృద్ధికి తోడ్పాటు అందించింది. విద్య, వైద్యం, విద్యుత్, రోడ్లు, మైనర్, మేజర్ ఇరిగేషన్, గృహ నిర్మాణం, సంక్షేమం వంటి కార్యక్రమాలు ప్రాధాన్యతా క్రమంలో తీసుకున్నాం. ప్రధానంగా సంక్షోభంలో ఉన్న విద్యుత్ రంగంపై రూ. 20వేల కోట్లు వెచ్చించి సంక్షోభంలో నుండి బయటపడేశాం. దీని ఫలితంగానే ఈ రోజు రైతులు ఉచిత విద్యుత్ తీసుకోగలుగుతున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాం. ఆర్థిక వ్యవస్థకు నాడీమండలంవంటి విద్యుత్‌పై పెట్టుబడులు పెట్టాం. ఇప్పటి ప్రభుత్వం కేవలం సాగునీటి రంగాన్నే ప్రాధాన్యతగా తీసుకుంది. అన్ని ప్రాంతాలను

సమానంగా చూడటం లేదు. వెనుక బడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఇష్టానుసారం ప్రాజెక్టులను చేపట్టింది. తెలంగాణలో ప్రాజెక్టులను సర్వేలతో సరిపుచ్చుతూ ఇతర ప్రాజెక్టుల నిర్మాణాన్ని మాత్రం త్వరితగితిన చేపడు తోంది. అందుకే మా పోరాటం.

- **టిడిపి ప్రభుత్వ హయాంలో మీరు తెలంగాణ ప్రాజెక్టుల గురించి ఎందుకు ప్రస్తావించలేదు?**
- మా ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టుల గురించి అంతర్గ తంగా పోరాడాం. వెనుకబాటు గురించి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాం. దీని ఫలితంగానే వరదకాలువ పనులు శ్రీరాంసాగర్ నుండి కరీంనగర్ జిల్లా సరిహద్దుల వరకు జరిగాయి. దేవాదుల ప్రాజెక్టు పనులు వేగిరంగా జరిగాయి. ఎస్సారెస్పీ స్టేజ్-2 పనులు పూర్తికావచ్చాయి. అంతేకాక చంద్రబాబునాయుడు గోదావరి జలాలను తెలంగాణ ప్రాంతానికి విని యోగించడానికి గోదావరి అథారిటీని ఏర్పాటు చేశారు. ఒత్తిడి లేదనేది అబద్ధం.
- **ప్రాణహిత లింక్ ప్రాజెక్టుపై మీ ప్రభుత్వ హయాంలో ఎందుకు ఆలోచించ లేదు? ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎందుకు తప్పుపడుతున్నారు?**
- ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ అనే సంస్థకు చెందిన నిపుణులు ఈ ఆలోచనకు అఖిలపక్ష సమావేశంలో రూపకల్పన చేసింది. దీనిపై మా పార్టీ తరపున ఒక పుస్తకం ముద్రించాం. శాసనసభలో చర్చకు తీసుకువచ్చాం. స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి పంపించాం. ప్రభుత్వం అంగీ కరించింది. సంతోషం. అయితే నిధులు కేటాయించలేదు. ఇతర ప్రాంతాలలో ప్రాజెక్టులకు అనుమతులు ఉన్నా లేకున్నా.. సర్వేలు జరిగినా జరగ కున్నా ఇపిసి పద్ధతుల్లో నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రాణహిత లింక్ ప్రాజెక్టును సర్వేలు, ఇన్వెస్టిగేషన్ పేరుతో నాన్చుతున్నారు. అన్ని తెలంగాణ ప్రాజె క్టులను ఇదే విధంగా జాప్యం చేసున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు పద వులకు నోర్లు మూసుకుని పాదయాత్రలను విమ ర్శిస్తున్నారు. ప్రభుత్వంపై వత్తిడి తీసుకు రండి, కనీసం అంతర్గతం గానైనా చర్చి చండి. తెలంగాణ ప్రాజెక్టు లకు జరుగు తున్న అన్యాయాన్ని నిరసించడండి. అన్యాయాన్ని అన్యాయమని చెప్పండి.
- **మీ ప్రభుత్వ హయాంలో తెలం గాణకు అన్యాయం జరిగింది అంటున్నారు. అప్పుడు మీరేం చేశారు?**
- మా ప్రభుత్వహయాంలో తెలం గాణకు అన్యాయం జరిగినట్లు నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటాను. ఇతర ప్రాంతాలతో పోల్చి తెలంగాణకు ఒక్క రూపాయి తక్కువైతే చెప్పండి. తెలంగాణ ప్రాజెక్టులకే 3500 కోట్లు వ్యయం చేశాం. ఇతర ప్రాంతాలకు అంతకన్నా తక్కువగానే వ్యయం చేశాం.

**● మీ పాదయాత్రకు స్పందన ఎలా ఉంది? రాజకీయం చేయడానికే పాద యాత్రలు చేపడుతున్నారా? పార్టీలో పాద యాత్రలపై స్పందన ఎలా ఉంది?**

● పాదయాత్రలకు అనూహ్యస్పం దన ఉంది. పాదయాత్రలో జనం వెనుక బాటుపై, ప్రాజెక్టుల నిర్లక్ష్యంపై గోడు వెళ్ల బోసుకుంటున్నారు. అన్యాయాన్ని ఎదురిస్తున్న మాకు మద్ధతు చెబు తున్నారు. ఊహించని స్పందన ఉంది. వైఎస్ కేవలం తన ప్రయోజ నాల కోసం, ఎన్నికల్లో గెలవడం కోసం పాదయాత్ర చేశారు. మేం కేవలం తెలంగాణ ప్రాజెక్టులపై జరుగుతున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పాదయాత్రలు చేస్తున్నాం. ఇది రాజకీయ ప్రయో జనాల కోసం కానే కాదు. కేవలం ప్రజా ప్రయోజనాల కోసమే చేస్తు న్నాం. పార్టీలో ఎటువంటి అభ్యంత రాలు లేవు. అందరం కలిసికట్టుగా యాత్రలు చేస్తున్నాం. చంద్రబాబు నాయుడు ఆమోదంతోనే యాత్రలు చేస్తున్నాం. పాద యాత్రలకు భయపడి ఆపోహలు సృష్టిం చడానికి ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ప్రజలను చైతన్య వంతం చేయడానికి పాదయాత్రలు ఉపయోగపడుతాయి.

**● తెలంగాణ జలదోపిడి జరుగు తుందని ఆరోపిస్తున్నారు ఎలా?**

● ముఖ్యమంత్రి వైఎస్ ఒక రాష్ట్ర ముఖ్య మంత్రిగా కాకుండా కేవలం ఒక జిల్లాకు ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తు న్నారు. తెలంగాణ ప్రజల పొట్టకొట్టి జలదో పిడికి జివోలు తీస్తున్నాడు. పథకం ప్రకారం 200 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణలో కలుపడానికి కుట్ర చేస్తున్నాడు. దీన్ని వ్యతిరేకిస్తున్నాం.

**● తెలంగాణలో పట్టు సాధించడానికే పాద యాత్రలు చేస్తున్నారని అంటున్నారు?**

● పాదయాత్రలు చేసేది తెలంగాణ ప్రజల కోసం. తెలంగాన కాంగ్రెస్ ఎమ్మె ల్యేలు పదవుల కోసం మాట్లాడటం లేదు. టీఆర్ఎస్ అంతర్గత కుమ్ములాటలతో ఉంది. ఇక నన్ను ఎవరూ ఏమీ చేయలేరని అహంతో వైఎస్ ఉన్నాడు. తెలంగాణకు అన్యా యం చేయాలని చూస్తున్నాడు. ఏది చేసిన అడిగేవారు లేరనే విధంగా వైఎస్ ఉన్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ బిడ్డగా బాధ్యతకలిగిన నేతగా భవిష్యత్తు తరాలకు అన్యాయం జరగకుండా ఉండేందుకు ఈ పోరాటం చేస్తున్నాను.

**● వరదకాలువకు కేంద్రం రూ. 320 కోట్లు కేటాయించింది. పనులు జరుగుతు న్నాయి కదా ఇంకా ఆందోళన ఎందుకు ?**

● ఎఐబిపి కింద రూ. 320 కోట్లు వచ్చా యి. అది రుణం మాత్రమే. గ్రాంటు కాదు. మా ప్రభుత్వ హయాంలో ఎఐబిపి కింద కోట్లాది రూపాయలు తీసు కొచ్చాం. ఎస్ఆర్ఎస్పి స్టేజి-2 పనులు చేశాం. జాతీయ ప్రాజెక్టు కింద ప్రాజ ెక్టులు కావని మేం చెప్పాం. తెలంగాణ ప్రాజెక్టులను రాష్ట్ర నిధులతోనే పూర్తి చేయాలి. వెంటనే కేటాయింపులు జరపాలి.

# 'చుక్క నీటినీ మళ్లించనివ్వం'

**విజయవంతమైన పాదయాత్ర- నిజాం కాలేజీలో బహిరంగ సభ**

"మా గొంతులో ప్రాణాలుండగా గోదావరి జలాల నుంచి ఒక్క చుక్క కూడా మళ్లించలేరు. ముందు స్థానిక అవసరాలు తీరాలి. సముచితమైన కోరికలను ప్రభుత్వం ముందుంచాం. అయినా ముఖ్యమంత్రి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే.. ఏ తెలుగుదేశం కార్యకర్తా చూస్తూ ఊరుకోడు. మంచిపని చేయండి చరిత్రలో నిలిచిపోతారు. కాదంటే చరిత్రహీనులవుతారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఇప్పటికైనా గుర్తించాలి. అందుకే మేం పాదయాత్ర జరిపాం అంతేగానీ.. పనీలేకో.. పొద్దుపోకో కాదు" అంటూ తెదేపా పోలిట్‌బ్యూరో సభ్యుడు దేవేందర్‌గౌడ్ నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని నిజాం కళాశాల మైదానంలో జరిగిన గోదావరి జలసాధన పాదయాత్ర ముగింపు సభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ ఇష్టానుసారంగా ప్రాంతాలమధ్య చిచ్చు పెడుతున్నారని విమర్శించారు.

**పాదయాత్రలో గ్రామాలకు వెళ్లినప్పుడు గొర్రెలు కాసుకుంటున్న వారు మా వెంట వచ్చి గోడు వెల్లబోసుకున్నారు. చేనేత, గీత వృత్తిదారులు కూడా ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుంటే ఎందుకు నిలదీయటం లేదంటూ మమ్మల్ని ప్రశ్నించారు.**

సొంత అజెండానే ప్రజా అజెండాగా ప్రచారం చేస్తున్నా కనీసం ప్రశ్నించే హక్కు, నిలదీసే ధైర్యం లేదా అనే ఆవేదనలతోనే ఈ పాదయాత్ర చేపట్టామని వివరించారు. "పాదయాత్రలో గ్రామాలకు వెళ్లినప్పుడు గొర్రెలు కాసుకుంటున్న వారు మా వెంట వచ్చి గోడు వెళ్లబోసుకున్నారు. చేనేత, గీత వృత్తిదారులు కూడా ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుంటే ఎందుకు నిలదీయటం లేదంటూ మమ్మల్ని ప్రశ్నించారు. తిండి పెట్టే స్థోమత లేక తన ఇద్దరు కుమారులను ఇతరుల వద్ద ఉంచానంటూ ఓ కుమ్మరి రోధించిన తీరుకు తమ కంట నీరు ఉబికి వచ్చింది. రామాయంపేటలో బిచ్చారెడ్డి కరెంటు బిల్లుకట్టలేక గుండెపోటుతో మృతిచెందాడని చెప్పారు. వంద రూపాయల అక్రమానికి పాల్పడితేనే జైల్లో పెట్టేచోట ముఖ్యమంత్రి రూ. 50 కోట్ల పనికి రూ. 100 కోట్లు ఇస్తున్నారు. మరి ఆయనను ఎక్కడ పెట్టాలి?" అంటూ అవేశంగా ప్రశ్నించారు. "తెలంగాణ ప్రాంతంలో 630 కి.మీ మేర గోదావరి జలాలు పారుతున్నాయి. అవి ఇక్కడ ఉపయోగపడకుండా

పోతున్నాయి. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వీటి సక్రమ వినియోగానికి సమగ్ర ప్రణాళిక రూపొందించారు. ఇప్పుడు దానికి అతీగతీ లేదు. 20 నెలలు దాటినా వైఎస్ చేయడం లేదు. ఇప్పుడేమో కేంద్ర నిధులు వచ్చాక చూస్తానని కొత్త నాటకమాడుతున్నారు. ప్రధాని ఎన్నిసార్లు రాష్ట్రానికి వచ్చినా 20 పైసలు కూడా ఇవ్వడం లేదు. అప్పట్లో వైఎస్ కూడా పాదయాత్ర చేశారు. కాని మా పాదయాత్ర అయనలాగా టెంట్లలో కూర్చుని విశ్రాంతి తీసుకుంటూ సాగలేదు. ఎక్కడా గంటకూడా సేదతీరకుండా ప్రయాణించి ప్రజల సమస్యలు తెలుసుకున్నాం" అని అన్నారు. ఇక తెరాస నేతలు భ్రష్టుపట్టిపోయి తెలంగాణ మనోభావాలను నడిరోడ్డుమీద తాకట్టుపెడుతున్నారని ఘాటుగా విమర్శించారు. ఏకపక్ష పోకడలతో, రాష్ట్రంలో నియంత పాలనను వైఎస్ కొనసాగిస్తున్నారని తెదేపా నేత కె. ఎర్రన్నాయుడు ధ్వజమెత్తారు. వేల కోట్ల ప్రజా ధనాన్ని ప్రభుత్వ పెద్దలు స్వాహా చేస్తున్నారని ఆరో పించారు. నాడు అధికారమే లక్ష్యంగా వైఎస్ పాదయాత్ర చేశారని మైసూరా రెడ్డి ఆరోపించారు. పైకి మాత్రం ప్రజల కష్టసుఖాల కోసమే తన పాదయాత్ర అని వైఎస్ చెబుతూ వచ్చారన్నారు.

**తెలంగాణ ప్రాంతంలో 630 కి.మీ మేర గోదావరి జలాలు పారుతున్నాయి. అవి ఇక్కడ ఉపయోగ పడకుండా పోతున్నాయి. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వీటి సక్రమ వినియోగానికి సమగ్ర ప్రణాళిక రూపొందించారు. ఇప్పుడు దానికి అతీగతీ లేదు.**

"కష్టసుఖాలు తెలిశాయో లేదోగానీ.. నేడు అధికారం చేపట్టి చంద్రబాబు పథకాలన్నింటికీ పేర్లు మాత్రం మార్చేస్తున్నారు అని విమర్శించారు. 9 ఏళ్ల కాలంలో తెదేపా ఏం చేసిందంటూ ప్రశ్నిస్తు న్నారు. తెలంగాణ పల్లెలు ఈ మాత్రం అభివృద్ధి చెందా యంటే మా 9 ఏళ్ల కృషే కారణం" అని మాజీ మంత్రి కడియంశ్రీహరి అన్నారు. ప్రాజెక్టులకు అడ్డుపడే తత్వం దేశం కార్యకర్తలది కాదని దేశం నేత తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వడానికి నాటి ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ చొరవ చూపితే సచివాలయం గేటు వద్ద అడ్డుపడుతున్న మూర్ఖులకు ఈ విషయం ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. ***'ముఖ్యమంత్రీ దమ్ముంటే కరెంట్ చార్జీలు తగ్గించు'*** అని నిలదీశారు. పురిటినొప్పులు వస్తున్నాయా ఓ మూడు నెల్లు ఆగు ఇందిరమ్మ రాజ్యం వస్తుంది అని అప్పట్లో పేర్కొన్న వైఎస్ ఇప్పుడు మహిళలకు ఏం చేశారు అని నాగం జనార్ధన్ రెడ్డి ప్రశ్నించారు. చేతిలో అల్లావుద్దీన్ అద్భుతదీపం ఉన్న ట్లుగా ముఖ్యమంత్రి ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్తిస్తున్నారని సీనియర్ నేత పెద్దిరెడ్డి విమర్శించారు. నాలుగు రోజుల్లో లక్ష ఇళ్లు అదనంగా నిర్మించామని చెప్పుకోవడంతో వైఎస్ ప్రభుత్వానికి ప్రపంచ రికార్డుల్లో స్థానం దక్కినట్లయిందని వేణుగోపాలాచారి ఎద్దేవా చేశారు. తమ పాదయాత్రను ముఖ్యమంత్రి విహార యాత్రలుగా అభివర్ణించడం ఎంతవరకు సబబని రంగారెడ్డి జిల్లా నేత హరీశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు.

తెలంగాణ ప్రాంతాల వారు ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే స్వేచ్ఛగా మాట్లాడు తున్నారని సీనియర్ నేత ఎం. నర్సింహులు అన్నారు. వైఎస్, కేసీఆర్‌లను ఆయన తోడేళ్లుగా అభివర్ణించారు. 23 నెలల కాలంలో ఒక్క జిల్లాలో ఒక్క ఎకరానికి సాగు నీరు ఇచ్చిన దాఖలాలు లేవని మాజీమంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.

## కాంట్రాక్టర్లపైనే ప్రేమ

***"ఈ ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై శ్రద్ధలేదు. కాంట్రాక్టర్లపై మాత్రం ఎక్కడలేని ప్రేమ. అవసరం లేని చోట్ల కూడా పనులు రూపొందించి వారికి స్తున్నారు"*** అంటూ తెదేపా నేతలు ధ్వజమెత్తారు. పోలవరం వద్ద రెండు కాలువలు తవ్వడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. గోదావరి జలాల సాధనకోసం తెదేపా నేతలు దేవేందర్‌గౌడ్, కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, వేణుగోపాలాచారి, సంకినేని వెంకటేశ్వరరావు, మోత్కుపల్లి నర్సింహులు తదితరులు చేసిన పాదయాత్ర ముగింపు సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో జరిగిన సభలో చంద్రబాబుతో సహా పలువురు నేతలు ప్రసంగించారు. యాత్రలో పాల్గొన్న నేతలను చంద్రబాబు పేరుపేరునా పిలిచి అభినందించారు. ఆలింగనం చేసుకున్నారు. శాలువా కప్పి సన్మానించారు. కాగా, దేవేందర్ ప్రభుత్వాన్ని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

*"ప్రాణహిత ప్రాజెక్టుపై.. వచ్చే ఏడాది బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం సమమానికి ఓ ప్రతిపాదన పెడతానని వైఎస్ అన్నారు. ఇందుకు ఎంత సమయం అవసరం? మిగతా ప్రాజెక్టుల మాదిరిగానే ప్రాణహితకు కూడా ఈపీసీ విధానం ఎందుకు అవలంభించరు? అంటే మీకు ఇష్టమైనచోట కాంట్రాక్టర్లతో లాలూచీ పడిన సందర్భాల్లో ఈపీసీ పెడతారా? మిగతా చోట్ల పెట్టరా? ప్రాజెక్టుల్లో అవినీతి లేకపోతే.. టెంటర్ల ఫైళ్లను లాకర్‌లో ఎందుకు భద్రంగా దాచారు. ఏ తప్పు చేయనప్పుడు భయం ఎందుకు? ఫైళ్లను బహిరంగపర్చండి?. ప్రజలే నిర్ణయిస్తారు. నాడు అధికారం కోసం పాదయాత్ర చేసిన కాంగ్రెస్ నేతలకు నేడు టీడీపీ పాదయాత్రను విమర్శించే నైతిక హక్కు లేదు. మీ యాత్ర పదవి కోసం. మా యాత్ర ప్రజల కోసం. టీడీపీ హయాంలో ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు స్పష్టంగా ఉండేవి. వైఎస్ వచ్చాక గ్రావిటీ ద్వారా నీళ్లిచ్చే ప్రాంతానికి ఎత్తిపోతల ద్వారా నీళ్లు ఇస్తామని నికర జలాలు వెళ్లే చోటికి వరద జలాలని.. ఇలా పూర్తి గందరగోళంగా మాట్లాడుతున్నారు. ప్రాంతాల మధ్య విద్వేషాలకు ఆజ్యం పోస్తున్నారు"* అని విమర్శించారు.



**గోదావరి తల్లి ఆశీస్సులు..** నదిలో పూజలు చేసి జలాలను శిరస్సుపై జల్లుకుంటున్న దేవేంద్రన్న, ఇతర నేతలు



**సంఘీభావం..** దేవేంద్రన్న పాదయాత్రలో పాల్గొన్న తెలుపుతున్న తెలంగాణ ప్రాంత ప్రముఖ నేతలు



**అభివాదాలు...** ప్రజల అభినందనలు స్వీకరిస్తూ, అభివాదాలు చేస్తూ సహచర నేతలతో, కార్యకర్తలతో ఉత్సాహంగా అడుగులు వేస్తున్న గోదావరి జల సాధన సారధి.



**చేయిచేయి కలిపి...** గోదావరి సాక్షిగా చేయిచేయి కలుపుదాం.. అన్యాయాలు సరిచేద్దామంటూ దేవేందర్ గౌడ్ పాదయాత్ర విజయానికి చేతులు కలిపిన తెలంగాణ ప్రాంత నేతలు



**కాపాడుకుందాం...** 'మన నీటిని మనమే కాపాడుకుందాం' అంటూ దారిపొడవునా ప్రజలను ఉత్తేజభరిత ప్రసంగాలు



**బిడ్డా.. నీ కష్టం ఫలించాలి...** దేవేందర్ గౌడ్ చేతుల్లో చెయ్యి వేసి అప్యాయంగా దీవిస్తున్న అవ్వ



**లక్ష్యసాధన దిశగా ...** తాను చేపట్టిన పాదయాత్ర లక్ష్యాన్ని ప్రజలకు వివరిస్తున్న దేవేందర్ గౌడ్




**జలాల లభ్యత...** అప్పర్ మానేరు ప్రాజెక్టు నీటి వివరాలను పరికిస్తున్న ఉద్యమ సారథి దేవేందర్‌గౌడ్



**ప్రాజెక్టుకు నీటి కష్టాలు** అగ్రనేతలు సి.హెచ్ రాజేశ్వరరావు, కడియం శ్రీహరి, పెద్దిరెడ్డిలతో కలిసి.. నీళ్లు లేక ఎండిపోయిన ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఉద్యమ సారథి దేవేందర్ గౌడ్



**వయస్సుతో నిమిత్తం లేని అభిమానం** నేను సైతం అంటూ పూలదండలు వేసి అభిమానం చాటుకున్న బాలలు



**అభిమానంతో...** మాజీ మంత్రి సుద్దాల దేవయ్య వెంటరాగా... అభిమానుల ఉత్సాహం మధ్య వడివడిగా అడుగులు



ఉద్యమ సారథికి అండదండ..

పాదయాత్రకు అండదండలు అందించడానికి వచ్చిన ప్రజలతో దేవేంద్రన్న, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, యూసుఫ్ అలీ తదితరులు



ఎల్లలు ఎరుగని అభిమానం

దేవేందర్ గౌడ్ పాదయాత్రలో అభిమానం చాటుకున్న ముస్లిం సోదరులు



అకుంఠిత దీక్షతో ... దేవేంద్రన్నతో కలిసి పాదయాత్ర చేస్తున్న తెలంగాణ ప్రాంత అగ్రనేతలు



ప్రజల మద్దతే ప్రేరణ... పాదయాత్రలో చిరునవ్వుతో ప్రజలకు అభివాదం చేస్తున్న దేవేందర్ గౌడ్



**తెలంగాణ ప్రజల బతుకు యాత్ర**

తన పాదయాత్ర ఆషామాషీది కాదని.. తెలంగాణ ప్రజల బతుకు యాత్రని చెబుతున్న దేవేందర్ గౌడ్ ఆవేశపూరిత ప్రసంగాన్ని శ్రద్ధగా ఆలకిస్తున్న ప్రజానీకం






**మతాలకతీతమైన మద్ధతు** చరిత్రాత్మకమైన పాదయాత్ర చేపట్టిన దేవేందర్‌గౌడ్‌కు ముస్లిం సోదరుల మద్దతు



**గోదావరి నీళ్లు పారితేనే గ్రామీణ వ్యవస్థ పునరుజ్జీవనం.. తెలంగాణ సంస్కృతికి వికాసం** పాదయాత్రలో గంగిరెద్దుల కోలాహలం



**రోడ్డు పక్క గుడారమే విశ్రాంతి భవనం** రాత్రివేళ విశ్రమించడానికి ఏర్పాటు చేసిన గుడారంలో వార్తా పత్రికలు చదువుతూ.. !









ప్రజల మధ్యనే దినచర్య

రాత్రి వేళల్లో విశ్రమించడానికి రోడ్డు పక్కన వేసిన తాత్కాలిక గుడారంలోనే దినచర్య ప్రారంభం.. యోగా సాధన, తేనీరు సేవనం, స్నానాదికాలు




**రైతుల సంతోషం**

గోదావరి జలాలతో బీడు వారిన తెలంగాణను సస్యశ్యామలం చేయడానికి ఉద్యమించిన దేవేందర్ గౌడ్‌కు ఎడ్లతో స్వాగతం పలికిన రైతులు. నాగలిని బహూకరించిన అభిమానం





**అలుపెరగని ప్రసంగం...** పాదయాత్ర పొడవునా.. ప్రజల్ని చైతన్యపరచడానికి అలుపెరగని అనర్గళ ప్రసంగాలు




**ప్రాంతాలకు అతీతమైన మద్ధతు** తెలంగాణకు గోదావరి జలాల్లో జరుగుతున్న అన్యాయం పట్ల ప్రాంతాలకతీతంగా లభించిన మద్ధతు. దేవేందర్ గౌడ్ పాదయాత్రలో పాలుపంచుకున్న ఆంధ్రప్రాంత నేత, కేంద్ర మాజీ మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు



**అందుకో హారతి...** దేవేంద్రన్నకు అడుగడునా ఆడపడుచుల విజయ హారతులు, ఆశీస్సులు



**విజయం మనదే...** బస్సు ప్రయాణీకులకు విజయచిహ్నాన్ని చూపిస్తూ అభివాదం చేస్తున్న దేవేందరన్న



గోదావరి జలాలు
పారితే తాండాల్లో పండగే...

బంజారా బాలికలతో ఉద్యమ సారథి.. అవధుల్లేని ఆనందంతో
నృత్యాలు చేస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు





**అంబురాన్ని తాకిన సంబురం...** పాదయాత్రలో గీత కార్మికుడికి విజయదరహాసం



**కృపాణధారి** పాదయాత్రలో సిక్కు సోదరులు బహూకరించిన కత్తితో ఉద్యమ రథ సారధి దేవేందర్ గౌడ్



**కులవృత్తులకు కష్టకాలం...** నేతన్న కష్టాలను, గొర్రెల కాపరి వెతలను అడిగి తెలుసుకుంటున్న దేవేంద్రన్న





**ఆత్మీయ స్వాగతం...** పాదయాత్ర ప్రవేశించిన ప్రతి గ్రామంలో దేవేంద్రన్నకు ఆడపడుచుల నుంచి లభించిన ఆధరాభిమానం



**వస్తే రానీ...** పాదయాత్రలో  పాదాలకు గాయాలైనా.. లెక్కచేయని ధీరత్వం



**అలుపెరగని ప్రసంగం...** పాదయాత్ర పొడవునా.. ప్రజల్ని చైతన్యపరచడానికి అలుపెరగని అనర్గళ ప్రసంగాలు



**సమావేశం** దేవేందర్ గౌడ్ నేతృత్వంలో సాగుతున్న పాదయాత్రలో పాల్గొన్న నేతలందరూ సమావేశమైన దృశ్యం.



**మోగింది నగారా..** నగారా మోగిస్తాం.. పాలకుల కళ్లు తెరిపిస్తాం



**దిక్కులు పిక్కటిల్లేలా...** ప్రజల కష్టాలు, ఇబ్బందులు పాలకులకు వినపడే విధంగా కొమ్ముబూర ఊదుతున్న ఉద్యమ సారథి




భయం లేదు.. భవిష్యత్‌మనదే..

తెలంగాణ ప్రాంత ప్రయోజనాలను కాపాడుతామని.. భవిష్యత్ మనదే.. భయం లేదంటూ ప్రజలకు భరోసా ఇస్తున్న దేవేందర్ గౌడ్. ఇతర నేతలు





**సంప్రదాయ వేడుక** యాదవ సోదరులు బహూకరించిన గొంగడి, తలపాగ వేషధారణలో దేవేందర్ గౌడ్



**అన్నకు ఆశీర్వాదం...** పాదయాత్రలో ఆడపడుచులు కనబర్చిన అభిమానమే కొండంత బలం



**ఆటపాటా...** పాదయాత్రలో ప్రధాన ఆకర్షణగా అలరించిన కళాకారుల ఆటపాటా



**నుదుట తిలకం** ఉద్యమ సారథికి తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్న మహిళలు



**ఉరకలేసిన ఉత్సాహం** తమ ప్రాంతానికి దేవేందర్ గౌడ్ వస్తున్న సందర్భంగా.. ఉరకలేసిన ఉత్సాహంతో నృత్యాలు




**ఆకాశమే హద్దుగా...** ఆకాశమంత అభిమానాన్ని భారీ కటౌట్‌లో చూపిన వైనం




**వడివడిగా...** పాదయాత్ర ముగింపు దశకు చేరుకున్నా చెదరని ఉత్సాహం.. వడివడిగా అడుగులు వేస్తున్న అగ్రనేతలు






**ముగింపు సభ**

దేవేందర్ గౌడ్ సారధ్యంలో సాగిన చరిత్రాత్మక గోదావరి జలసాధన పాదయాత్ర ముగింపు సభకు వేదికగా నిలిచిన నిజాం కాలేజీ గ్రౌండ్స్. అధినేత చంద్రబాబుతో దేవేంద్రన్న





**ఉప్పొంగిన జనవాహిని**

గోదావరి జలసాధన యాత్ర ముగింపు సందర్భంగా నిజాం కాలేజీలో నిర్వహించిన బహిరంగ సభ ప్రజలతో కిక్కిరిసింది. 'చుక్క నీటిని మళ్లించనివ్వం' అంటూ ఉద్యమ రథ సారధి దేవేందర్ గౌడ్ చేసిన హెచ్చరిక తెలంగాణ ప్రజానీకాన్ని చైతన్యపర్చింది.





**జాగృతం**

తెలంగాణ చరిత్రను మలుపుతిప్పిన ఉద్యమం.. గోదావరి జలసాధన యాత్ర. నిజాం కాలేజీ వేదిక నుంచి.. తెలంగాణ ప్రాంత జలాల తరలింపును అడ్డుకుంటామంటూ దేవేందర్ గౌడ్ చేసిన హెచ్చరిక.. తెలంగాణ ప్రాంత హక్కుల సాధనకు మార్గం వేసింది. జనాన్ని జాగృతం చేసింది.



# ‘బాబ్లీ’ ఉద్యమం

తెలంగాణ చరిత్రలో ‘బాబ్లీ’ ఉద్యమాన్ని ఒక ప్రధాన అధ్యాయంగా చెప్పాలి. తెలంగాణ ప్రాంతంలో ప్రధాన ప్రాజెక్టుగా ఉన్న ఎస్సారెస్పీ ప్రాజెక్టు గర్భంలో మహారాష్ట్ర ప్రభుత్వం.. దొంగచాటుగా, నియమనిబంధనలకు విరుద్ధంగా బాబ్లీ నిర్మాణం చేపట్టింది. 2005 మే లో ఈ అక్రమకట్టడం ఉదంతాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తెలుగుదేశం నేతలు తీసుకువెళ్లారు. శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష ఉపనేతగా ఉన్న టి. దేవేందర్‌గౌడ్.. బాబ్లీ అక్రమ నిర్మాణాన్ని ప్రభుత్వానికి వివరించారు. అందుకు సంబంధించిన ఫోటోలను స్పీకర్‌కు, ప్రభుత్వానికి అందజేశారు. అయినప్పటికీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించింది.

మహారాష్ట్ర నిర్మిస్తున్నది చెక్‌డ్యామ్ మాత్రమేనని, ఒక టిఎంసీ సామర్థ్యం నీళ్లు కూడా పోవని కొందరు వాదించారు. అయితే, తెలుగుదేశం శాసనసభాపక్షం బాబ్లీని సందర్శించి వచ్చి, అక్కడి పరిస్థితులపై ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వడం, ఆ తర్వాత పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తడం జరిగింది. తదనంతర పరిణామాల్లో ప్రధానిని అఖిలపక్షం కలిసి వినతి పత్రం ఇవ్వడం, తెలుగుదేశం శాసనసభపక్షం బాబ్లీని సందర్శించడం జరిగింది. ఆ సందర్భంగా.. మహారాష్ట్ర పోలీసులు అనుచితంగా వ్యవహరించి విచక్షణారహితంగా జరిపిన లాఠీచార్జిలో అనేకమంది నాయకులు గాయపడ్డారు. దానిపై తెలంగాణలోని 7 జిల్లాలు భగ్గుమన్నాయి. ప్రజాగ్రహం పెల్లుబుకింది. ఎస్సారెస్పీ ఆయకట్టును పరిరక్షించుకోవాలన్న ఆకాంక్ష ప్రజల్లో వ్యక్తం అయింది. సుధీర్ఘంగా సాగిన బాబ్లీ పోరాటం.. తెలంగాణ ప్రాంత హక్కుల సాధనలో ఓ చారిత్రక ఘట్టం. ఇందులో టి.దేవేందర్‌గౌడ్ సహా పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్య ఘట్టాలు

**04.05.2005 -** మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై నిజామాబాద్‌జిల్లా సరిహద్దుకు కేవలం 15 కి.మీల దూరంలో బాబ్లీ గ్రామ శివార్లలో 14 గేట్లతో అక్రమంగా ప్రాజెక్టు జరుగుతున్నదని మొట్టమొదటగా గుర్తింపు.

**10.05.2005 -** లోక్‌సభలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు ఎర్రన్నాయుడు బాబ్లీ అక్రమ నిర్మాణంపై ప్రస్తావన. తనిఖీ చేయిస్తానని కేంద్ర జలవనరుల మంత్రి హామీ.

**11.05.2005-** తెదేపా బృందం మరోసారి బాబ్లీ సందర్శన– ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డికి వినతిపత్రం అందజేత.

**03.03.2006 -** కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని తేదేపా పార్లమెంట్ సభ్యులు కలిసి బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని విజ్ఞాపన – అదేరోజు బాబ్లీ నిర్మాణం ఆపివేయాలని మహారాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర జలసంఘం ఛైర్మన్ లేఖ.

**07.03.2006 -** ప్రధాని మన్మోహన్‌తో అఖిలపక్ష బృందం భేటీ.

**28.03.2007 -** టీడీపీ శాసనసభ్యులు అసెంబ్లీ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా – అఖిలపక్షం సంఘీభావం – అసెంబ్లీలో చర్చ – టీడీపీ ఎమ్మెల్యేల సస్పెన్షన్.

**10.04.2007** – దేవేందర్ గౌడ్ నేతృత్వంలో తెలుగుదేశం శాసనసభ్యుల బృందం బాబ్లీ ప్రాజెక్టు సందర్శన, మహారాష్ట్ర అభ్యంతరం, లాఠీచార్జీ, సభ్యులకు గాయాలు.

**11.04.2007** – దేవేందర్ గౌడ్, ఇతర ముఖ్య నేతల నిర్బంధం, ఔరంగాబాద్‌కు తరలింపు. తదుపరి ఔరంగాబాద్ నుండి నిజామాబాద్ జిల్లా సరిహద్దుల్లో నేతల విడుదల. 12.04.2007న తెదేపా నేతల అరెస్టుపై తెలంగాణ జిల్లాల బంద్.

**12.04.2007 -** ప్రధానమంత్రికి లేఖ – అదేరోజు ప్రాజెక్టు పనులు నిలిచివేయాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రిని ఆదేశించిన కేంద్రజలనరుల శాఖామంత్రి సైఫుద్దీన్ సోజ్.

**13.04.2007 -** టీడీపీ అఖిలపక్షం నిర్వహణ– విడివిడి ఉద్యమాలు చేయాలని పార్టీల నిర్ణయం.

**24.04.2007 -** పోచంపాడు వద్ద తెలుగుదేశం పార్టీ నిరసన దీక్ష.

**26.04.2007 -** తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు ప్రాజెక్టుకు ప్రతిపాదిత 13 గేట్లు అమర్చకూడదంటూ సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు.

**11.12.2008 -** మహారాష్ట్ర అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులకు వ్యతిరేకంగా న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద టీడీపీ ఆధ్వర్యంలో అఖిలపక్షం మహాధర్నా.

**14.05.2007 -** బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఢిల్లీ జంతర్‌మంతర్‌లో తెదేపా ధర్నా, ప్రధానమంత్రికి లేఖ.

**19.11.2008 -** బాబ్లీ ప్రాజెక్టు పరిశీలనకు వెళ్లిన టిడిపి బృందాలను అడ్డుకున్న పోలీసులు, మహారాష్ట్రీయులు.

**22.07.2009 -** బాబ్లీ అక్రమ ప్రాజెక్టులపై పార్లమెంట్‌లో లేవనెత్తిన రాష్ట్ర ఎంపీలు.

**16.06.2010 -** తెదేపా నాయకత్వంతో ధర్మాబాద్‌లో ధర్నా- అరెస్టులు, పలువురి నేతలకు గాయాలు.

**26.06.2010 -** ప్రధానితో అఖిలపక్ష బృందం భేటీ.

**28.02.2013-** బాబ్లీపై సుప్రీంకోర్టు తీర్పు.

## బాబ్లీపై అఖిలపక్ష సమావేశం - నేతల అభిప్రాయాలు

బాబ్లీపై తెలుగుదేశం ఏప్రిల్13, 2007న నిర్వహించిన అఖిలపక్షం సమావేశంలో నీటి పారుదల రంగాల నిపుణులు, వివిధ పార్టీల నేతలు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ఢిల్లీకి బృందాన్ని తీసుకెళ్లాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దీనిపై న్యాయపోరాటం సాగిస్తూనే మరోవైపు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేవిధంగా గ్రామస్థాయి నుండి ఉద్యమాలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా వివిధ నేతలు వెలిబుచ్చిన అభిప్రాయాలు.

అవగాహన లేకుండా కొంతమంది రెండు టీఎంసీల ప్రాజెక్టే అని బాబ్లీ గురించి మాట్లాడుతున్నారు. బాబ్లీ వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుంది. దీన్ని అడ్డుకోవాలి. ప్రాజెక్టును నిలిపివేయండి.

***– టి. దేవేందర్‌గౌడ్***

సహజ న్యాయం, ఒప్పందాలకు భిన్నంగా మహారాష్ట్ర బాబ్లీ ప్రాజెక్టును నిర్మించడం అన్యాయం. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిని అక్రమంగా మళ్లించుకోవడానికే బాబ్లీ నిర్మిస్తున్నారు. అందరం కలిసి ఉద్యమిద్దాం.

***– బి.వి. రాఘవులు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి***

ఆల్మట్టిపై పీజేఆర్ నిర్వహించిన సమావేశానికి అప్పుడు టీడీపీ హాజరు కాలేదు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన ఏ అంశమైనా ఉద్యమించడానికి సీపీఐ సిద్దంగా ఉంది.

***– పువ్వాడ నాగేశ్వరరావు, సీపీఐ ఎమ్మెల్సీ.***

# తెలంగాణకు శాపం..
# బాబ్లీ అక్రమ నిర్మాణం

## మహారాష్ట్ర జలచౌర్యం

గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టుతో సహా 14 అక్రమ ప్రాజెక్టులు నిర్మించింది. ఆ క్రమంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఫెడరల్ రాజ్యాంగ విధానాలను ధిక్కరించింది. కేంద్ర జలసంఘం, కేంద్ర జలవనరుల శాఖల సూచనలను పక్కనబెట్టింది. మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ అక్రమ కట్టడాలు సాగిస్తుంటే.. అధికారంలో కాంగ్రెస్ దానిని నిలువరించి ప్రజల ప్రయోజనాలను కాపాడటంలో విఫలం చెందింది. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులు పూర్తయితే తెలంగాణలోని (నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్గొండ) 6 జిల్లాలు రైతాంగం భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కిందనున్న 19 లక్షల ఎకరాల ఆయకట్టు ఒట్టిపోతుంది.

**మహారాష్ట్ర ప్రభుత్వం ఫెడరల్ రాజ్యాంగ విధానాలను ధిక్కరించింది. కేంద్ర జలసంఘం, కేంద్ర జలవనరుల శాఖల సూచనలను పక్కనబెట్టింది. మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ అక్రమ కట్టడాలు సాగిస్తుంటే.. అధికారంలో కాంగ్రెస్ దానిని నిలువరించి ప్రజల ప్రయోజనాలను కాపాడటంలో విఫలం చెందింది.**

### బాబ్లీ వివాదం- వాస్తవాలు

తెలంగాణలోకి గోదావరి నది ప్రవేశించిన తరువాత 70 కిలోమీటర్ల తరువాత ఈ ప్రాజెక్టు నిర్మించబడింది. ప్రాజెక్టు నీరు గోదావరి నదిలో 125 కిలోమీటర్ల వరకు ఉంటుంది. అనగా మహారాష్ట్రకు చెందిన 55 కిలోమీటర్లలో ప్రాజెక్టు నీరు నిల్వ ఉంటుంది. దీనికి నష్టపరిహారంగా రహదారులకు, బ్రిడ్జిల నిర్మాణాలకి నాడు తెలంగాణ రూ. 5 కోట్లు మహారాష్ట్రకు చెల్లించింది. ఆ విధంగా 125 కిలోమీటర్ల నీటి నిల్వపై తెలంగాణకు హక్కు ఉంది. 2003లో మహారాష్ట్ర తన భూభాగంలో 10 కిలోమీటర్లు వదిలి ప్రాజెక్టు నీరు నిల్వ ఉంటున్న 45 కిలోమీటర్ వద్ద బాబ్లీ పేర బ్రిడ్జి-కం-డ్యాం నిర్మాణం చేపట్టి పూర్తి చేసింది. ఎగువ గోదావరి (బేసిన్-1), ప్రవర (బేసిన్-3) మధ్య గోదావరి (బేసిన్-5) మహారాష్ట్ర నుండి ఆంధ్రప్రదేశ్‌కు గోదావరి ద్వారా 208.7 టిఎంసీల నీరు రావాలి. తెలంగాణ పున:పంపిణీ ప్రకారం మధ్యగోదావరి నుండి 272.72 టీఎంసీల నీరు ఇవ్వాలని అంగీకారం కుదిరింది. ఈ నీటి ఆధారంగానే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. శ్రీరాం సాగర్‌కు 200 టీఎంసీలు, శ్రీరాంసాగర్ వరద కాలువకు 24 టీఎంసీలు కేటాయించారు. శ్రీరాంసాగర్ దిగువన గల మధ్య గోదావరిలో

## ప్రజాప్రయోజనాల పరిరక్షణకై జాతీయస్థాయిలో సాగిన ఉద్యమం

46.72 టీఎంసీల నీరు లభ్యత ఉంటుంది. దీని ఆధారంగా ఎల్లంపల్లి ఎత్తిపోతల పథకం నిర్మించాలి.

మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నది బేసిన్-1 నదిపైన దిగువకు రావాల్సిన నీరు రాకుండా 5 లిఫ్టుల నిర్మాణం చేసింది. ఇందులో విష్ణుపురి వద్ద గోదావరినది పైననే 19 మీటర్ల ఎత్తు లిఫ్టు కనుకూలంగా డ్యాం నిర్మించారు. 11.4 టీఎంసీల నీరు నిలువ ఉంటుంది. 1983లో ప్రారంభించిన ఈ పథకం 1991లో పూర్తి చేశారు. 14 మోటార్లు బిగించి నీరు పంపుచేస్తున్నారు. దీనికి తోడు మజల్గావ్ 12.4 టీఎంసీలు, దుద్నా 14.0 టీఎంసీలు, మంజ్ర 11.2 టీఎంసీలు, దెర్నా 11.0 టీఎంసీల వినియోగంతో లిఫ్టులు ఏర్పాటు చేశారు. సుమారు 80 నుండి 100 టీఎంసీల వరకు లిఫ్టులు ద్వారా నీటిని మళ్లిస్తున్నారు. మహారాష్ట్రకు 65 టీఎంసీల నీటి వినియోగపు హక్కు ఉంది. వీటి ద్వారా 100 టీఎంసీల నీటి వినియోగం జరుగుతున్నది. లిఫ్టుల ద్వారా ఎప్పటికప్పుడు వస్తున్న నీటిని దిగువకు రాకుండా వినియోగిస్తున్నది. ఇవన్నీ అనుమతులు లేని నిర్మాణాలే. ప్రధాన నదిపైన నిర్మించినపుడు అను మతులను (కేంద్రం నుండి 1. జల వన రుల శాఖ 2. పర్యావరణ శాఖ 3. అటవీశాఖ 4. టెక్నికల్‌శాఖ) తీసు కోవాలి. మహారాష్ట్ర ఈ బేసిన్‌లో తన జైక్వాడి డ్యాం) నిర్మాణం చేసుకుంది. అయినా గోదావరి పొడవునా ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా ఆంధ్రప్రదేశ్ పట్టించుకోలేదు.. పైగా మహారాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌పై ఫిర్యాదు చేస్తూ పోలవరం, ఎల్లంపల్లి, గంగారం ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నదంటూ కేంద్రం వద్దకు వెళ్లింది. తాను చేసుకుంటున్న నిర్మాణాలు తీర్పుకు లోబడినవని బుకాయించింది. ఒక టీఎంసీ లోపు వాడుకోవడానికి అనుమతులు అవసరం లేదన్న వాదన ముందుకు తెచ్చింది. బాబ్లీ పథకం చివరిది. తెలంగాణ సరిహద్దుకు 10 కిలోమీటర్ల ఎగువన గోదావరి ప్రధాన నదిపైన 'బాబ్లి' వద్ద లిఫ్టు పనులు పూర్తయినాయి. శ్రీరాంసాగర్ ఆనకట్ట

**చెక్‌డ్యాంలు (టీఎంసీలలో)**

| చెక్‌డ్యాం పేరు | | టీఎంసీలు |
|---|---|---|
| 1. | అముర్ద | 0.32 |
| 2. | డిగ్రస్ | 1.70 |
| 3. | ములి | 0.32 |
| 4. | ముద్గల్ | 0.36 |
| 5. | దాలుగావ్ | 0.42 |
| 6. | లోనిసంఘ్వీ | 1.00 |
| 7. | రాజతక్లీ | 0.83 |
| 8. | మన్‌గ్రూస్ | 0.83 |
| 9. | జోగ్గాదేవి | 0.32 |
| 10. | అప్పెగావ్ | 0.24 |
| 11. | బాబ్లి | 2.74 |

# బాధ్యతారహిత ప్రకటనలు

***"తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నంతకాలం బాబ్లీ నిర్మించడం కష్టమని... కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సులువుగా పనులు మొదలుపెట్టాం"*** అని మహారాష్ట్ర ఎంపీ స్వయంగా ప్రకటించారు. బాబ్లీకి పునాదులు వేస్తున్నప్పుడే అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. సమర్ధత లేని న్యాయవాదిని నియమించిన కారణంగా న్యాయస్థానంలో తగిన విధంగా రాష్ట్రం తరుపున వాదనలు వినిపించలేకపోయారు. ***"ఈ ప్రాజెక్టు సామర్థ్యం 2టీఎంసీలు మాత్రమేనని"*** వైఎస్ రాజశేఖరరెడ్డి, ***'' కేవలం 1 టీఎంసీ కోసం రాద్ధాంతం చేస్తున్నారు"*** అని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల పట్ల వారి నిర్లక్ష్యాన్ని, బాధ్యతారాహిత్యాన్ని తెలియజేశాయి

నుండి 75 కిలోమీటర్లు తెలంగాణ భూభాగం గోదావరి నదిలో ఉంది. కాని శ్రీరాంసాగర్ పూర్తి నీటిమట్టం వచ్చినప్పుడు (1091 అడుగుల ఎత్తు) ముందుభాగం ఆనకట్ట నుండి 125 కి.మీ వరకు శ్రీరాంసాగర్ నీరు గోదావరి నదిలో వ్యాపిస్తాయి. మహారాష్ట్రలో 50కి.మీ వరకు నీరు విస్తరించి ఉంటుంది. దీనికి ఆనాడే మహారాష్ట్రకు (గోదావరిపై బ్రిడ్జిలు నిర్మాణం చేసుకోవడానికి) తెలంగాణ పరిహారం చెల్లించింది. అందువలన నీరు నిల్వ ఉన్న ప్రాంతం అంతా తెలంగాణ ఆధీనంలో ఉండాలి. కాని మహారాష్ట్ర తన సరిహద్దుకు 10 కి.మీ దూరంలో అనగా శ్రీరాంసాగర్ ముంపు ప్రాతం 40 కి.మీ దూరంలో బాబ్లీ ప్రాజెక్టును 2.74 టీఎంసీల నిల్వశక్తితో అక్రమనిర్మాణం చేసింది. ఎప్పటికప్పుడు ఎత్తిపోతల ద్వారా నీటిని వినియోగించడం వలన శ్రీరాంసాగర్ ప్రాజెక్టునీరే బాబ్లిలోకి వెళుతుంది. శ్రీరాంసాగర్ నికరజలాలలతో లోకలైజ్ అయిన ఆయకట్టుకు నీటికొరత ఏర్పడుతుంది. ఇది పూర్తయితే గోదావరి నీటి కోసం తెలంగాణ వరదల వైపు చూడా ల్సిందే. మహారాష్ట్ర ఆయా బేసిన్‌లలో నిర్ణయించిన వాటాకన్నా ఎక్కువ వినియోగిస్తున్నది. ఇదీ మధ్య గోదావరి వివాదం.

2013 ఫిబ్రవరి 28వ తేదీన సుప్రీంకోర్టు ఈ వివాదంపై తీర్పువెలువరిచింది. ఆ తీర్పులో బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని, 2.74 టీఎంసీల నీరు మహారాష్ట్ర త్రాగునీటికి వినియోగించుకోవచ్చని తీర్పులో ఉంది. దీని నిర్వహణ చూడటానికి కేంద్ర జలవనరుల సంఘం నుండి చైర్మన్‌గా ఒక ఇంజనీరు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల నుండి చెరొక ఇంజీర్లుతో కలిపి ముగ్గురితో కమిటీ వేయాలని ఆదేశించింది. 70% పూర్తయిన ప్రాజెక్టును కూల్చివేయడం అన్యాయమని సుప్రీంకోర్టు తన తీర్పులో చెప్పింది. ఈ తీర్పు తెలంగాణకు తీరనినష్టం కలిగిస్తుంది.

## 200 టీఎంసీల జలదోపిడీ

ఒక ప్రాజెక్టు గర్భంలో మరొక ప్రాజెక్టు నిర్మించడం ప్రపంచ చరిత్రలోనే లేదు. కేంద్ర జలవనరుల సంస్థ ఇచ్చిన ఆదేశాలను మహారాష్ట్ర ప్రభుత్వం భేఖా తరు చేసింది. నాందేడ్ జిల్లా వాసుల తాగునీటి అవసరాల కోసమే బాబ్లీ ప్రాజెక్టు, కేవలం 8 వేల హెక్టార్లే దీనికింద సాగవుతోందని మహారాష్ట్ర ప్రభుత్వం చెప్తోంది. కేవలం 2.74 టీఎంసీల కోసం వందల కోట్లు వెచ్చించి బాబ్లీ నిర్మిం చాల్సిన అవసరం లేదు. మహారాష్ట్ర కోరితే ఆంధ్రప్రదేశ్ ఉదారంగా ఇచ్చి ఉండేది.

### మహారాష్ట్ర మహాదగాకు సాక్ష్యాలు:

- మొదట్లో మంచినీటి కోసమన్నారు. తరువాత 1.09 టీఎంసీలకు సర్దుకుంటా మన్నారు. ఆ తరువాత 2.57 టీఎంసీలు మాత్రమే అన్నారు. ఈ ముసుగులో దాదాపు 150 టీఎంసీల జలచౌర్యానికి పన్నాగం పన్నారు.
- బాబ్లీ వల్ల రివర్స్ ఫ్లోలో 65 టీఎంసీలు, 13 అక్రమ ప్రాజెక్టుల ద్వారా 60 టీఎంసీలు, ఒప్పందం నాటికి ఉన్న వినియోగాన్ని హెచ్చుగా చూపించడం ద్వారా 23 టీఎంసీలు, మొత్తం 150 టీఎంసీలకు పైగా వాడుకోవడం వల్ల ఎస్సారెస్పీలో నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోనుంది.
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో మనకు రావాల్సిన వాటా 112 టీఎంసీలు అయితే ప్రస్తుతం 82 టీఎంసీలకు తగ్గిపోయింది. 2004 తర్వాత ఖరీఫ్ సీజన్‌లో సాగులేదు. వర్షాకాలం తరువాత గేట్లు మూయడం వల్ల దాదాపు 67 టీఎంసీలు ఎస్సారెస్పీలోకి రాకుండా అడ్డుకట్టపడుతుంది. ఇకపై రబీ పంటలపై కూడా ఆశలు వదులుకోవాల్సిందే... దీంతో తెలంగాణలోని 19 లక్షల ఎకరాల ఆయకట్టు ఎడారిగా మారనుంది.

పైగా దిగువన గల శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీరు తగ్గిపోతుంది. 2010, 2011, 2012 లో వర్షాలు రాక ప్రాజెక్టులు పూర్తిగా నిండలేదు. ఈ అక్రమ నిర్మాణాలతో ఆదిలాబాదు, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఆయకట్టుకు ప్రమాదం ఏర్పడుతుంది. 14 బాబ్లి గేట్లను 1 జూలై నుండి అక్టోబర్ 28 వరకు మాత్రమే తెరచి ఉంచాలని ఆ తరువాత గేట్లు మూసివేసి వస్తున్న నీటిని మహారాష్ట్ర వినియోగించకోవచ్చని సుప్రీం కోర్టు తన తీర్పులో చెప్పింది. ఈ తీర్పు ప్రకారం చూస్తే అక్టోబర్ తరువాతనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి నీరు వస్తుంది. ఆ నీటిని వినియోగించుకోకుండా తీర్పు నిబంధన ఆటంకంగా ఉంది. బాబ్లీ ప్రాజెక్టు 0.7 టీఎంసీలు డెడ్ స్టోరేజ్‌గా ఉండాలి. గోదావరీ జలాలలో కేటాయింపులను బట్టి

తెలంగాణ 953 టీఎంసీలు వినియోగించుకోవాలి. కానీ బేసిన్ చెరువుల నీటిని కూడా లెక్కకడితే 433 టీఎంసీలే వినియోగించు కోగల్గుతున్నాం. ఇంకా 520 టీఎంసీల నికరజలాలను వినియోగించుకోవాల్సి ఉంది.

## బాబ్లీపై అసెంబ్లీలో దేవేందర్‌గౌడ్ ప్రస్తావన

తెలంగాణలో అతిముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టు 'శ్రీరాంసాగర్'కు బాబ్లీ వల్ల ప్రమాదం ఏర్పడిందని 24 మార్చి,2007న రాష్ట్ర అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష ఉపనేత దేవేందర్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ అంశంపై ఆయన అసెంబ్లీలో సుధీర్ఘంగా ప్రసంగించారు. శ్రీరాంసాగర్‌ను పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని, రాజకీయలకతీతంగా ముందుకురావాలని కోరారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎండిపోయే దశకు వస్తున్నందున దానిపై అందరూ సీరియస్‌గా ఆలోచించాలని ఆయన అసెంబ్లీలో ఉన్న సభ్యులందరినీ కోరారు. అసెంబ్లీలో దేవేందర్‌గౌడ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

- గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో విపరీతంగా ప్రాజెక్టులను టేకప్ చేసింది.
- జైక్వాడీ తర్వాత డౌన్‌స్ట్రీమ్‌లో 11ప్రాజెక్టులు ఆల్రెడీ కన్‌స్ట్రక్షన్‌లో ఉన్నాయి.
- ఇప్పటికే శ్రీరాంసాగర్‌లో 90 టీఎంసీలకు నీళ్లు తగ్గిన పరిస్థితుల్లో.. ఆ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే చుక్క నీరుకూడా రాదు. మొత్తం రివర్‌బెడ్‌లోనే ప్రాజెక్టు కడుతున్నారు.
- శ్రీరాంసాగర్ ఎఫ్ఆర్ఎల్‌కు వచ్చిన తరువాత 126 కిలోమీటర్ల వరకు బ్యాక్ వాటర్ నిలబడుతుంది. 71 కిలోమీటర్లు మన రాష్ట్రంలో, 55 కిలోమీటర్లు మహారాష్ట్రలో నీళ్లు నిలబడుతుంది.
- మేము ఆరోజు ఈప్రాజెక్టు వస్తుందని చెబితే మంత్రిగారు స్టేట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. వాళ్లేదో చిన్నచిన్న చెక్‌డ్యాంలు కట్టుకుంటుంటే మీరు ఏదో రాజకీయం చేస్తున్నారని మమ్మల్ని అన్నారు.
- మా లెజిస్లేచర్ పార్టీ తరుపున మేం బస్సు వేసుకుని ఎమ్మెల్యేమంతా బాబ్లీ వెళ్లాం. అక్కడ మహారాష్ట్ర వాళ్లు సైట్ క్లియర్ చేస్తున్నారు. ఫోటోలు కూడా తీసుకువచ్చాం.
- మార్చి 12, 2007 గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిశాం. ఆయనకు చాలా స్పష్టంగా చెప్పాం. తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఏకైక పెద్ద ప్రాజెక్టు ఇది. ఇదికూడా ఎండిపోతుంది. వాళ్లు ఇంకా పని చేయలేదు. సైట్ క్లియర్ చేస్తున్నారు. ఇవిగో ఫోటోగ్రాఫ్స్ అని ఆయనకు ఇచ్చాం. వారు కూడా రెస్పాండ్ అయ్యారు. ఆఫీసర్స్‌ను అక్కడి పంపి ఏం జరుగుతుందో తెలుసుకుంటామన్నారు.

- ముఖ్యమంత్రి గారి హామీతో ప్రాజెక్టు ఆగిపోతుందనుకున్నాం. కానీ ఆ ప్రాజెక్టు ఆగలేదు. వారు సుప్రీంకోర్టును కూడా లెక్కపెట్టడం లేదు. ఇంటర్ స్టేట్ మీటింగ్స్‌లో, ఇద్దరు ముఖ్యమంత్రుల సమక్షంలో జరిగిన తీర్మానాలను, నిర్ణయాలను గౌరవించటం లేదు.
- వారు ఆ విధంగా చేస్తుంటే... మీరు ప్రభుత్వపరంగా ఏమి చర్యలు తీసుకుంటున్నారు? చెప్పాల్సిందిగా కోరుతున్నాను.
- ప్రభుత్వం తగిన విధంగా స్పందించాలి. లేదంటే ఈ పని కాగానే లిఫ్ట్ పెడతారు, గేట్లు వేసుకుంటారు. ఎప్పటికీ నీళ్లు ఉండేవిధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మన ప్రభుత్వం ఎలా ఆపుతుందో చెప్పలేదు. మేము మాట్లాడుతున్నాము. ఉత్తరాలు రాస్తున్నాము. ఏదో ఒక కేసు వేశామంటే కాదు. ఖచ్చితంగా పనులు ఆగేలా గట్టి చర్యలు తీసుకోవాలి. ఏ విధంగా చేయాలో చెప్పండి. ఎట్టి పరిస్థితుల్లో ప్రాజెక్టు ఆపాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

## బాబ్లీని ఆపడానికి ఎన్ని త్యాగాలకైనా సిద్ధం: దేవేందర్‌గౌడ్

"బాబ్లీ నిర్మాణాన్ని ఎలాగైనా అడ్డుకుంటాం. అవసరమైతే మహారాష్ట్రతో యుద్ధానికైనా దిగుతాం. బాబ్లీ ఆపేవరకు మహారాష్ట్రతోనూ, కేంద్రంతోనూ ఒక మహా సంగ్రామమై ఈక్రమంలో ఎన్ని త్యాగాలకైనా సిద్ధం. తెలుగువారి సత్తాను, తెలంగాణ బలాన్ని చాటుతాం. లక్షమంది రైతులను, ప్రజలను సమీకరించి ఎస్సారెస్పీ వద్ద మహాధర్నా చేస్తాం. గోదావరి జలాల్లో తెలంగాణ వాటా ఏంటో తేల్చుకుంటాం" అని తెలుగుదేశం నేత దేవేందర్‌గౌడ్ స్పష్టం చేశారు. బాబ్లీ గేట్లు తెరిస్తే శ్రీరాంసాగర్‌లోని నీళ్లు అందులోకి వెళ్తాయన్నారు. మహారాష్ట్ర బాబ్లీని నిర్మించి ఎస్సారెస్పీలో నిలువ ఉన్న నీళ్లను వాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తుందని దేవేందర్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత వల్ల బాబ్లీని న్యాయపరంగా ఆపలేక పోతున్నారని ఆయన ఆరోపించారు. వందలాది మంది పోలీసుల పహారాలో రాత్రిపూట ఫ్లడ్‌లైట్స్ పెట్టి మరీ పనులు చేయిస్తున్నారని, నిర్మాణం జోరుగా సాగుతుందని దేవేందర్ పేర్కొన్నారు.

# బాబ్లీకి వ్యతిరేకంగా ఎస్సారెస్పీ వద్ద మహాధర్నా

## వేలాదిగా తరలివచ్చిన రైతుల మద్ధతు

మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై నిర్మిస్తున్న బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం పనులకు అడ్డుకొనే ఆందోళనలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద మహాధర్నా ఉదయం 11నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగింది. బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ టీడీపీతో పాటు సీపీఎం తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, శాసనసభలో ప్రధానప్రతిపక్ష ఉపనాయకుడు దేవేందర్‌గౌడ్‌లతో సహా పార్టీ అగ్రనాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇందులో సీపీఐ, న్యూడెమోక్రసీ నేతలు కూడా పాల్గొన్నారు. ధర్నా ముగింపు సమయంలో బాబ్లీని ఆపి తీరుతామంటూ నేతలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వివిధ నేతలు కేంద్ర ప్రభుత్వ వైఖరినీ, మహారాష్ట్ర వైఖరిని ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని దుమ్మెత్తిపోశారు. ఉద్యమం ప్రారంభానికి సూచనగా ప్రాజెక్టులోని మెట్లపై నుండి దిగి గోదావరి పవిత్ర జలాలను టీడీపీ నేతలు తమ శిరస్సులపై జల్లుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజ నిర్వహించారు. ఇది అంతం కాదు ఆరంభం అని.. కేంద్రంపై ఒత్తిడి తెచ్చే విధానంలో భాగంగా ఢిల్లీని ముట్టడిస్తామని, పార్లమెంట్‌ను స్థంభింపజేస్తామని చంద్రబాబునాయుడు ప్రకటించారు. వేసవి తాపాన్ని లెక్కచేయకుండా వేలాదిగా రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మహారాష్ట్ర బాబ్లీ నిర్మిస్తుంటే ముఖ్యమంత్రి ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారంటూ తెదేపా శాసనసభ ప్రధాన ప్రతిప్రక్ష ఉపనేత టి.దేవేందర్‌గౌడ్ విమర్శించారు. ఉత్తర తెలంగాణ జిల్లాలకు వరప్రదాయిని అయిన ఎస్సారెస్పీ ప్రాజెక్టు బాబ్లీ నిర్మాణం వల్ల ఎందుకూ పనికిరాకుండా పోతుందని మహాధర్నాలో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.' రెండేళ్ల క్రితమే మహారాష్ట్ర ఘాతుకాన్ని మేం వెలుగులోకి తెచ్చాం.ముఖ్యమంత్రికి ఎన్నోసార్లు విన్నవించాం. ఆయన నీరో చక్రవర్తిలా వ్యవహరించడం వల్లే.. ఈ రోజున బాబ్లీ నిర్మాణం శరవేగంగా సాగుతోంది' అంటూ మండిపడ్డాడు.

# బాబ్లీని ఆపండి

## ప్రధానికి అఖిలపక్షం వినతి..

గోదావరి నదిపై నిబంధలనలకు విరుద్ధంగా మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న బాబ్లీ ప్రాజెక్టును నిలుపుచేయడానికి చట్టపరంగానే కాక ఇతరత్రా అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని ప్రధాని మన్మోహన్ సింగ్ రాష్ట్రం నుంచి వచ్చిన అఖిలపక్ష కమిటీకి హామీనిచ్చారు. త్వరలోనే ఈ వివాదంపై కేంద్ర జలసంఘం అధికారులతో చర్చించి రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రధాని హామీ ఇచ్చినట్లు అఖిల పక్షానికి నాయకత్వం వహించిన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విలేకరులకు వివరించారు.

బాబ్లీ నిర్మాణం పూర్తి అయిన పక్షంలో తెలంగాణలోని ఏడు జిల్లాల ప్రజలకు భవిష్యత్‌లో గుక్కెడు మంచినీళ్లు కూడా దొరకకుండా చేయడమే కాక ఫెడరల్ వ్యవస్థనే సవాలు చేసే తీరులో మహారాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని తాము ప్రధాని దృష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు. బాబ్లీ ప్రాజెక్టును నిలుపు చేయించాలని అఖిలపక్ష కమిటీ ముక్త కంఠంతో ప్రధానిని డిమాండ్ చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. నియమ నిబంధనలు, కేంద్ర జలసంఘం, చివరకు సుప్రీం కోర్టు ఆదేశాలను సైతం ఖాతరు చేయకుండా మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్న విషయాన్ని మన్మోహన్‌సింగ్ దృష్టికి తెచ్చామని ఆయన అన్నారు.

తమ వాదనకు ప్రధాని సానుకూలంగా స్పందించారని చెబుతూ , ప్రజాస్వామ్యంలో ఒక అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి చేయగలిగిదంతా చేస్తామని ఆయన అన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి నాయకత్వంలో వచ్చిన అఖిలపక్ష కమిటీలో ప్రతిపక్ష నాయకుడు ఎన్.చంద్రబాబునాయుడు, టి.దేవేందర్‌గౌడ్, ఎర్రబెల్లి దయాకర్ (తెలుగుదేశం), బండారు దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి (బిజేపీ), కె. నారాయణ, పుల్లా వెంకటరెడ్డి (సీపీఐ), నాగయ్య, సారంపల్లి మల్లారెడ్డి (సీపీఎం) కొమ్మిరెడ్డిరాములు (జనతా), మధుసూదన్‌రెడ్డి, వినోద్‌కుమార్ (టిఆర్ఎస్), కాంగ్రెస్ తరుపున జి. వెంకటస్వామి, పీసీసీ అధ్యక్షుడు కేశవరావు, నిజామాబాద్ ఎంపీ మధుయాష్కి, డి. విఠల్‌రావు, డి.శ్రీధర్‌బాబు, ఇంద్రకరణ్‌రెడ్డి, బీఎస్పీ సభ్యుడు ఎల్. రాజారావు, ఎంఐఎం తరుపున మహమ్మద్ మోజంఖాన్ ఉన్నారు. వైఎస్‌తో పాటు మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, షబ్బీర్ అలీ ప్రధానిని కలిసిన బృందంలో ఉన్నారు.

## మాట ఇచ్చి తప్పారు!

### మహారాష్ట్ర వైఖరిని వివరించిన అఖిలపక్షం

బాబ్లీని నిలిపివేస్తామంటూ మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి మాట ఇచ్చి తప్పిందని ప్రధాని మన్మోహన్‌సింగ్ దృష్టికి ప్రతిపక్ష పార్టీల నేతలు తెలియజేశారు. ఒక ప్రాజెక్టుపైన మరో ప్రాజెక్టు నిర్మిస్తూ... రాష్ట్రానికి లభించవలసిన నీటిని మహారాష్ట్ర తీసుకుపోవడానికి చేస్తున్న ప్రయత్నాలను వారు వివరించారు. ఈ ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయకుంటే అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాలు మరింత తీవ్రస్థాయికి చేరుకునే ప్రమాదం ఉందని నేతలందరూ వివరించారు. కాగా, వారు చెప్పిన అన్ని విషయాలను శ్రద్ధగా విన్న ప్రధానమంత్రి తగిన చర్య తీసుకొంటామని హామీ ఇచ్చారు.

## సుప్రీం కోర్టు ముందు సాక్ష్యాధారాలు కూడా చూపలేదు

బాబ్లీ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టు ఎదుట రాష్ట్ర ప్రభుత్వం సరైన సాక్ష్యాధారాలు చూపనందుకే తీర్పు మహారాష్ట్రకు అనుకూలంగా వచ్చింది. గోదావరి నదీ జలాల వినియోగం గురించి 1983-84 నుండి 2004-05 వరకు మాత్రమే నెలవారీ నదీ ప్రవాహ వివరాలు సమర్పించడం రాష్ట్ర ప్రభుత్వం చేసిన మరొక తప్పిదం. మహారాష్ట్ర ప్రభుత్వం 150 టీఎంసీలు వివిధ అక్రమ ప్రాజెక్టుల ద్వారా వాడుకుంటున్న వివరాలను సుప్రీంకోర్టు ముందు సాక్ష్యాధారాలతో ఉంచలేదు. మహారాష్ట్ర నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టుల వివరాలను తెలుగుదేశం పార్టీ ఫోటోలతో సహా సాక్ష్యాధారాలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసినా వాటిని సుప్రీంకోర్టు ముందు ప్రవేశపెట్టలేదు. పోచంపాడు రిజర్వాయర్‌లో అంతర్ భాగంగా మరొక డ్యాంను నిర్మించడం తప్పు అనే సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించలేదని తీర్పులోని పేరా 55లో తెలిపింది. బాబ్లీపై పర్యవేక్షణ కమిటీ వేశారు. దానివల్ల ఎలాంటి ప్రయోజనం లేదు.

# 'మహా జులుం'

**నెత్తురు చిందిన బాబ్లీ ఆందోళన**

**టీడీపీ కార్యకర్తలను చితకబాదిన మహారాష్ట్ర పోలీసులు**

**ఆంధ్ర సరిహద్దుల్లోకి వచ్చి మరీ మరాఠా పోలీసుల దౌర్జన్యం**

**150 మందికి తీవ్ర గాయాలు**

**నాయకుల అరెస్టు... ఔరంగాబాద్ జైలుకు తరలింపు**

**బెయిల్ తీసుకోము, బాబ్లీని చూసేంతవరకు కదలం: దేవేందర్‌గౌడ్**

నీటికోసం జరిగిన ఉద్యమం నెత్తురోడింది. ఆంధ్ర, మహారాష్ట్ర సరిహద్దు యుద్ధభూమిగా మారింది. బాబ్లీ ప్రాజెక్టును సందర్శించేందుకు వెళ్లిన తెలుగుదేశం బృందంపై మరాఠా లాఠీ విరిగింది. నాందేడ్ జిల్లా కలెక్టర్, ఎస్పీ సమక్షంలోనే మహారాష్ట్ర పోలీసులు ఎలాంటి హెచ్చరికలు లేకుండానే విచక్షణారహితంగా లాఠీచార్జి చేశారు. ఆందోళనాకారులు చెట్టుకొకరు పుట్టకొకరుగా పొలాల వెంబడి పరుగులు తీసినా వదిలిపెట్టలేదు. వందలాది మంది కార్యకర్తలను ఆంధ్ర సరిహద్దులోకి తరిమితరిమి కొట్టారు. రోడ్డు పక్క ముళ్లకంపలో పడిన వారిని కూడా చావబాదారు. పలువురి కాళ్లు, చేతులు విరగగా, మరికొందరికి తలలు పగిలాయి. పదుల సంఖ్యలో వాహనాలు ధ్వంసమయ్యాయి. తక్కువ సంఖ్యలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు ఈ గొడవ మొత్తానికి సాక్ష్యంగా విలిచారు. గోదావరిపై మహారాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న బాబ్లీ ప్రాజెక్టును ముట్టడించేందుకు మంగళవారం తెలుగుదేశం నేతలు దేవేందర్‌గౌడ్, ఎమ్మెల్యేలు నాగం జనార్ధన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీదేవి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నాయకులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, తీగల కృష్ణారెడ్డి, వేణుగోపాలాచారి, రాథోడ్‌రమేష్, నాయకత్వంలో కార్యకర్తలు దండుగా బయలుదేరారు. వీరివెంట దాదాపు 300 వాహనాల్లో తెలుగుదేశం కార్యకర్తలు కూడా వస్తున్నారన్న సమాచారంతో మహారాష్ట్ర ప్రభుత్వం ముందుగానే 144 సెక్షన్ నింబంధనలను విధించి, రాష్ట్రంలోకి ఎవరినీ రానీయకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఆదిలాబాద్ జిల్లా మథోల్ మండలం ఉర్రెల్లి గ్రామం

> **మహారాష్ట్ర పోలీసులు ఎలాంటి హెచ్చరికలు లేకుండానే విచక్షణారహితంగా లాఠీచార్జి చేశారు. ఆందోళనాకారులు చెట్టుకొకరు పుట్టకొకరుగా పొలాల వెంబడి పరుగులు తీసినా వదిలిపెట్టలేదు.**

లాఠీ చార్జిలో 50 మంది గాయపడగా దాదాపు 20 మందికి తీవ్రగాయాల య్యాయి. గాయపడిన వారు చికిత్సకోసం ఎవరికి వారు నిర్మల్, నిజామాబాద్ ఆస్పత్రులకు వెళ్లారు.

## ఎస్పీ ఆదేశాల బేఖాతరు

తమ పోలీసులు ఆంధ్ర భూభాగంలో ప్రవేశించార్న వాస్తవాన్ని గుర్తించి నాందేడ్ ఎస్పీ ఫతేసింగ్ పాటిల్ వారిని వెనక్కి పిలిపించారు. మైకులో ఆయన పదేపదే కోరినా పోలీసులు లాఠీలు ఝుళిపించడం ఆపలేదు. దాంతో ఆయన నేను నాందేడ్ ఎస్పీని ఆదేశిస్తున్నా.. పోలీసులు వెనక్కు రావాలి. ముందుగా నిర్దేశించిన చోటకు చేరాలని కఠినంగా చెప్తే తప్ప పోలీసులు వెనక్కి తగ్గలేదు. సరిహద్దులో లాఠీచార్జి జరగడంతోపాటు, తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో నాందేడ్ డీఐజీ ఎస్పీ గుప్తా హుటాహుటిన సంఘటా స్థలాన్ని చేరుకున్నారు. బలగాలను వెనక్కి రమ్మని ఆదేశించారు. అప్పటికే కిలోమీటరు దూరంలో ఉన్న దేవేందర్‌గౌడ్‌తోపాటు ఇతర టిడిపి ఎమ్మెల్యేలు సరిహద్దుకు చేరుకున్నారు. అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్ రాధేశ్యాం, ఎస్పీ ఫతేసింగ్, ఎంపీడీబీ పాటిల్‌తో వాగ్వివాదానికి దిగారు. లాఠీచార్జికి కారణం ఏమిటని నిలదీశారు. అక్రమంగా ప్రాజెక్టుల కడుతూ, అదేమని నిలదీస్తే దాడులకు దిగడం ఏం పద్దతని దేవేందర్‌గౌడ్ మహారాష్ట్ర అధికారులను నిలదీశారు.

**బాబ్లీని సందర్శించే వరకు వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదని దేవేందర్‌గౌడ్, తెలుగుదేశం నేతలు బైఠాయించడంతో మహారాష్ట్ర పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని ధర్మాబాద్‌లోని ఐటిఐకి తరలించారు.**

### నేతల అరెస్టు..

బాబ్లీని సందర్శించే వరకు వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదని దేవేందర్‌గౌడ్, తెలుగుదేశం నేతలు బైఠాయించడంతో మహారాష్ట్ర పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని ధర్మాబాద్‌లోని ఐటిఐకి తరలించారు. సామరస్యంగా వ్యవహరించాలని ఒక పక్క కోరుతూనే మరోపక్క అకారణంగా దాడులకు దిగుతూ మహారాష్ట్ర అధికారులు బెదింపు ధోరణిని ప్రదర్శించారని దేవేందర్‌గౌడ్ ఆరోపించారు. ఉమ్మడి పర్యటన అయితే తప్ప బాబ్లీ వద్దకు అనుమతించబోమని మహారాష్ట్ర అధికారులు చెప్తున్నారని ఈరోజో రేపో మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాము సిద్ధమన్నారు. లేని పక్షంలో తమకే బాబ్లీ వద్దకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర పోలీసులు ఆంధ్రప్రదేశ్‌లోకి చొరబడి లాఠీచార్జీ చేయడం దారుణమని ఇందుకు బాధ్యులైన నాందేడ్ ఎస్పీ, కలెక్టర్‌పై కేసులు పెట్టాలని నాగం జనార్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో దేవేందర్‌గౌడ్,నాగం జనార్ధన్,

పయ్యావుల కేశవ్, జి. సాయన్న,ఎర్రబెల్లి దయాకర్, శ్రీదేవి, దూళ్లిపాళ్ల నరేంద్రకుమార్, అచ్చెన్నాయుడు, నరేందర్‌రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, హరీశ్వర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, మండవ వెంకటేశ్వరరావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాలాచారి, ఎంపీ ఆకారపు సుదర్శన్ తదితరులున్నారు.

## ఔరంగాబాద్ జైలుకు నేతలు

బాబ్లీ ప్రాజెక్టును పరిశీలించడానికి వెళ్లిన టీడీపీ నేతలను అరెస్ట్ చేసిన మహారాష్ట్ర పోలీసులు వారిని ఎక్కడికి తరలించాలన్న విషయంలో చాలాసేపు ఏ విషయాన్ని తేల్చుకోలేకపోయారు. చివరికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విలాస్‌రావు దేశ్‌ముఖ్‌తో మాట్లాడాక వారిని నాందేడ్ మేజిస్ట్రేట్ వద్ద హాజరుపరిచి ఔరంగాబాద్ జైలుకు తరలిస్తున్నామన్నారు కానీ చివరకు అరెస్టయిన తెదేపా నేతలను ఏ కోర్టులో హాజరు పరచాలి, ఎక్కడికి తీసుకెళ్లాలి అన్న విషయంపై మహారాష్ట్ర పోలీసులు మల్లగుల్లాలు పడ్డారు. దీంతో దాదాపు ఐదున్నర గంటలు నేతలందరినీ ధర్మాబాద్ ఐటీఐ కళాశాలలో ఉంచారు. అక్కడ నాందేడ్ ఐజీ ఎస్.పి.గుప్తా, కలెక్టర్ రాధేశ్యామ్ మోపుల్వార్, ఎస్పీ ఫతేసింగ్ పాటిల్ తదితరులు చర్చించారు. అరెస్టు అయిన వారి వివరాలు తీసుకుని కొందరిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. తమను బాబ్లీ పరిశీలనకు పంపిచేంతవరకు అక్కడి నుంచి వెళ్లేదిలేదని దేవేందర్‌గౌడ్ నేతృత్వంలోని ముఖ్య నాయకులు భీష్మించారు. దీంతో అధికారులు ప్రభుత్వ ఉన్నతాధికార్లను, ముఖ్యమంత్రి విలాస్‌రావ్ దేశ్‌ముఖ్‌నూ పలుమార్లు సంప్రదించారు. చివరికి జైలుకు పంపాలని నిర్ణయించాక, ఏ జైలుకు అన్న విషయంపై నేతలకు, అధికారులకు మధ్య మరోసారి మంతనాలు జరిగాయి. ధర్మాబాద్‌కు 90 కి.మీ దూరంలోని నాందేడ్ జైలుకు పంపాలని తెదేపా నేతలు కోరారు.

> **తమను బాబ్లీ పరిశీలనకు పంపిచేంతవరకు అక్కడి నుంచి వెళ్లేదిలేదని దేవేందర్‌గౌడ్ నేతృత్వంలోని ముఖ్య నాయకులు భీష్మించారు. దీంతో అధికారులు ప్రభుత్వ ఉన్నతాధికార్లను, ముఖ్యమంత్రి విలాస్‌రావ్ దేశ్‌ముఖ్‌నూ పలుమార్లు సంప్రదించారు.**

అయితే నాందేడ్ జైలులో వసతులు సమస్య ఉందనీ, అరెస్టయిన వారిలో ఎమ్మెల్యేలు, వీఐపీలు ఉండడం వల్ల అక్కడికి తీసుకెళ్లడం కుదరదని పోలీసులు చెప్పారు. 950 కి.మీ దూరంలోని ఔరంగాబాద్ జైలు సౌకర్యంగా ఉంటుందని నచ్చచెప్పారు. చివరికి రాత్రి 7.45 గంటలకు నేతలందరినీ వారితోపాటు వచ్చిన వోల్వో బస్సులోనే నాందేడ్‌కు తరలించారు. అక్కడ మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చి

ఔరంగాబాద్ జైలుకు తరలిస్తున్నామన్న ప్రచారాన్ని చేశారు. ఆ సందర్భంలో కొన్నిసార్లు ఫోటోలు తీసుకోవడానికి,నాయకులతో మాట్లాడటానికి కూడా పోలీసులు మీడియాను అనుమతించలేదు. నాందేడ్ మేజిస్ట్రేట్ వద్ద హాజరపర్చేందుకు తరలిస్తుండగా మీడియాపై, అక్కడికి వచ్చిన అభిమానులపై మహారాష్ట్ర పోలీసులు రుసరుసలాడారు. అరెస్టయిన నేతల్లో తెదేపా శాసనసభ ఉపనేతలు దేవేందర్‌గౌడ్, నాగం జనార్ధన్‌రెడ్డిలతో పాటు ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, వేం నరేందర్‌రెడ్డి, కె. అచ్చెన్నాయుడు, సీనియర్ నేత వేణుగోపాలాచారి, రాజ్యసభ సభ్యుడు ఎ. సుదర్శన్, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి, మాజీమంత్రులు ఇ.పెద్దిరెడ్డి, మండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఉన్నారు. మొత్తం 68 మంది అరెస్టయినట్లు పేర్లు రాసినప్పటికీ చివరికి 16 మంది మిగిలారు. అనారోగ్య కారణాలతో నాగం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలై హైదరాబాద్ వెళ్లిపోయారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీదేవి తదితరులు కూడా వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలయ్యారు.

> **బాబ్లీ వ్యవహారంపై తెలుగుదేశం శాసనసభ్యుల అరెస్టు వ్యహారం రాజకీయంగా ముగిసింది. మహారాష్ట్ర పోలీసులు నిర్భంధంలోకి తీసుకొని ఎలాంటి కేసులు పెట్టకుండానే బుధవారం నాడు వదిలిపెట్టారు.**

## సత్రంలో గడిపిన నేతలు

బాబ్లీ వ్యవహారంపై తెలుగుదేశం శాసనసభ్యుల అరెస్టు వ్యహారం రాజకీయంగా ముగిసింది. మహారాష్ట్ర పోలీసులు నిర్భంధంలోకి తీసుకొని ఎలాంటి కేసులు పెట్టకుండానే బుధ వారం నాడు వదిలిపెట్టారు. సాయంత్రం వారంతా నిజామా బాద్‌కు చేర్చారు. ఎమ్మెల్యేల అరెస్టుపై మహారాష్ట్ర పోలీసులు ఓ సంపూర్ణ నాటకాన్నే ప్రదర్శించారు. బాబ్లీ సందర్శన సందర్భంగా టీడీఎల్పీ ఉపనాయకుడు దేవేందర్‌గౌడ్, ఎంపీ ఎ సదుర్శన్, మాజీమంత్రులు పెద్దిరెడ్డి, మండవ వెంకట్యేరవరావు, ఎమ్మెల్యేలు హరీశ్వర్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్, జి. సాయన్న, అచ్చెన్నాయుడు, నరేందర్, పయ్యావుల కేశవ్, నరేంద్ర, ఉమామహేశ్వరరావు, మాజీమంత్రి వేణుగోపాలాచారి, మాజీఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డిలను ధర్మాబాద్ సరిహద్దులో అదుపులోకి తీసుకున్న పోలీసులు ఒక ఐటిఐ భవనంలో బుధవారం రాత్రి వరకు ఉంచారు. సెక్షన్ 135 కింద కేసులు నమోదు చేసి నాందేడ్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామని తొలుత చెప్పారు. అక్కడి నుంచి ఔరంగాబాద్ జైలుకు తరలిస్తున్నామని వారికి వివరించారు. కానీ నాందేడ్ వెళ్లే సరికి బుధవారం రాత్రి 11.30 అయింది. మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుచుతున్నామని అక్కడే వదలి వెళ్లిపోయారు. మరుసటి రోజు మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో కేసులు నమోదు చేయడం లేదు. మీరు వెళ్లిపోవచ్చు అని పోలీసులు వారికి చెప్పారు. తమను ఎందుకు తీసుకొచ్చినట్టు

ఎందుకు వదిలి వేస్తున్నారని నిలదీశారు. బాబ్లీ సందర్శిస్తామన్నా అక్కడ ఉత్కంఠ పరిస్థితి ఉందని చెప్పి పోలీసులు సాయంత్రం నాలుగు గంటలకు ధర్మాబాద్ సరిహద్దులో వదిలి వెళ్లారు. అక్కడి నుంచి ఎమ్మెల్యేల బృందం బస్సులో నిజామాబాద్ మీదుగా హైదరాబాద్ బయలుదేరింది. అరెస్టు అంటూ మహారాష్ట్ర పోలీసులు మాటలాడారని అటూఇటూ తిప్పారని దేవేందర్‌గౌడ్ నిజామాబాద్‌లో విమర్శించారు.

12-4-2007

## 5 జిల్లాలో బంద్

బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణాన్ని సందర్శించేందుకు వెళ్లిన నేతలపై మహారాష్ట్ర పోలీసులు జరిపని లాఠీఛార్జికి నిరసనగా... తెదేపా ఇచ్చిన బంద్‌కు ప్రజలు మద్దతు ఇవ్వడంతో ఉత్తర తెలంగాణలోని 5జిల్లాల్లో జనజీవనం స్తంభించింది. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, నల్గొండ జిల్లాల్లో బంద్ ప్రభావం సంపూర్ణంగా కనిపించింది. జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. తెదేపా కార్యకర్తలు మహారాష్ట్ర పోలీసుల దిష్టిబొమ్మల్ని దహనం చేశారు.

## ధర్నాతో దద్దరిల్లిన సరిహద్దు

ఎక్కడైతే తమపై మహారాష్ట్ర పోలీసులు విరుచుకుపడ్డారు.. అదే ప్రాంతంలో 24 గంటలు కాకముందే తెదేపా నేతలు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. పెద్దసంఖ్యంలో తరలివచ్చిన కార్యకర్తలు ధర్నాకు ఉపక్రమించారు. ఇది ప్రశాంతంగానే సాగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్త, ఎమ్మెల్సీ చుక్కా రామయ్య పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తడం దేశానికి శ్రేయష్కరం కాదని, మహారాష్ట్ర పోలీసులు అతిగా స్పందించి బాబ్లీ వివాదాన్ని మరింత జఠిలం చేశారని వ్యాఖ్యానించారు.

# కేంద్రం ఆదేశాలు అమలు కావాల్సిందే

## బాబ్లీపై అఖిలపక్షం

బాబ్లీ పనులు తక్షణం ఆపాలన్న కేంద్రం ఆదేశాలు అమలుకాకపోతే తిరిగి పోరుబాట పట్టాలని అఖిలపక్ష సమావేశం నిర్ణయించింది. గోదావరి నదిపై మహారాష్ట్ర నిర్మిస్తున్న మరో పది సాగునీటి ప్రాజెక్టులను కూడా అడ్డుకోవాలని అభిప్రాయపడింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీలతోనూ మాట్లాడాలని సూచించింది. ప్రభుత్వం స్పందించని పక్షంలో రెండుమూడు రోజుల్లో మరోసారి సమావేశమై వ్యూహం ఖరారు చేసుకోవాలని నిర్ణయించింది. సారూప్యం ఉన్న అంశాలపై సమిష్టిగా, వీలుకాని చోట ఎవరికీ వారుగా ప్రజలను చైతన్యపరచి ఉద్యమింపచేయాలని తీర్మానించింది. తెలుగుదేశం ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి సీపీఐ, సీపీఎం, సీసీఐ (ఎంఎల్ – న్యూడెమోక్రసీ) పార్టీల నేతలు హాజరయ్యారు. తాము రాబోమని టీఆర్ఎస్ మొదటే ప్రకటించగా, తమ గైర్హాజరీకి కారణాలు వివరిస్తూ కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు లేఖ పంపారు. బీజేపీ వస్తుందన్నవల్ల తాము రావడం లేదని ఎంఐఎం పేర్కొన్నట్లు తెదేపా నేతలు చెప్పారు. అయితే, బీజేపీ కూడా గైర్హాజరైంది.

> **సారూప్యం ఉన్న అంశాలపై సమిష్టిగా, వీలుకాని చోట ఎవరికీ వారుగా ప్రజలను చైతన్యపరచి ఉద్యమింపచేయాలని తీర్మానించింది.**

మహారాష్ట్ర ప్రభుత్వం తన ఆదేశాలు పాటించకపోతే కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 356 కింద ఆదేశాలు జారీ చేయాలని తెదేపా నేతలు స్పష్టంచేశారు. బాబ్లీపై సుప్రీంకోర్టు విచారణతో ఉన్న కేసుకు సంబంధించి కేంద్రంతోపాటు కేంద్ర జలసంఘం కోర్టుకు తమ అభిప్రాయం తెలపాలన్నారు. ఎస్ఆర్ఎస్పీ పరీవాహక ప్రాంతంలో బాబ్లీ వ్యతిరేక పోరాట సమితిని స్థాపించి కళారూపాల ద్వారా ప్రజల్లో చైతన్యం తేవాలని సూచించారు. ప్రజాపథంలో భాగంగా ప్రతి గ్రామంలో తీర్మానాలు చేసి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలని పేర్కొన్నారు. బాబ్లీపై కేసులో రైతులనూ భాగస్వాములను చేయాలని కోరారు. సీపీఐ శాసనసభాపక్ష పార్టీ నేత చాడ వెంకటరెడ్డి మాట్లాడతూ, తన పార్టీ అనుబంధ రైతుసంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామన్నారు. సమస్యపై ఏకాభిప్రాయం ఉన్న వారంతా ఈ అంశంలో కలిసివస్తే బాగుటుందని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవులు వ్యాఖ్యానించారు.

# ఢిల్లీలో 'బాబ్లీ'పై మహాధర్నా

## దద్దరిల్లిన జంతర్‌మంతర్

బాబ్లీ వివాదాన్ని పరిష్కరించడం చేతకాకపోతే ప్రధాని మన్మోహన్‌సింగ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ నేతలు డిమాండ్‌చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న బాబ్లీని అడ్డుకోవడంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అసమర్థ వైఖరికి నిరసనగా ఢిల్లీలో పార్టీ నిర్వహించిన మహాధర్నాలో నేతలు ముగింపు ప్రసంగాలు చేశారు. తెలంగాణా ప్రజల కష్టనష్టాలను పరిష్కరిస్తానని పలుసంద ర్భాల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఆ ప్రాంత ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేశారని చంద్రబాబు విమర్శించారు. పార్లమెంట్‌కు దగ్గర్లోని జంతర్‌మంతర్ వద్ద సరిగ్గా ఉదయం పది గంటలకు మహాధర్నా ప్రారంభమైంది. సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగిన ఈ ధర్నాలో వివిధ తెలంగాణ జిల్లాల నుంచి వచ్చిన కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. బాబ్లీపై పార్టీ ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలు సోమవారం తెల్లవారుజామున 2గంటల ప్రాంతంలో ఢిల్లీ చేరుకుంది. తిరిగి ఉదయం 9 గంటల ప్రాంతంలో చంద్రబాబు నేతృత్వంలోని కార్యకర్తలు ఇక్కడి ఐటిఐ నుంచి భారీ ప్రదర్శనగా జంతర్‌మంతర్ వద్దకు చేరుకున్నారు. సుమారు 3 కి.మీ పొడవున సాగిన ఈ ప్రదర్శనలో టీడీపీ అగ్రనేతలు పాల్గొన్నారు.

> **మహారాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న బాబ్లీని అడ్డుకోవడంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అసమర్థ వైఖరికి నిరసనగా ఢిల్లీలో పార్టీ నిర్వహించిన మహాధర్నాలో నేతలు ముగింపు ప్రసంగాలు చేశారు.**

### కాంగ్రెస్ ఎప్పుడొచ్చినా తెలుగువారికి కష్టాలే..

కేంద్రంలోను, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చిన ప్రతిసారీ తెలుగు ప్రజలకు కష్టాలే ఎదురయ్యాయని తన ముగింపు ప్రసంగంలో చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. టిడిపి ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ యాత్ర జరపడం ఇది మూడోసారని, ప్రాజెక్టుల అనుమతుల కోసం ఒకసారి, ఎన్‌టిఆర్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించినప్పుడు మరోసారి హస్తిన వచ్చి సమస్యలను పరిష్కరించుకున్నట్లు ఆయన వివరించారు. బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం వల్ల తెలంగాణా ప్రాంతం ఎడారిగా మారిపోవడం తథ్యమన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో, మహారాష్ట్రలో

కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా సమస్యను పరిష్కరించడంలో పార్టీ అధిష్టానం తీవ్రంగావిఫలమయిందని విమర్శించారు. సమస్య పరిష్కారం పట్ల చిత్తశుద్ధి ఉంటే యుపిఏ ఛైర్‌పర్సన్, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ వెంటనే జోక్యం చేసుకొని మహారాష్ట్రను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మన్మోహన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి విలాస్‌రావ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్‌ను ఎంపిక చేసింది సోనియానే అన్న విషయం ప్రపంచానికి తెలుసునని వాఖ్యానించారు. 2004 ఎన్నికల ప్రచారంలోను, 2005లో జరిగిన జాతీయ ప్లీనరీలోనూ తెలంగాణా సమస్యలపై సోనియాగాంధీ మొసలి కన్నీరు కార్చారని, మాయమాటలు చెప్పి అనంతరం తెలంగాణా ప్రజలను మోసం చేశారని తీవ్రంగా విమర్శించారు.

బాబ్లీ వివాదానికి రాజకీయ పరిష్కారమే శరణ్యమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఈ సమస్యపై సోనియాగాంధీ వద్దకు వెళ్లడానికి కూడా తమకు నామోషీ ఏమీ లేదన్న విషయాన్ని గతంలోనే స్పష్టం చేసినట్లు తెలిపారు. బాబ్లీపై అఖిలపక్షంగా వెళ్లి తాము ఇటీవల కలిసినప్పుడు కొద్ది రోజుల్లో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోనూ సమావేశం ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చిన ప్రధాని నేటి వరకూ నెరవేర్చలేదని చెప్పారు. రెండు రాష్ట్రాల మధ్య వచ్చిన వివాదాన్ని పరిష్కరించడంలో ప్రధాని మన్మోహన్ పూర్తి అసమర్థంగా వ్యవహరించారని విమర్శించారు. పార్లమెంటరీ పార్టీ నేత ఎర్రంనాయుడు, కేంద్ర వైఖరిపై నిప్పులు చెరిగారు. పలువురు నేతల ప్రసంగాలు ఆకట్టుకొన్నాయి.

## నిర్లక్ష్యం వద్దు: నిపుణుల హెచ్చరికలు

బాబ్లీపై నిర్లక్ష్యం వద్దని, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని నీటిపారుదల రంగ నిపుణులు హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ నిపుణులు అనంతరాములు, ప్రభాకరారవు, వెంకట్రామయ్య, వరంగల్ ఆర్ఈసీ మాజీ ప్రొఫెసర్ పాండు రంగారావులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ***'ఇది అత్యవసర పరిస్థితి. యుద్ధ ప్రాతిపదికన దీనిపై పోరాడాలి. రాజకీయ పక్షాలు ఆ బాధ్యత తీసుకోవాలి'*** అని పేర్కొన్నారు. గోదావరి జలాల్లో మహారాష్ట్ర వాటా 60 టీఎంసీలైతే, ఇప్పటికే 30 టీఎంసీలు వినియోగిస్తోందని వెల్లడించారు. బాబ్లీ దీనికి అదనమని చెప్పారు. బాబ్లీని పూర్తిగా కూలగొట్టాలని ఆర్ఈసీ మాజీ ప్రొఫెసర్ పాండురంగారావు పిలుపునిచ్చారు.

# శ్రీరాం సాగర్‌కు ముప్పు

## కాపాడుకోవడానికి తెగిద్దాం... దేవేందర్ పిలుపు

తెలంగాణలో చేపట్టిన అన్ని సాగునీటి ప్రాజెక్టుల స్థాయి తగ్గించడమో, జలాలకు ఇతర ప్రాంతాలకు తరలించడమో ప్రభుత్వం చేస్తోందని టీడీపీ నేత దేవేందర్ గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్‌కు ఎన్నికల్లో పుట్టగతులుం డవని హెచ్చరించారు. సోమవారం బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన మహాధర్నాలో దేవేందర్ గౌడ్ ప్రసంగించారు. ***"కొత్తగా ఆయకట్టు వచ్చేది అనుమానస్పదమే. శ్రీరాంసాగర్ కింద ఉన్న 9లక్షల ఎకరాల ఆయకట్టును రక్షించుకొనేందుకు ఎంతకైనా తెగిద్దాం"*** అని రైతులకు పిలుపునిచ్చాడు. కాంగ్రెస్ ఆరోపి స్తున్నట్లు తాము రాజకీయం చేయడానికి ఢిల్లీకి రాలేదని, ఇది ఎన్నికల సమయం కూడా కాదని దేవేందర్ అన్నారు. ఇరురాష్ట్రాలు మధ్య పరిష్కరించుకోలేని సమస్యలపై జోక్యం చేసుకునేలా కేంద్రంపై ఒత్తిడి తేవడమే తమ లక్ష్యమని చెప్పారు. రెండేళ్ల క్రితం బాబ్లీ నిర్మాణం మొదలైన వెంటనే ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాం. చెక్‌డ్యాం కు ఇంత హడావుడా అంటూ సాగునీటి మంత్రి వ్యాఖ్యానించారు. ఫోటోలను తీసుకువెళ్తే బాబ్లీని ఆపేస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారు. అది ఇంతవరకు నెరవేరలేదని చెప్పారు.

> **తాము రాజకీయం చేయడానికి ఢిల్లీకి రాలేదని, ఇది ఎన్నికల సమయం కూడా కాదని దేవేందర్ అన్నారు. ఇరురాష్ట్రాలు మధ్య పరిష్కరించుకోలేని సమస్యలపై జోక్యం చేసుకునేలా కేంద్రంపై ఒత్తిడి తేవడమే తమ లక్ష్యం**

1984లో పునాదిరాయి చేసుకున్న శ్రీరాంసాగర్ కాలువల తవ్వకం పూర్తి కాకముందే రిజర్వాయర్ ఎండిపోయే పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. 112 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తే పూడికలతో 97 టీఎంసీలకు దిగజారిందని, బాబ్లీని నిర్మిస్తే శ్రీరాంసాగర్ మరో నిజాంసాగర్ అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరతెలంగాణ జిల్లాల పల్లెల్లో కాస్తోకూస్తో మార్పు తెచ్చింది. శ్రీరాంసాగర్. ఇది నిండకపోతే మళ్లీ పాత దారులను వెతుక్కోవాల్సి వస్తుందని అని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకునే అధికారం రాజ్యాంగ పరిరక్షకుడైన ప్రధానికి ఉందని, మహారాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తుంటే ప్రధాని ఉపేక్షిస్తున్నారని ఆయన విమర్శించారు.

**తెలంగాణకు అన్యాయం :** జలయజ్ఞంలో కూడా తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని దేవేందర్ దుయ్యబట్టారు. 600 కిలోమీటర్ల మేర తెలంగాణలో ప్రవహిస్తున్న గోదావరిపై తలపెట్టిన వివిధ ప్రాజెక్టుల సామర్థ్యాన్ని ప్రభుత్వం తగ్గిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేవేళ్ల-ప్రాణహిత పథకాన్ని ప్రతిపాదించింది 160 టీఎంసీలు. వీటిలో 80 టీఎంసీలను 60 ఏళ్ల తర్వాత హైదరాబాద్‌లో తాగునీటి అవసరం కోసం ఇప్పుడే పక్కన పెట్టారు. ఎల్లంపల్లికి గోదావరి ట్రిబ్యునల్ 63 టీఎంసీలిస్తే ప్రాజెక్టును 12 టీఎంసీలకు కుదించారు. చివరికి గోదావరి ఎత్తిపోతల పథకాన్ని 50 టీఎంసీల నుంచి 12 టీఎంసీలకు తగ్గించారు. దుమ్ముగూడెం నుంచి ఏడు ఎత్తిపోతల పథకాల ద్వారా 200 టీఎంసీల గోదావరి నీటిని ఇతర ప్రాంతాలకు తరలించే ప్రణాళికలు రచించి కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. బాబ్లీపై ముఖ్యమంత్రి గట్టిగా చెప్పారు. ప్రధాని మాట్లాడారు. మన ఎంపీలకు చేతకాదు నాయకత్వానికి ఎదురు మాట్లాడరు. అందరికీ ఏదో పనులుంటాయి" అని దేవేందర్ గౌడ్ తీవ్ర స్వరంతో విమర్శలు చేశారు.

## సోనియా జోక్యం అవసరమన్న నేతలు

బాబ్లీకి రాజకీయ పరిష్కారం అవసరమని, ఇందుకు సోనియా గాంధీ జోక్యం చేసుకోవాలని తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, టీడీపీపీ నేత ఎర్రం నాయుడు తదితరులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను నియమించింది సోనియాయేనని అటువంటి అప్పుడు ఆమె ఇరు రాష్ట్రాల మధ్య ఏర్పడ్డ ప్రతిష్టంభనను తొలగించేందుకు చొరవ చూపాలన్నారు. యూపీఏ ఛైర్‌పర్సన్‌గా శ్రీమతి సోనియాగాంధీ.. ఈ వివాదాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎర్రంనాయుడు పేర్కొన్నాడు. తాము బాబ్లీపై ఉభయసభలను స్తంభింపజేసినప్పుడు రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు ఎవరూ మద్ధతు పలకలేదని, ఇది దురదృష్టకరం, గర్హనీయం అన్నారు. ఒకవైపు ఈ సమస్యపై తాము అవిశ్రాంతంగా పోరాడుతుంటే.. కాంగ్రెస్ నేతలు మాత్రం పున:రంకిత సభల్లో బిజీగా ఉన్నారని కడియం శ్రీహరి విమర్శించారు. రైతులు కష్టాల్లో ఉంటే కాంగ్రెస్ నేతలు వేడుకలు జరుపుకోవడం సరికాదని పలువురు తెదేపా నేతలు పేర్కొన్నారు.

# పార్లమెంట్‌లో బాబ్లీ ప్రకంపనలు

బాబ్లీ ప్రకంపనలు రాజధాని ఢిల్లీ వీధులతో పాటు పార్లమెంట్‌లోనూ హోరెత్తాయి. ఉభయ సభలనూ కుదిపివేశాయి. ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తెదేపా సభ్యులు రెండు సభలనూ స్తంభింపజేశారు. సమస్య పరిష్కారానికి ప్రధాని తక్షణం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్రకు చెందిన శివసేన, కాంగ్రెస్ సభ్యులు టీడీపీ సభ్యులతో వాగ్వాదానికి దిగడం, నినాదాల హోరుతో తీవ్ర గందరగోళం నెలకొంది. టీడీపీ వాదనకు సమాజ్‌వాదీ పార్టీ, అన్నా డీఎంకే పార్టీ ఎంపీలు మద్దతు పలికారు. భోజన విరామం ముందుకు పలుమార్లు వాయిదా వేసినా పరిస్థితులు అదుపులోకి రాకపోవడంతో ఉభయ సభలు వాయిదా వేశారు. ప్రశ్నోత్తరాల కార్యక్రమం రద్దు చేసి బాబ్లీ అంశం చేపట్టాలంటూ ఉభయ సభల్లోనూ టీడీపీ సభ్యులు నోటీసులు ఇచ్చారు. ప్రశ్నోత్తరాలను చేపట్టేందుకు సభాపతులు సిద్ధమవగానే లోక్‌సభలో ఎర్రన్నాయుడు, రాజ్యసభలో రావుల చంద్రశేఖరరెడ్డి బాబ్లీ అంశాన్ని లేవనెత్తారు. మహారాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బాబ్లీ ప్రాజెక్టుతో తెలంగాణ జిల్లాలు ఎడారిగా మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాబ్లీకి వ్యతిరేకంగా వేలమంది రైతులు ఢిల్లీలో ఈ రోజు ఆందోళన చేస్తున్నారు.

> **మహారాష్ట్రకు చెందిన శివసేన, కాంగ్రెస్ సభ్యులు టీడీపీ సభ్యులతో వాగ్వాదానికి దిగడం, నినాదాల హోరుతో తీవ్ర గందరగోళం నెలకొంది. టీడీపీ వాదనకు సమాజ్‌వాదీ పార్టీ, అన్నా డీఎంకే పార్టీ ఎంపీలు మద్దతు పలికారు.**

ధర్నా కోసం టీడీపీ నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి తరలివచ్చారని వారు వివరించారు. ఇటీవల అఖిలపక్ష బృందం కలిసినప్పుడు ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులతో 3 రోజల పాటు సమావేశాలు ఏర్పాటు చేస్తామని ప్రధాని మన్మోహన్ హామీ ఇచ్చారు. కానీ అలాంటిదేమీ జరుగలేదు. మరోవైపు మహారాష్ట్ర శరవేగంగా ప్రాజెక్టు పనులు చేస్తుంది. గోదావరిపై బాబ్లీతో పాటు పది ప్రాజెక్టులకు అక్రమంగా నిర్మిస్తుందని ఆరోపించారు. లోక్‌సభలో ఎర్రన్నాయుడు ఈ అంశాన్ని లేవనెత్తిన సమయంలో టీడీపీ ఎంపీలు జగన్నాథ్, ఆదికేశవనాయుడు, పి. చలపతిరావు, సభా మధ్యలోకి దూసుకెళ్లి యూపీఏ, మహారాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు ప్రారంభించారు.

అయితే సభా మధ్యలోకి దూసుకొచ్చి జగన్నాథ్‌తో వాదనకు దిగారు. ఇద్దరు తమతమ రాష్ట్రాలకు అనుకూలంగా వాదనలు వినిపించడంతో తీవ్రస్థాయి వాగ్వాదం జరిగింది. మహారాష్ట్రకు చెందిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శరద్‌పవార్ సభలోనే ఉన్నప్ప టికీ మౌనంగా కూర్చొన్నారు. అదే రాష్ట్రానికి చెందిన ఇతర మంత్రులు సూర్యకాంత్ పటేల్, మాణిక్‌రావులు మాత్రం తెదేపా బాబ్లీ అంశాన్ని లేవనెత్తడాన్ని తప్పుబట్టారు. రాష్ట్ర పరిధిలోని అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తడం సరికాదని వాదించారు. పరిస్థితిని గమనించిన స్పీకర్ సభను రెండు సార్లు వాయిదా వేశారు. భోజన విరామం అనంతరం కూడా మరో పావుగంట వాయిదా వేసి చూశారు. అప్పటికీ టీడీపీ సభ్యులు చర్చకు గట్టిగా మరుసటి రోజుకు వాయిదా వేశారు.

## 'ప్రధాని క్షమాపణలు చెప్పాలి'

బాబ్లీ ప్రాజెక్టు ఉదంతాన్ని రాజకీయం చేయొద్దని ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై తెలుగుదేశం తీవ్రంగా స్పందించింది. తెలుగువారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడారని ఆరోపించింది. పార్లమెంట్ ఎదుట ధర్నా నిర్వహించింది. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ 'ప్రధాని మహారాష్ట్రను సమర్థించేటట్లు మాట్లాడడం సరికాదు. రెండు రాష్ట్రాల మధ్య వివాదం ఏర్పడినప్పుడు సకాలంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని, జరుగుతున్న నిర్మాణాలను నిరోధించాలని కోరడం మేం చేయడం తప్పా? దీన్ని రాజకీయం అంటారా? దీనికి ప్రధానమంత్రి క్షమాపణలు చేప్పాలి అంటూ... తెలుగుదేశం నేతలు డిమాండ్ చేశారు.

## బాబ్లీకి గేట్లు పెట్టకున్నా నష్టమే

బాబ్లీ ప్రాజెక్టుకు గేట్లు పెట్టకపోయినా తెలంగాణకు నష్టమేనని దేవేందర్ గౌడ్ అన్నారు. మే24న కుటుంబసభ్యులతో తిరుమలకు వచ్చిన సందర్భంగా... ఓ అతిథి గృహాన్ని ప్రారంభించి, దైవదర్శనం తరువాత విలేకరులతో మాట్లాడారు. ఎస్సారెస్పీలో స్పిల్ లెవల్ ఉంటేనే బాబ్లీ ప్రాజెక్టులో 60 టీఎంసీల నీరు ఉంటుందని ఆయన అన్నారు. బాబ్లీతో తెలంగాణకు తీరని నష్టం వాటిళ్లుతోందని హెచ్చరించినా కాంగ్రెస్ సర్కార్ పెడచెవిన పెడుతోందన్నారు. చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం బాబ్లీ వివాదాన్ని కోర్టు బయట పరిష్కరించాలని సూచించారు. బాబ్లీకి వ్యతిరేకంగా ఆందోళనలు చేయటంలో వెనక్కి తగ్గేది లేదని దేవేందర్ గౌడ్ స్పష్టం చేశారు.


ill leave only
er Babli visit'
ఇదేం
రాజకీయం!
entre asked to intervene
Babli project issue
SR flays lathicharge
వదిలిపెట్టం!
ప్రధాని మన్మోహన్
క్షమాపణచెప్పాలి
లేదంటే పోరుబాట
బాబ్లీ బీభత్సం
M'rashtra cops beat u
Babhali-bound TD m
5 జిల్లాల్లో
బంద్ ప్రశాంతం
బాబ్లీ పనులు వెంటనే ఆపండి



అక్రమ ప్రాజెక్టు ఆనవాళ్లు... రాష్ట్ర సరిహద్దుకు అవతల.. అక్రమంగా నిర్మాణమవుతున్న బాబ్లీ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న దేవేందర్ గౌడ్ బృందం.



నిర్ధారణ మహారాష్ట్ర ప్రభుత్వం దొంగచాటుగా... నదీ గర్భంలో అక్రమంగా బాబ్లీ నిర్మాణం చేస్తున్నదని నిర్ధారణకు వచ్చిన దేవేందర్ గౌడ్, ఇతర నేతలు




**అసెంబ్లీ వేదికగా** రాష్ట్ర అసెంబ్లీలో బాబ్లీ అంశాన్ని లేవనెత్తిన తెలుగుదేశం శాసనసభ పక్షం



**ప్రాణాలర్పిస్తాం...** ప్రాణాలు అర్పించైనా సరే.. బాబ్లీని అడ్డుకుంటాం.. తెలంగాణను కాపాడుకుంటా అంటూ బాబ్లీ వద్ద ధర్నా చేస్తున్న దేవేందర్ గౌడ్, ఇతర ప్రముఖ నేతలు



**పోలీసు ప్రతాపం** బాబ్లీ ప్రాజెక్టును సందర్శించడానికి వెళ్లిన దేవేందర్ గౌడ్ నేతృత్వంలో తెదేపా బృందాన్ని అడ్డుకున్న మహారాష్ట్ర పోలీసులు



**ధిక్కరింపు...** మహారాష్ట్ర పోలీసుల ఆంక్షలను లెక్కచేయకుండా... మోహరించిన నాయకులు, కార్యకర్తలు



'మహా' జులుం లాఠీలతో విరుచుకుపడిన మహారాష్ట్ర పోలీసులు.. పలువురికి తీవ్ర గాయాలు. ఉద్రిక్తత



నిరసన మహారాష్ట్ర పోలీసుల క్రౌర్యాన్ని నిరసిస్తూ దీక్షకు దిగిన దేవేందర్ గౌడ్, ఇతర నేతలు



**వెనక్కు తగ్గం..** బాబ్లీ నిర్మాణం నిలుపుదల చేసేవరకు పోరాటం ఆగదని స్పష్టం చేసిన దేవేందర్ గౌడ్, ఇతర నేతలు



**కేంద్రం జోక్యం తప్పదు ..** రాష్ట్ర ప్రయోజనాలను కాలరాస్తున్న మహారాష్ట్ర దుర్మార్గంపై కేంద్రం స్పందించాలంటూ మీడియా ద్వారా డిమాండ్ చేస్తున్న దేవేందర్ గౌడ్



**ఫొటో ప్రదర్శన** బాబ్లీతో సహా 14 అక్రమ ప్రాజెక్టుల నిర్మాణపు పనుల ఫోటోలను వీక్షిస్తున్న అఖిలపక్ష నేతలు



**పరిశీలన** ఎస్సారెస్పీ ఆయకట్టుకు ప్రమాదం తెచ్చిన బాబ్లీని పరిశీలిస్తున్న చంద్రబాబు, దేవేందర్‌గౌడ్, నాగం తదితరులు



**కదంతొక్కిన నేతలు**

బాబ్లీ వల్ల తెలంగాణ ప్రాంతానికి ఏర్పడిన ముప్పుపై ఉదాసీనత చూపిన కేంద్ర వైఖరిని నిరసిస్తూ.. దేశ రాజధానిలో కదంతొక్కిన తెదేపా అగ్రనాయకత్వం






**దేశం దృష్టిని ఆకర్షించిన ఉద్యమం**

జంతర్ మంతర్ వేదికగా దేశ రాజధానిలో జరిగిన బాబ్లీ వ్యతిరేక ఉద్యమంలో నేతల ప్రసంగాలు యావత్ దేశాన్ని ఆకర్షించాయి. పార్లమెంట్‌లో సైతం ప్రకంపనలు సృష్టించాయి



# బడుగువర్గాల సంక్షేమ యాత్ర

సంక్షేమ రాజ్యస్థాపన ప్రభుత్వాల లక్ష్యం కావాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు స్పష్టం చేస్తున్నాయి. జనాభాలో అత్యధిక శాతంగా ఉన్న పేదలు, బడుగు బలహీనవర్గాల వారి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చినప్పుడు మాత్రమే ఆర్థిక అంతరాలు, అసమానతలు తగ్గుతాయి. ముఖ్యంగా సమాజ సంపద సృష్టిలో భాగస్వాములుగా ఉన్న కార్మికులు, పేదల పిల్లలకు విద్యావకాశాలు కల్పించాలి. తరతరాలుగా ఈ వర్గాల వారు విద్యకు దూరమవుతున్నారు. చదువుకుంటున్న కొద్దిశాతం మంది పట్ల కొన్ని ప్రభుత్వాలు చూపుతున్న ఉదాసీనత, కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల చాలా మంది విద్యకు దూరమవుతున్న ఉదంతాలు కోకొల్లలు. ఒకప్పుడు పేదలు, బడుగు బలహీనవర్గాల వారి పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దిన సంక్షేమ వసతి గృహాలు రానురాను నిధుల సమస్యతో ఇతరత్రా కారణాలతో మురికికూపాలుగా మారిపోయాయి.

ప్రభుత్వాల ప్రాధాన్యతలు మారిపోయి ఆర్థికాభివృద్ధి పేరుతో పరిశ్రమలకు వేలకోట్ల రూపాయల రాయితీలు, వసతులు కల్పిస్తూ.. సంక్షేమ హాస్టళ్ల బడ్జెట్‌ను తగ్గించడం ఆనవాయితీగా మారింది. పేరుకే సంక్షేమం తప్ప ఆ వసతి గృహాల్లోని పిల్లలకు సరియైన ఆహారం, ఇతర సదుపాయాలు లేకపోవటం అన్నది పరిపాటిగా మారింది. వందలాది మంది విద్యార్థినులు నాలుగే నాలుగు మరుగుదొడ్లతో సరిపెట్టుకోవాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. కొన్నిచోట్ల స్నానం చేయడానికి నీళ్లు లేక... విద్యార్థులు చెరువులు,కుంటలు వెళ్లి అందులో దిగి ప్రాణాలు పోగొట్టుకున్న విషాద సంఘటనలు జరిగాయి.

సంక్షేమ హాస్టళ్ల పట్ల ఉదాసీనంగా వ్యవహరించటంతో సామాజిక సంక్షోభానికి దారి తీస్తున్న నేపథ్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి.. సంక్షేమ హాస్టళ్ల వసతులను మెరుగుపర్చడానికై.. 2004-09 మధ్య కాలంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఉపనేతగా ఉన్న టి. దేవేందర్‌గౌడ్ చేసిన ' సంక్షేమ హాస్టళ్ల యాత్ర'.. రాష్ట్రంలో పెను దుమారం రేగింది. ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీశాయి. హైకోర్టు, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ వంటి సంస్థలు స్పందించి ప్రభుత్వానికి దిశానిర్దేశం చేశాయి.

# సం'క్షోభ' వసతి గృహాలు

## దయనీయస్థితిలో విద్యార్థులు

**దృశ్యం 1:**

**(సెప్టెంబర్ 19, 2007),** ఆదిలాబాద్‌జిల్లా, నిర్మల్ మండలం, లెఫ్ట్ పోచంపాడు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల. చుట్టూ ప్రహరీగోడలు కానీ, గదికి తులపులుకానీ లేని ఆ గురుకుల హాస్టల్‌లో ఒక విషత్రాచు జరజరా పాక్కుంటే వెళ్లి చీకట్లో కటిక నేలమీద నిద్రిస్తున్న 10వ తరగతి విద్యార్థినులు దివ్య, గంగమణిలను కాటువేసింది. నురగలు కక్కుకుంటూ ఆ అభాగ్య విద్యార్థినులు కొన్ని గంటల్లోనే ప్రాణాలు వదిలారు.

**(జూన్ 30, 2007),** నల్గొండ జిల్లా, కుట్టంగూరు మండలం, ఐతిపాముల ఎస్టీ బాలికల హాస్టల్‌లో పాము కాటుకు స్వాతి అనే గిరిజన బాలిక మృతి.

**(ఆగష్టు 19, 2007),** ఖమ్మం జిల్లా, రామవరం ఎస్టీ బాలుర హాస్టల్‌లో పాముకాటుకు ఇద్దరు విద్యార్థుల మృతి.

**దృశ్యం 2:**

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులోని సాంఘిక సంక్షేమ వసతి గృహం: తెల్లవారు ఝాము 5 గంటల సమయం. వందల సంఖ్యలో బారులు తీరిన విద్యార్థినులు. చూసి న వారికి అక్కడేదో జరగరానిదేదో జరిగిందేమో నన్న అనుమానం. కానీ అక్కడ దాదా పు వెయ్యిమంది విద్యార్థినులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి క్యూలో వేచి ఉన్నారు. 988 మంది విద్యార్థినులు ప్రతిరోజు ఉదయం అక్కడున్న 8 మరుగుదొడ్ల ముందు క్యూలో నుంచోవలసిందే. తమ వంతు వచ్చేసరికి ఎంత సమయం పడుతుందో.. అప్పటికి ఆ కాసిన్ని నీళ్లు ఉంటాయో ఉండవోనన్న బెంగ... భగవంతుడా..ఎందుకు మాకీ నరకం? సిగ్గుతో చితికిపోతూ విద్యార్థినులు ప్రతిరోజూ అనుభవించే చిత్రవధ ఎవరికి పడుతుంది?

**దృశ్యం 3:**

నల్గొండ జిల్లా సూర్యాపేట వసతి సంక్షేమ గృహం. "అన్నంలో తెల్లపురుగులు, నల్ల పురుగులు వస్తున్నాయి.. కుళ్లిన టమోటాలతో కూర వండుతున్నారు.." ఓ విద్యార్థి ఆవేదన. ఆదిలాబాద్ జిల్లా, ఇందారంలోని గురుకులం. ***"అన్నం దొడ్డుంటది.. పురుగలొస్తయి.. హెల్త్ ఖరాబవుతుందనే భయంతో అన్నం తక్కువ తింటున్నాం.."*** రవి అనే విద్యార్థి చెప్పిన చేదు నిజం.

***"పురుగులొస్తే ఏరేసుకుని అన్నం తినమంటున్నారు. ఉప్మా ఏదోగా ఉంటది.. తినబుద్ధికాదు. ఏది తిన్నా వాంతులవుతాయ్.. మోషన్స్ అవుతయ్"*** ప్రకాశం జిల్లాలో ఓ సంక్షేమ హాస్టల్‌లోని ఓ విద్యార్థి అనుభవం. ప్రహరీ గోడలు లేని బందెలదొడ్డెల్లాంటి సంక్షేమ హాస్టళ్లను తమ చిరునామాగా మార్చుకున్న కుక్కలు, పందులు, బర్రెలతోనే అక్కడి విద్యార్థుల సహజీవనం.

**దృశ్యం 4:**

అనేక సంక్షేమ హాస్టళ్లలో కనిపించే సాధారణ దృశ్యం. కప్పుకోవడానికి దుప్పట్లు లేక చలికి ముణగదీసుకున్న విద్యార్థులు. 10 మంది కంటే మించని ఇరుకు గదుల్లో కిక్కిరిసినట్లు విద్యార్థులు. పక్కనే దుర్గంధంతో ఉన్న మరుగుదొడ్లు. కూలడానికి సిద్ధంగా ఉన్న పైకప్పులు. అంటువ్యాధులు మొదలుకుని భయంకరమైన విషజ్వరాలతో విద్యార్థుల మూలుగులు. ఇబ్బందులను ఇష్టంగా భరించాలంటూ వార్డెన్‌ల నీతి వాక్యాలు.భావి భారత ప్రగతి తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుందని చెప్పినవారు సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులను చూస్తే తమ మాటలు ఉపసంహరించుకోక తప్పదు. తైల సంస్కారానికి నోచుకోని జుట్టు, వారం రోజులైనా స్నానం లేని దైన్యం. రోజూ ఆర్థాకలితో అలమటిస్తున్న అస్థిపంజరాల్లాంటి ఆకారాలు.

**దృశ్యం 5:**

హైదరాబాద్‌లో అసెంబ్లీ సమీపంలో లాఠీ దెబ్బలు తింటూ, రక్తం ఓడుతూ పోరాటం చేస్తున్న విద్యార్థులు. వారు టెర్రరిస్టులు కారు.. ఫ్యాక్షనికస్టులు కారు.. సంఘ వ్యతిరేక శక్తులు కారు.. సమాజంలో సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడి చదువుకోవడానికి ప్రభుత్వంపై ఆధారపడిన పేద దళిత గిరిజన బలహీన మైనారిటీ వర్గాల విద్యార్థులు. తమ అవసరాలు తీర్చమని, హాస్టళ్ల సౌకర్యాలు మెరుగుపర చమని, అధ్వాన్న పరిస్థితులు మార్చమని కోరిన పాపానికి వారిని కర్కశంగా, అమానుషంగా, రాక్షసంగా, ఉన్మాదంగా పోలీసులు తలలు పగులగొట్టారు. కాళ్లు విరగొట్టారు, రక్తం చిందించారు.

**దృశ్యం 6:**

విద్యార్థులపై జరిగిన అమానుష పోలీస్ లాఠీచార్జిని హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఇంతటి దారుణమా అని ప్రశ్నించింది. జాతీయ మానవ హక్కుల కమిషన్ సైతం తీవ్రంగా స్పందించింది. సాంఘిక సంక్షేమవసతి గృహాల స్థితిగతు లపై సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. లోకాయుక్త రంగంలోకి దిగింది. సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ తీరు తెన్నుల వివరాలను ఇవ్వాలని సాంఘిక సంక్షేమ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. ప్రభుత్వం ఉలిక్కిపడింది. చర్యలు చేపడతామంటూ ప్రకటించింది. రోజులు గుడుస్తున్నాయి. కానీ అదే కథ. గుండెల్ని పిండేసే వ్యథ.

# సంక్షేమానికి 'సుస్తీ' - చలనం లేని సర్కార్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల్లో సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులు 310 మంది మృత్యువాత పడ్డారు. గత విద్యా సంవత్సరంలోనే ప్రభుత్వ లెక్కల ప్రకారమే 123 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అకాల మరణం పాలయ్యారు. అందులో పౌష్టికాహార లోపంతో అనారోగ్యం పాలై మృతి చెందినవారు, పాముకాట్లకు బలైనవారు, అంటురోగాలకు, విషజ్వరాలకు బలైనవారు, హాస్టల్‌లో స్నానం చేయడానికి నీళ్లులేక స్నానం కోసం చెరువులు, కుంటల్లో మునిగి దుర్మరణం పాలైనవారున్నారు. అంతకంటే దారుణంగా.. శిథిలాలైన హాస్టళ్లలో నివసిస్తూ.. హఠాత్తుగా పైకప్పు కూలడంతో అక్కడే సమాధి అయిపోయిన అభాగ్యులున్నారు. సంక్షేమ హాస్టళ్ల పేరెత్తితే ఇప్పుడు విద్యార్థులు హడలిపోతున్నారు. తమ పిల్లలను హాస్టళ్లకు పంపాలంటే తల్లిదండ్రులు బెదిరిపోతున్నారు. ఈ ఏడాది సంక్షేమ హాస్టళ్ల నుండి పారిపోయిన విద్యార్థుల సంఖ్య 4 వేలు దాటింది.

> **సంక్షేమ హాస్టళ్ల పేరెత్తితే ఇప్పుడు విద్యార్థులు హడలిపోతున్నారు. తమ పిల్లలను హాస్టళ్లకు పంపాలంటే తల్లిదండ్రులు బెదిరిపోతున్నారు.**

రాష్ట్రంలో 8,59,263 మంది విద్యార్థులు 5,384 ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. ఇందులో 1,753 హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు అద్దె భవనాల్లో నిర్వహించబడుతున్నాయి. ఇందులో అనేకం శిథిలావస్థకు చేరాయి. 70% హాస్టళ్లలో మరుగుదొడ్లు, స్నానపు గదుల వంటి మౌలిక సదుపాయాలు లేవు. చుట్టూ కాంపౌండ్ వాల్ లేని హాస్టళ్లు 2 వేలకు పైగా ఉన్నాయి. మరి కొన్నింటికి గోడలు, కిటికీలు లేవు. అపరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన హాస్టళ్లు అడుగడుగునా కనిపిస్తాయి. ఇక హాస్టళ్లలో చెల్లిస్తున్న డైట్ ఛార్జీలను పరిశీలిస్తే 7వ తరగతి లోపు వారికి రూ. 335, ఆపై తరగతులకు రూ. 412 చొప్పున చెల్లిస్తున్నారు. అంటే రోజుకు రూ. 11ల నుండి గరిష్టంగా రూ. 13.50 చొప్పున అందిస్తున్నారు.

ఆశ్చర్యం ఏమిటంటే ప్రభుత్వ పరంగా ఏదైనా విందు ఏర్పాటు చేసినప్పుడు మనిషికి సగటున పెట్టే ఖర్చు రూ. 100 లు. జైలులో శిక్ష అనుభవించే ఖైదీలకు రూ. 35 చెల్లిస్తున్నారు. సామాన్య హొటళ్లలో ఎవరైనా రెండు పూటలా భోజనం, టిఫిన్ చేయాలంటే కనీసం రూ. 60 అవుతుంది. ఆ లెక్కన చూస్తే ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఏ విధంగా అన్యాయం జరుగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. ప్రతి హాస్టల్ విద్యార్థికి కనీసం రోజుకు. 2,600 కేలరీల శక్తినిచ్చే ఆహారం అవసరం

కాగా, ప్రభుత్వం ఇచ్చే డైట్ ఛార్జీల ప్రకారం అందించే ఆహారం వల్ల కేవలం 1000 కేలరీల కంటే తక్కువ శక్తి మాత్రమే లభిస్తోంది. గత 3 సంవత్సరాల్లో ధరలు 300% మేర పెరగగా సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు అనారోగ్యం పాలైతే వారి వైద్యం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించడం లేదు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం 'హెల్త్ కార్డ్స్' ప్రవేశపెట్టి సంక్షేమ హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు క్రమం తప్పకుండా మెడికల్ ఆఫీసర్లు పరీక్షించాలనే నిబంధన అమలు చేసి విద్యార్థి ఆరోగ్యాన్ని పరిరక్షించడం జరిగింది. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం స్వస్తి పలికింది. ఫలితంగా వేలాదిమంది విద్యార్థులు తీవ్రమైన జబ్బులు బారిన పడుతు న్నారు. ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది.

**పవిత్ర భారత రాజ్యాంగం కుల, మత, వర్గ రహితంగా ప్రజలందరికీ చదువుకునే హక్కు కల్పించింది. సమాజంలో అణగారిన వర్గాలు ఉన్నత స్థాయిని చేరుకునేందుకు ప్రభుత్వమే ఉచిత విద్యా సౌకర్యాలను కల్పించాలని నిర్దేశించింది.**

పవిత్ర భారత రాజ్యాంగం కుల, మత, వర్గ రహితంగా ప్రజలందరికీ చదువుకునే హక్కు కల్పించింది. సమాజంలో అణగారిన వర్గాలు ఉన్నత స్థాయిని చేరుకునేందుకు ప్రభుత్వమే ఉచిత విద్యా సౌకర్యాలను కల్పించాలని నిర్దేశించింది. అందుకోసం బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ప్రభుత్వం ప్రాధాన్యతగా స్వీకరించాలని అనేక సందర్భాలలో న్యాయ స్థానాలు సైతం హితవు పలికారు. కానీ మూడున్నర సంవత్స రాల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన రాజ్యాంగ బాధ్యతను విస్మరించి సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డికి పేదలు, బడుగు బలహీనవర్గాలంటే చులకన. అందుకే రాష్ట్ర జనాభాలో 80% కు పైగా ఉన్న షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, వెనుక బడిన తరగతులు మైనార్టీ ప్రజలకు న్యాయంగా అందించాల్సిన సామాజిక, ఆర్థిక ప్రయోజనాలకు గండికొడుతున్నారు.

గత మూడున్నర సంవత్సరాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బడ్జెట్‌లలో భారీగా కోత విధించారు. ముఖ్యంగా సామాజికంగా అణగారిన వర్గాల పిల్లలకు బంగారు భవిష్యత్తు కల్పించాలనే మహత్తర ఆశయంతో ప్రారంభించిన సంక్షేమ వసతి గృహాలు ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అవినీతి కారణంగా నరక కూపాలుగా, మృత్యుకుహరాలుగా మారిపోయాయి. సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే 8.6 లక్షల మంది నిరుపేదలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులను, చదువుకు దూరం చేసి వారి బతు కులను రోడ్ల పాలు చేస్తున్నారు. వారు గొడ్ల చావిళ్లలోనో, హోటళ్లలోనో, కార్మగారాలలోనో బాల కార్మికులుగా మిగిలిపోయేందుకు మార్గాలు చూపిస్తున్నారు.

గత ఏడాది 1,024 ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారు. ఈ ఏడాది మరో 6,600 పాఠశాలల మూసివేతకు రంగం సిద్ధం చేస్తున్నారు. గత మూడున్నర

సంవత్సరాలలో స్కాలర్‌షిప్‌లు, ఫీజులు రీయంబర్స్‌మెంట్‌లు చెల్లించకపోవడంతో లక్షలాదిమంది విద్యార్థులు మధ్యలోనే చదువుకోవడం విమరించుకున్నారు. స్కాలర్‌షిప్‌ల చెల్లింపునకు అర్హతగా తల్లిదండ్రుల వార్షికాదాయాన్ని కేంద్రం రూ. లక్షకు పెంచి 3 సంవత్సరాలు అవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఉత్తర్వులను అమలు చేయకుండా లక్షల మంది దళిత, గిరిజన విద్యార్థులకు అన్యాయం చేస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకుంది. ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్ రూ. 81 కోట్లకు చేరింది. అయితే సంక్షేమ రంగానికి కేటాయించినది రూ. 3096కోట్లు అంటే 3.82% మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వార్షిక ప్రణాళిక రూ. 19,551 కోట్ల నుండి రూ. 30,018 కోట్లకు పెరిగింది. అంటే రూ. 10,467 కోట్లు అదనంగా పెరిగినప్పటికీ సంక్షేమ రంగానికి ఈ ఏడాది రూ. 83 కోట్ల మేర తగ్గించారు. ఇంతకంటే దారుణం, అమానుషం ఏముంటుంది? సంక్షేమ పద్దులలో భారీ కోత విధించి బడుగు బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేయడం తగదని న్యాయస్థానాలు, 'కాగ్' వంటి రాజ్యాంగ వ్యవస్థలు హితవు పలుకుతున్నా రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం లెక్కచేయడం లేదు.

**నిధులకోత, దారి మళ్లింపు వల్ల సంక్షేమ రంగం పూర్తిగా కునారిల్లిపోయింది. కేంద్రం నుంచి అందవలసిన నిధులు రాబట్టడంలో ఘోరంగా వైఫల్యం చెందారు.**

నిధులకోత, దారి మళ్లింపు వల్ల సంక్షేమ రంగం పూర్తిగా కునారిల్లిపోయింది. కేంద్రం నుంచి అందవలసిన నిధులు రాబట్టడంలో ఘోరంగా వైఫల్యం చెందారు. ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తున్న ఫలితంగా విద్యా ప్రమాణాలు పడిపోయాయి. ఉత్తీర్ణతా శాతం తగ్గిపోయింది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల్లో అక్షరాస్యతను పెంచే విద్యా కార్యక్రమాలను నిలిపివేశారు. ఫలితంగా ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల డ్రాపవుట్స్ సంఖ్య పెరిగింది. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య లక్ష్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరు గార్చింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడడం ఈ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. ఈ ప్రభుత్వం షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగలకు ఉద్దేశించిన "ఎస్టీ ప్రత్యేక ఉపప్రణాళిక" (16.2%) నిధులు, **"గిరిజన ప్రత్యేక ఉపప్రణాళిక"** నిధులు (6.6%) దారి మళ్ళించి వేరే పథకాలకు ఖర్చు చేస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడింది. మరోపక్క బీసీ, ఎస్సీ, ఎస్టీ, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం లేదు. రెగ్యులర్‌గా వచ్చే ఉద్యోగాలను భర్తీచేయడం లేదు. ఈ విధంగా ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల సంక్షేమాన్ని బలిచేసింది. ఈ నేపథ్యంలో బడుగు బలహీనవర్గాలకు అండగా నిలబడి వారికి రాజ్యాంగ పరంగా, న్యాయపరంగా అందవలసిన సాంఘిక, ఆర్థిక ప్రయోజనాలను సాధించడానికి నవంబర్ 2 నుంచి తెలుగుదేశంపార్టీ 'బలహీనవర్గాల సంక్షేమ యాత్ర'ను చేపట్టింది.

◆ హాస్టళ్ల సమస్యలపై సమరభేరి

2-11-2007

## ప్రభుత్వ పెత్తందారీ

# పోకడలను ఎండగడతాం : దేవేందర్‌గౌడ్

### బడుగువర్గాల సంక్షేమ యాత్ర ... రాష్ట్రవ్యాప్త పర్యటనలు

రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల వెతలను ప్రత్యక్షంగా తెలుసుకొనేందుకు.. 'బడుగువర్గాల సంక్షేమ యాత్ర' పేరిట ఓ కార్యక్రమాన్ని తెదేపా చేపట్టింది. ***"నవంబరు 2న మొదలయ్యే ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను మేం సందర్శిస్తాం. ఆ హాస్టళ్లలోనే ఉంటాం. అక్కడే పడుకుంటాం. అక్కడి విద్యార్థుల లతో కలిసి భోజనం చేస్తాం. వారి వెతలను ప్రజల దృష్టికి తీసుకొస్తాం. పేద విద్యార్థులపై సర్కారు నిర్లక్ష్య ధోరణిని ఎండగడతాం"*** అని తెదేపా శాసనసభాపక్ష ఉపనేత దేవేందర్‌గౌడ్ చెప్పారు. పార్టీ సీనియర్లు కడియం శ్రీహరి, ప్రతిభా భారతిలతో కలిసి దేవేందర్ గురువారమిక్కడ విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో బడుగు బలహీనవర్గాల సంక్షేమం పూర్తిగా అటకెక్కిందన్నారు. వైఎస్ సర్కారు పెత్తందారీ పోకడలతో, భూస్వామ్య మనస్తత్వంతో, నియంతృత్వ వైఖరిని అవలంభిస్తూ... బలహీనవర్గాల పట్ల కక్షసాధింపుతో వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ***"ఈ ఫ్యూడల్ ప్రభుత్వ పేదల వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో బడుగుల జీవనప్రమాణాలు రోజురోజుకూ పడిపోతున్నాయి. సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులు మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 1400 సంక్షేమ హాస్టళ్లలో కనీసం నీటి సదుపాయం కూడా లేదు. హాస్టళ్లలో సౌకర్యాలు లేక, అనారోగ్యం బారినపడి దాదాపు 220 మంది విద్యార్థులు చనిపోయారు. ఎంత దారుణమిది?"*** అని విమర్శించారు. విద్యార్థులు లేరన్న సాకుతో ప్రభుత్వ పాఠశాలలను సర్కారు ఓ పథకం ప్రకారం మూసేస్తోందన్నారు. సంక్షేమ హాస్టళ్లను కూడా రద్దుచేస్తున్నారని, ఇప్పటికే వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాలో హాస్టళ్లను మూసేశారని తెలిపారు. ఇప్పటికి 1027 ప్రాథమిక పాఠశాలలు

> **నీటి ప్రాజెక్టుల పేరిట రూ. వందల కోట్ల ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారు. విలువైన ప్రభుత్వ భూములను కారు చౌకగా బడా బాబులకు కట్టపెడుతున్నారు. వీటిల్లో ఏ ఒక్క చోట అవినీతిని ఆపినా.. సంక్షేమానికి నిధులొస్తాయి. పేదపిల్లల హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపరచొచ్చు. కాంట్రాక్టర్లపై మీద ఉన్న ప్రేమతో ఇసుమంత కూడా పేదలపై మీకు లేదేం?**
>
> **- దేవేందర్‌గౌడ్**

మూతపడ్డాయని, మరో 6,600 పాఠశాలలను మూసివేసేందుకు రంగం సిద్ధం చేశారని చెప్పారు. కాన్సెప్ట్ స్కూళ్ల పేరుతో విద్యను ప్రైవేటీకరించేందుకు.. పేద పిల్లలకు విద్యను దూరం చేసేందుకు సర్కారు కుట్రపన్నిందని శ్రీహరి ఆరోపించారు. దీన్ని తెదేపా అడ్డుకుంటుందన్నారు.

## సంక్షేమ యాత్ర సందర్భంగా చేసిన డిమాండ్లు

- డైట్ ఛార్జీలను నెలకు కనీసం రూ. 650 కు పెంచాలి.
- యూనివర్సిటీలలో ఆ మొత్తాన్ని రూ. 1000లకు పెంచాలి.
- హాస్టళ్ల నిర్వహణకై ప్రతి హాస్టల్‌కు రూ. 50 వేలు కేటాయించాలి.
- ఎస్సీ,ఎస్టీ ఉపప్రణాళిక అమలుచేయడానికి తక్షణం నోడల్ ఏజన్సీ ఏర్పాటు చేయాలి.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు అన్నింటికి సొంత భవనాలు నిర్మించాలి.
- సంక్షేమ హాస్టళ్ల సిబ్బందిని పూర్తి స్థాయిలో భర్తీ చేయాలి.
- బాలికల హాస్టళ్లకు పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలి.
- హాస్టల్ విద్యార్థుల మరణాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి.
- విద్యార్థులకు వైద్య సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి.
- సంక్షేమ రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి.
- 360 సమీకృత సంక్షేమ వసతి గృహాలు నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క వసతి గృహం కూడా నిర్మించని దృష్ట్యా మొత్తం వసతి గృహాలను వెంటనే నిర్మించడానికి చర్యలు చేపట్టాలి.

# పేదోడి జేబులు కొడుతున్నారు: దేవేందర్ గౌడ్

కాంగ్రెస్ అధికారం చేపట్టిన అనంతరం రాష్ట్రంలో సంక్షేమ రంగం భ్రష్టుపడుతుందని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. శనివారం కర్నూలు జిల్లా నంద్యాలలోని బొమ్మలసత్రం వద్ద ఉన్న ఎస్సీ వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి బాబు వారిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గదులు, మరుగుదొడ్లు, వంటగదిని పరిశీలించి వాటి నిర్వాహణ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో పరిస్థితిని చక్కదిద్దేందుకే పార్టీ ఆధ్వర్యంలో సంక్షేమ యాత్రలు చేపట్టామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సర్కార్‌పై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాబు దాదాపు అరగంట సేపు విద్యార్థులతో సమావేశమయ్యారు. “ మంచినీటి సౌకర్యం లేదు. సరిపడినంత భోజనం వండడం లేదు. ఉదయం అల్పాహారం లేకుండానే పరీక్షలకు వెళ్తున్నాం. పారిశుద్ధ్య వసతులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. గ్యాస్ కనెక్షన్ ఉన్నా కలపనే వాడుతుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం” అని బాబు ముందు వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొందరి నుండి వార్డెన్ డబ్బులు తీసుకుని ప్రవేశం కల్పించారని విద్యార్థులు ఆరోపించారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు రూ.750 ఉపకార వేతనానికి బదులు రూ. 400 మాత్రమే ఇస్తున్నారని వివరించారు. వంటశాలలో అల్పాహారాన్ని బాబు రుచి చూశారు. తాను వచ్చేచంతవరకు అక్కడే ఉన్న వార్డెన్ స్టోర్‌రూం తెరువ మనగానే అదృశ్యమవడం పట్ల బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం జరిగేలా చూస్తానని విద్యార్థులకు బాబు హామీనిచ్చారు. ‘జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం. కాలువలున్నా నీళ్లు రావు. గనుల లీజుల్లో రెండు చేతులా దోపిడీ,ఫించన్లు ఇచ్చి తిండిపై ధరల పెంపు. ఇలా పేదోడి జేబులు కొడుతున్న వైఎస్‌ను ప్రజాకోర్టుకు ఈడ్చండి’ అని తెదేపా శాసనసభాపక్ష ఉపనేత దేవేందర్‌గౌడ్, కడియం శ్రీహరి, మందా జగన్నాథం, పుష్పరాజ్, ప్రతిభా భారతి తదితరులు మహబూబ్‌నగర్, జడ్చర్ల, కల్వకుర్తి, నల్గొండ జిల్లా దేవరకొండల్లో పర్యటించారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే అజెండాగా రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టటానికి పార్టీ సిద్ధమవుతోందని దేవేందర్ గౌడ్ తెలిపారు. పీజీ చదివే విద్యార్థులకు మెస్‌ఛార్జీలు రూ.900కు పెంచుతూ మేనిఫెస్టోలో పేర్కొంటామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రాక్షసపాలన సాగిస్తోందని శాసనసభ మాజీ స్పీకర్ ప్రతిభా భారతి విమర్శించారు.

‘జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం. కాలువలున్నా నీళ్లు రావు. గనుల లీజుల్లో రెండు చేతులా దోపిడీ,ఫించన్లు ఇచ్చి తిండిపై ధరల పెంపు. ఇలా పేదోడి జేబులు కొడుతున్న వైఎస్‌ను ప్రజాకోర్టుకు ఈడ్చండి’

### హాస్టళ్లల్లో నిద్రిస్తే బాధలు తెలుస్తాయి: ఎమ్మెల్యేలకు స్పీకర్ సలహా

సంక్షేమ హాస్టళ్లు మురికికూపాలుగా మారపోయాయని అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో శాసనసభ్యులు తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రతిరోజూ ఏదో ఒక సందర్భంలో చర్చకు తీసుకొస్తున్నందున ఇక నుంచి నెలకు ఒకరోజు హాస్టళ్ళల్లో పిల్లలతోపాటుగా నిద్రచేయాలని స్పీకర్ కె.ఆర్. సురేష్‌రెడ్డి సభ్యులను కోరారు. ముందుగా తాను తన నియోజకవర్గం బాల్కొండలోని ఏదో ఒక హాస్టల్‌ను ఎంపికచేసుకొని ఆకస్మికంగా తనిఖీ చేస్తానని స్పీకర్ ప్రకటించారు. దీనిపై టి.డి.ఎల్.పి. ఉపనాయకుడు, మాజీమంత్రి టి. దేవేందర్‌గౌడ్ స్పందిస్తూ స్పీకర్ సురేష్‌రెడ్డికి నమస్కరిస్తూ ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. నెలలో ఒకరాత్రి విధిగా ప్రతి ఎమ్మెల్యే సంక్షేమ హాస్టళ్ళను సందర్శించి, పిల్లలో కలిసి భోంచేసి, వారితోపాటే నిద్రచేస్తే మెజారిటీ సమస్యలు పరిష్కారమవుతాయని, ఈ విధానాన్ని అందరు ఎమ్మెల్యేలు పాటించే విధంగా ఒక నోట్‌ను పంపించాలని దేవేందర్‌గౌడ్ స్పీకర్‌ను కోరారు.

# సంక్షేమం ఇదేనా?

- పిల్లల భోజనానికి 11 రూపాయలేనా?
- ఖైదీలకు రూ.35 ఇస్తున్నారే!: దేవేందర్ ధ్వజం
- పాలమూరు హాస్టల్లో నేతల రాత్రి మజిలీ

జైళ్లో ఖైదీలకు రోజుకు భోజనం పెట్టడానికి రూ. 35 ఖర్చు చేస్తున్నారు. వాళ్ల కన్నా హీనంగా వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు రూ.11కి మించడం లేదు' అని తెదేపా నేత దేవేందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టులో పర్సెంటేజీలను అడ్డుకున్నా వసతి గృహాల్లోని విద్యార్థుల సమస్యలను తీర్చడానికి వీలు కలుగుతుందని అన్నారు. తెదేపా చేపట్టిన బలహీనవర్గాల సంక్షేమయాత్రలో

**మూడు జిల్లాల్లో యాత్ర**

భాగంగా ఆయన నేతృత్వంలోని పార్టీ బృందం హైదరాబాద్ కాచిగూడలోని వసతి గృహానికి వెళ్లారు. అక్కడి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 'రూ.13కే మూడు పూటల భోజనంతో కడుపునింపుకో మంటున్నారు. 400 మందికి పైగా విద్యార్థులకు మూడు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. మరోవైపు చెల్లింపులు లేవంటూ విద్యుత్ సరఫరాకు గండిపెడుతున్నారు. పారిశుద్ధ్యం లేనేలేదు. అంటువ్యాధులు ప్రబలుతున్నాయి' అని విద్యార్థులు తెదేపా బృందానికి తెలియజేశారు.

అనంతరం దేవేందర్ మాట్లాడుతూ.. కనీస సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్న సంక్షేమ వసతి గృహాలు బ్రహ్మాండంగా నడుస్తున్నాయని ముఖ్యమంత్రి వైఎస్ అనడం హాస్యాస్పదమన్నారు. రాజకీయ ఆరోపణలు మానుకుని వసతి గృహాలను స్వయంగా సందర్శించి, అంతా బాగుందని వైఎస్ నిరూపిస్తే తాము తలపెట్టిన యాత్రకు స్వస్తి పలుకుతామని సవాల్ విసిరారు. 'అధికారమే లక్ష్యంగా.. ఎన్నికల సమయంలో పాదయాత్రలు చేపట్టిన వైఎస్... గద్దెనెక్కాక ఆకాశంలో విహ రిస్తూ.. నేలమీద నడవడమే మరిచిపోయారు. బడుగుల సంక్షే మాన్ని విస్మరించారు' అని విమర్శించారు. ఉపకార వేతనాలు అందించడంలో జాప్యాన్ని నిరోధించాలని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను రూ.1000కి పెంచాలని, శిథిలావస్థలో ఉన్న వసతిగృహాలను ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. మాజీ స్పీకర్ ప్రతిభా భారతి, మాజీ మంత్రులు జేఆర్ పుష్పరాజ్, కడియం శ్రీహరి, తెదేపా రాష్ట్ర ఎస్టీ విభాగం అధ్యక్షుడు రమేష్ రాథోడ్, ఎంపీ మందా జగన్నాథ్, సీనియర్ నేతలు మోత్కుపల్లి నర్సింహులు, మహేందర్‌రెడ్డి, నర్రా రవికుమార్ తదితరులు దేవేందర్‌గౌడ్ వెంట ఉన్నారు.

**రాజకీయ ఆరోపణలు మానుకుని వసతి గృహాలను స్వయంగా సందర్శించి, అంతా బాగుందని వైఎస్ నిరూపిస్తే తాము తలపెట్టిన యాత్రకు స్వస్తి పలుకుతామని సవాల్ విసిరారు.**

## వైఎస్ బలహీన వర్గాల వ్యతిరేకి

ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి బలహీన వర్గాల వ్యతిరేకి అని దేవేందర్‌గౌడ్ విమర్శించారు. ఆయనది పెత్తందారీ మనస్తత్వం కావడం వల్లే బిసిలపై కావాలని నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని ఆరోపించారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లు.. జైళ్లను తలపిస్తున్నాయన్నారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పలు హాస్టళ్లను పరిశీలించారు. అక్కడ విద్యార్థులను కలిసి ప్రత్యక్షంగా సమస్యలను తెలుసుకున్నారు. హాస్టళ్లలో అన్నీ ఇరుకుగదులే. గాలి, వెలుతురు లేవు. ఒక్కో గదిలో140 మంది నుంచి 180 మంది దాకా విద్యార్థులు ఉంటున్నారు. రెండు మూడు స్నానాల గదులు. అంతే సంఖ్యలో మరుగుదొడ్లు ఉన్నాయి. హాస్టళ్ల పరిశీలన అనంతరం స్థానిక ఆర్ అండ్‌బి అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దేవేందర్‌గౌడ్‌తో పాటు టిడిపి నేతలు పాల్గొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో కూడా కొన్ని పొరపాట్లు జరిగి ఉండవచ్చునని అంగీకరించారు. అయితే ఇప్పుడున్న ప్రభుత్వానికి నిధుల కొరత లేదని, కేవలం నిర్లక్ష్యం, చిత్తశుద్ధి లేని కారణంగానే విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రజా

సమస్యలను ప్రజాకోర్టు ముందు ఉంచాలనే ఉద్దేశంతోనే తాము సంక్షేమ యాత్రలను ప్రారంభించామని దేవేందర్‌గౌడ్ చెప్పారు. పాలమూరులోని మూడు హాస్టళ్లను సందర్శించిన వారిలో రావుల చంద్రశేఖరరెడ్డి, నాగం జనార్ధన్‌రెడ్డి కూడా సంక్షేమ బృందం వెంట ఉన్నారు. తెదేపా నేతలంతా బీకేరెడ్డి కాలనీలోని వసతి గృహంలో పిల్లలతో పాటే భోజనం చేశారు. ఇరుకుగదుల్లోనే పిల్లలతో పాటు దేవేందర్ గౌడ్, కడియం శ్రీహరి, నర్సింహులు, పుష్పరాజ్, వర్ల రామయ్యలు రాత్రికి అక్కడే నిద్రకు ఉపక్రమించారు.

## దయనీయ స్థితిలో హాస్టల్ విద్యార్థులు

**చుట్టంచూపు విధులు:** తల్లిదండ్రులను విడిచి వచ్చిన వంద మందికి పైగా విద్యార్థుల సంరక్షణ వార్డెన్ బాధ్యత. అతను కనీసం రోజుకు 12 గంటల పాటైనా విధులు నిర్వర్తించాలి. అయితే 80 శాతం మంది స్థానికంగా ఉండడం లేదు. పట్టణాల్లో నగరాల్లో నివసిస్తూ చుట్టం చూపుగా హాస్టళ్లకు వచ్చిపోతున్నారు. కొందరు వార్డెన్లు సరుకులను అప్పగించకుండా వెళ్లిపోవడంతో విద్యార్థులు పస్తులుండాల్సి వస్తోంది. వార్డెన్ పోస్టులలో 980 ఖాళీగా ఉండగా వీటి భర్తీ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోంది.

**చదువుతో పాటు పనులు:** వసతి గృహాలలో భారీ ఎత్తున సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండడంతో విద్యార్థులు కూడా అక్కడ పనులు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. మొత్తం 3 వేలకు పైగా ఖాళీ పోస్టులుండగా అందులో 650 మందిని ప్రైవేటు సంస్థల ద్వారా నియమింపజేసింది. వీరికే వేతనాలు సక్రమంగా చెల్లించకపోవడంతో పనులు మానేస్తున్నారు. వంట మనుషులు లేని హాస్టళ్లు రాష్ట్రంలో వందకు పైగా ఉన్నాయి. ఆడపిల్లల హాస్టళ్లకు మహిళలే వార్డెన్‌గా ఉండాలి. కానీ సగానికి పైగా హాస్టళ్లకు మగ వార్డెన్‌లే ఉంటున్నారు. వాచ్‌మెన్, ఇతర పోస్టుల్లో కూడా మగవారే ఉండటంతో అనర్థాలు జరుగుతున్నాయి.

**కాస్మటిక్ ఛార్జీలు పెరగడం లేదు:** నెలకు రెండు సబ్బులు, కొబ్బరినూనె, పౌడర్, రిబ్బన్లు తదతరాలన్నీ రూ.25లో కొనాలి. ఇప్పుడున్న ధరలతో పోలిస్తే రెండు సబ్బులు కూడా రావు. ఇప్పుడున్న ధరల ప్రకారం ఇవన్నీ కొనాలంటే కనీసం రూ.70 కావాలి. ఏళ్ల నుంచీ కాస్మటిక్ ఛార్జీలు పెంచలేదు. క్షవరం చేయించుకొనేందుకు నెలకు రూ.5 ఇవ్వడం మరిచేపోయారు. దుప్పట్లు అందక చలికి వణుకుతున్నారు.

# సంక్షేమ హాస్టళ్లను మెరుగుపర్చే వరకు రాజీలేని పోరాటం

## బహిరంగసభలో దేవేందర్ గౌడ్

## సభకు తరలివచ్చిన గిరిజనులు

హాస్టళ్లలో విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలని, వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెదేపా చేపట్టిన బలహీనవర్గాల సంక్షేమ యాత్రకు ఘనస్వాగతం లభించింది. మహబూబ్‌నగర్ నుంచి నల్గొండ జిల్లా దేవరకొండలో ప్రవేశించింది. కొండభీమపల్లి వద్ద తెదేపా నాయకులను పెద్దఎత్తున కార్యకర్తలు ఆహ్వానించారు. దేవరకొండలో రాత్రి అయినా జనం అక్కడినుండి వెళ్లలేదు. సభా ముగింపు వరకు చప్పట్లు, కేరింతలతో సభికులు అదే ఉత్సాహాన్ని కొనసాగించారు.

### జైళ్లకంటే అధ్వానంగా హాస్టళ్లు: దేవేందర్‌గౌడ్

***"మూడున్నరేళ్ల పాలనతో ముదిరిపోయిన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి హైకోర్టు, లోకాయుక్త అంటే భయం లేదు.. జాతీయ మానవ హక్కుల సంఘం అంటే బెదురులేదు.. ఇక, లాభం లేదు.. ఆయనను ప్రజాకోర్టుకు ఈడుస్తాం.. ప్రజలే తీర్పిస్తారు"***.. అని తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు దేవేందర్‌గౌడ్ హెచ్చరించారు. బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఏమాత్రం ఉపయోగకరంగా లేవని పార్టీ నాయకులు ప్రభుత్వంపై ఎదురుదాడి చేశారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం గురించి, వారి పిల్లలకు మెరుగైన విద్య, వైద్యం, బాగోగులు, బతుకు దెరువు చూపేందుకు ఆలోచించాలి. కానీ, ఇవేవీ పట్టించుకోని ముఖ్యమంత్రి కేవలం పర్సంటేజీల కోసం కాంట్రాక్టర్లను మాత్రం బాగా చూసుకుంటున్నారని దేవేందర్‌గౌడ్ విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన పాదయాత్రలో ఈ రాష్ట్ర ప్రజలకు ఏకంగా 140 దాకా హామీలు ఇచ్చిన వైఎస్ వాటిని ఇప్పుడు గాలికి వదిలేశారన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయంలో రాత్రికి రాత్రి రూ.400 కోట్లు కమీషన్లు మింగిన ఘనులని దుయ్యబట్టారు. జలయజ్ఞాన్ని వదిలిపెట్టి ఇప్పుడు భూములపై పడ్డారు. రూ.8 వేల కోట్ల విలువైన భూములు ఇప్పటికే విక్రయించారు. తర్వాత భూమి లోపలి గనులనూ వదిలిపెట్టడం లేదు. వైఎస్ తన కుటుంబసభ్యులకు విలువైన గనులు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఈ కష్టాలన్నీ తీరాలంటే ముఖ్యమంత్రిని ప్రజాకోర్టుకు ఈడ్వడం మినహా మరో గత్యంతరం లేదని వ్యాఖ్యానించారు. సంక్షేమరంగానికి నిధులు పెంచే వరకు రాజీలేని పోరాటం

చేస్తామని హెచ్చరించారు. గిరిజన నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి రమణా నాయక్‌తో లంబాడీ భాషలో మాట్లాడించారు. స్థానిక సర్పంచి అలంపల్లి నర్సింహతో మాట్లాడించి స్థానికంగా ప్రాబల్యం పెంచే ప్రయత్నాలు చేశారు. కాంగ్రెస్‌పై విమర్శలకు జనం నుంచి భారీగా స్పందన వచ్చింది. లంబాడీలు టూక్రీతో ప్రతిభా భారతిని, గొర్రె కాపరులు దేవేందర్‌గౌడ్‌కు గొంగడి, తలపాగాతో సన్మానించారు. దేవరకొండలో బహిరంగసభలో ముగిసిన అనంతరం దేవేందర్‌గౌడ్ నేతృత్వంలోని తెలుగుదేశం నాయకుల బృందం పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సందర్శించింది.

## ఆశ్రమపాఠశాలలో బస

బహిరంగసభ అనంతరం యాత్ర బృందంలోని దేవేందర్‌గౌడ్‌తో పాటు కడియం శ్రీహరి తదితరులు దేవరకొండ మండలం గాజీనగర్‌లోని ఆశ్రమ పాఠశాలలో బసచేశారు. విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో అసౌకర్యాలను, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు లేకపోవడంతో ఆరుబయటకు వెళ్లాల్సి వస్తోందని విద్యార్థిని రేఖ వారి దృష్టికి తీసుకొచ్చింది. అనంతరం దేవేందర్‌గౌడ్, కడియం శ్రీహరిలతో పాటు, నాయకులు గుత్తా సుఖేందర్‌రెడ్డి, బడుగుల లింగయ్యయాదవ్, రమణానాయక్, మోత్కుపల్లి నర్సింహులు, ఎం.కె రత్నం, ఆలంపల్లి నర్సింహ విద్యార్థుల మధ్య కూర్చొని భోజనం చేశారు. విద్యార్థులు పడుకునే గదులను పరిశీలించారు. ఒకే గదిలో దాదాపు 10 నుంచి 20 మంది విద్యార్థులు ఉంటున్నట్లు ఈ సందర్భంగా వారు గుర్తించారు. ఆ తర్వాత విద్యార్థులు నిద్రించే గదుల్లోనే నేతలు పడుకున్నారు. సి.ఐ మనోహర్, ఎస్.ఐ శ్రీనివాస్ స్పెషల్ పార్టీ పోలీసులతో గట్టి భద్రతా చర్యలను చేపట్టారు.

**హాస్టళ్లకు పర్యవేక్షక కమిటీల్లేవు:** ప్రభుత్వ హాస్టళ్ల నిర్వాహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు కావాలి. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలి. కానీ కాంగ్రెస్ పాలనలో అవి మొక్కుబడిగా మారాయి. విద్యార్థి కమిటీలను వేయడం మరిచారు. హాస్టళ్లను అధికారులు దత్తత తీసుకోవాలని, వారానికోసారి వాటిని సందర్శించాలని వారితోనే భోజనం చేసి బస చేయాలనే ప్రభుత్వం ఆదేశాలు ఎక్కడా అమలులో లేవు. జిల్లా కలెక్టర్లు సైతం తమ పర్యటనల్లో హాస్టళ్లపై దృష్టి సారించాలని సూచించినా శ్రద్ధ చూపే వారే లేరు. ఫలితంగా హాస్టళ్ల నిర్వహణ అధ్వాన్నంగా మారి.. అందులోని విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ సతమతమవుతున్నారు.

# ప్రభుత్వ నిధులు పప్పు బెల్లానికి కూడా సరిపోవు

## హాస్టళ్ల తీరుపై దేవేందర్‌గౌడ్

శాసనసభాపక్ష ఉపనేతగా, టిడిపి రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు తూళ్ళ దేవేందర్‌గౌడ్ తెలంగాణ జిల్లాలో తొలివిడత బలహీనవర్గాల సంక్షేమ యాత్రలో భాగంగా ఆయన దేవరకొండ మండలం గాజీనగర్ ఆశ్రమ పాఠశాలలో రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా ఆయన 'వార' దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ముఖ్యాంశాలు...

- **సంక్షేమ యాత్ర ఉద్దేశ్యాలు ఏమిటి, ప్రచారం, రాజకీయ లబ్ధి కోసమేనంటూ వస్తున్న విమర్శలపై మీ స్పందన?**
- వసతిగృహాల సమస్యలను పరిష్కరించడంలో భాగంగా, ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకే బలహీనవర్గాల సంక్షేమ యాత్రను నిర్వహిస్తున్నాం. వసతిగృహాల సమస్యలపై ప్రభుత్వానికి హైకోర్టు చీవాట్లు పెట్టినా, జాతీయ మానవ హక్కుల కమీషన్ నోటీసులు జారీ చేసినా చలించకపోవడం దారుణం. సమస్యల కోసం పోరాటాలు చేస్తున్నప్పుడు ఓర్వని వారు విమర్శలు చేయడం సహజమే. సమస్యల కోసమే యాత్ర నిర్వహిస్తున్నామని ప్రజలకు తెలుసు.
- **మీ యాత్రలో భాగంగా నిర్వహిస్తున్న బహిరంగ సభలకు వేలాదిగా ప్రజలు తరలిరావడం ఎలాంటి అనుభూతిని కలిగిస్తుంది?**
- ప్రజలు భారీగా తరలి వస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలతో ప్రజలు విసిగివేసారనడానికి సభలకు హాజరవుతున్న ప్రజలే నిదర్శనం. జనప్రభంజనం చూసి కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడ్తున్నాయి.
- **వసతిగృహాల సమస్యలను తీర్చడంలో భాగంగా ప్రభుత్వం రూ.35 కోట్ల నిధులు కేటాయిస్తూ జీవో జారీచేయనుంది. అదనంగా మరో రూ.45 కోట్లు విడుదలకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ మీరు యాత్ర నిర్వహించడం వెనుక?**
- ప్రభుత్వం విడుదల చేయాలనుకుంటున్న నిధులు పప్పు బెల్లానికి కూడా సరిపోవు. మేం కోరేది ఒకటే వసతి గృహాల్లో సమస్యలను సమగ్రంగా పరిష్కరించడమే. వసతిగృహాలకు పక్కాభవనాలు నిర్మించడంతో పాటు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలను పెంచడం వంటివి.

## దేవేందర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# దుప్పట్ల పంపిణీ : దేవేందర్ గౌడ్

**వసతి గృహాల్లో విద్యార్థులు చలికి వణికిపోతున్నారు... దుప్పట్లిచ్చి ఆదుకోండి.. స్వచ్ఛంద సంస్థలకు వినతి**

***"ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు చలికి చచ్చిపోతున్నారు. కప్పుకోవడానికి దుప్పట్లు కూడా లేవు. వారికి దుప్పట్లు అందించేందుకు మీకు తోచిన సాయం చేయండి. ఇది రాజకీయాల కోసం చెప్పడం లేదు. నా హృదయంలోంచి మాట్లాడుతున్నాను."*** అని టీడీపీ ఉపనేత టి. దేవేందర్ గౌడ్ స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని టీడీఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా సొంత నియోజకవర్గం మేడ్చల్‌లోని 19 వసతి గృహాల్లో ఉన్న 1,321 మంది విద్యార్థులకు ***"దేవేందర్ ట్రస్ట్"*** ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులను సైతం వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకోసం కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌ను కూడా ఇందులో భాగస్వామ్యం చేయించే విషయమై పార్టీ అధినేత చంద్రబాబుతో చర్చిస్తానని చెప్పారు. వసతిగృహాల్లోని దుర్భర పరిస్థితులను వివరించేందుకు బడుగుల సంక్షేమ యాత్రలో భాగంగా తాను వసతి గృహాల్లో నిద్రించినా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడలేదని ఆరోపించారు. ***"విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం వద్ద డబ్బుల్లేవా?"*** అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించనందునే ఈ విన్నపం చేస్తున్నట్లు దేవేందర్ తెలిపారు.

## వైద్య సేవలు మృగ్యం

ఒక్కో హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు అందించే వైద్య సేవలకు గానూ ప్రభుత్వ బడ్జెట్ రూ. 100 మాత్రమే. ఈ సొమ్ము ఒక విద్యార్థికి ఒక్కసారి జ్వరం వస్తే వైద్యం చేయించడానికి సరిపోవడం లేదు. అనారోగ్యం కారణంగా వందలాది మంది హాస్టల్ విద్యార్థులు మృత్యువాత పడ్డారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు కూడా వైద్యం అందక విద్యార్థులు ఇంటిబాట పడుతున్నారు. ప్రతీ హాస్టలులో ప్రభుత్వ వైద్యసిబ్బంది ద్వారా ప్రతినెలా విధిగా వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నా.. ఎక్కడా అమలు జరగడం లేదు.

# నిధులెందుకు ఖర్చు పెట్టలేదు?

## 'వసతి గృహాల'పై ఎలుగెత్తిన విపక్షం.. శాసనసభ నుంచి నిష్క్రమణ

రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని నిరసిస్తూ ప్రతిపక్షాలు మంగళవారం శాసనసభ నుంచి నిష్క్రమించాయి. శాసనసభలో ప్రధాన ప్రతిపక్షం ఉపనాయకుడు దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 2000 సంక్షేమ వసతి గృహాల్లో తాగడానికి మంచినీరు లేదని, 1700 వసతి గృహాలను సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నడిపిస్తున్నారని తెలిపారు. కొన్ని చోట్ల ఒక్కోగదిలో 60 మంది గొర్ల మందల్లాగా ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాలుగా ధరలు పెరిగినా ఒక్కో విద్యార్థి భోజనానికి రూ.11 ఇస్తున్నారు. వసతి గృహాల్లో రోగాలు వచ్చి 310 మంది పిల్లలు చనిపోయారు. వైద్యులు పరీక్ష చేశారని చెబుతున్నారు. వాస్తవంగా చూస్తే వసతి గృహాల్లో స్నానాల గదులు కూడా లేవు. చదువుకోవాలనే ఆశతో వస్తున్న పిల్లలకు అన్నీ ఇబ్బందులే. ఇప్పటికే 8.50 లక్షల మంది పిల్లలకు మాత్రమే వసతి గృహాల్లో అవకాశం దొరికింది. చాలా మంది చదువు కోవడానికి అవకాశాలు లేక ఎదురుచూపులు చూస్తు న్నారు. గిరిజన వసతి గృహాలకు వెళ్లినప్పుడు మూడు రోజుల పాటు కరెంటు లేదని పిల్లలు చెప్పారు. దీనిపై ముఖ్యమంత్రితో సమాధానం చెప్పించాలి అని స్పీకర్‌ను కోరారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా? ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో జిల్లాలు తిరుగుతున్నారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ నింబోలి అడ్డలో ఉన్న వసతిగృహంలో ఒక్కసారిరాత్రిపూట ఉండాలి అని సూచించారు. ప్రభుత్వం వివిధ పథకాల కింద ఖర్చు చేస్తున్న మొత్తంలో కొంత కేటాయిస్తే వసతి గృహాల్లో మరుగుదొడ్లు కట్టించవచ్చున్నారు.

> వసతి గృహాల్లో స్నానాల గదులు కూడా లేవు. చదువుకోవాలనే ఆశతో వస్తున్న పిల్లలకు అన్నీ ఇబ్బందులే. చాలా మంది చదువు కోవడానికి అవకాశాలు లేక ఎదురుచూపులు చూస్తు న్నారు. గిరిజన వసతి గృహాలకు వెళ్లినప్పుడు మూడు రోజుల పాటు కరెంటు లేదని పిల్లలు చెప్పారు.

సిపిఎం సభ్యులు నోముల నర్సింహయ్య మాట్లాడుతూ ఎనభై శాతం మంది ప్రజల సమస్య అయిన వసతి గృహాల సౌకర్యాల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రజా వ్యతిరేక చర్చేనంటూ సహచరులతో సభ నుంచి వెళ్లిపోయారు. సిపిఐ సభ్యుడు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వసతి గృహాల నిర్వహణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కొరవడిందన్నారు.



వసతిగృహాల విద్యార్థులు
చలిలో విలవిల
చావబాదారు
'క్షోభ' వసతి గృహాలు
నిర్లక్ష్యానికి అసలైన ఆనవాళ్లు
దయనీయ స్థితిలో విద్యార్థులు
ఆందోళన బాటపడుతున్నా...
చలనంలేని సర్కారు
సంక్షేమానికి
చావుదెబ్బ
హాస్టళ్ల నిర్వహణ, కాస్మొటిక్
చావుదెబ్బ
స్కాలర్'షిప్' మునక
లక్ష పరిమితి వాగ్దానం బుట్టదాఖలు
ఈ విద్యా సంవత్సరంలోనూ పాత పాటే
ఈ ఏడాది 5.15 లక్షల మందికి అర్హత
కావాల్సిన బడ్జెట్ రూ. 500 కోట్లు
కేటాయించింది రూ. 284 కోట్లు
సంక్షేమం ఇదేనా?
వసతి లేని గృహాలు!
స్కాలర్'షిప్' మునక
చీకట్లో చదువులు



**స్ఫూర్తి**

రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్‌కు ఘననివాళులు అర్పించి ఆయన స్ఫూర్తితో సంక్షేమయాత్రకు స్వీకారం చుట్టిన దేవేందర్ గౌడ్. ఆయన యాత్రకు సంఘీభావం ప్రకటించి యాత్రలో పాల్గొన్న కడియం శ్రీహరి, మోత్కుపల్లి, మందా జగన్నాథం, జెఆర్ పుష్పరాజ్, రమేశ్ రాథోడ్ , కిషన్‌రెడ్డి తదితరులు





**వెతలు** పేరుకు సంక్షేమమే తప్ప... అంతా సంక్షోభమే... దుస్తులు ఉతుక్కోవడానికి, స్నానం చేయడానికి మంచినీరు లేదని వసతి గృహంలోని విద్యార్థులు దేవేందర్‌గౌడ్‌కు వివరిస్తున్న దృశ్యం.





**దయనీయం...** వసతి గృహాల ఆవరణలోనే నిలిచిన మురికి నీటిని పరిశీలిస్తున్న దేవేందర్ గౌడ్.




**అమానవీయం...**

తలుపులు ఊడిన వసతి గృహంలో వీధి కుక్కల స్వైరవిహారం. సంక్షేమ హాస్టల్‌లో నెలకొన్న అమానవీయ పరిస్థితులను బాధతో పరిశీలిస్తున్న దేవేందర్ గౌడ్.



**పరిశీలన** సహచర నేతలతో, కార్యకర్తలతో కలిసి సంక్షేమ హాస్టళ్ల యాత్రలో పాల్గొన్న ఉద్యమ సారథి.



**ఆరా!** హాస్టల్‌లోని వసతులపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుంటున్న దేవేందర్ గౌడ్




**చైతన్యం** సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై దేవేందర్ గౌడ్ చేపట్టిన పాదయాత్రలో పెద్దసంఖ్యలో పాల్గొన్న ప్రజలు.




**అభివాదం** సంక్షేమయాత్రలో భాగంగా ప్రజలకు అభివాదాలు తెలియజేస్తున్న దేవేందర్ గౌడ్, ఇతర నేతలు.



**స్పందన** దేవేందర్ గౌడ్ చేపట్టిన సంక్షేమయాత్రకు లభించిన అనూహ్య ప్రజాస్పందన.



**నిలదీద్దాం** పేద విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వంపై సమరశంఖం పూరించిన దేవేందర్ గౌడ్, ఇతర నేతలు.



**న్యాయం జరగాలి...** పేద విద్యార్థులకు న్యాయం చేసే వరకు పోరాటం ఆగదని ప్రభుత్వానికి హెచ్చరిక. చిత్రంలో దేవేందర్ గౌడ్‌తో పాటు శ్రీమతి ప్రతిభా భారతి, కడియం శ్రీహరి, నాగం జనార్ధన్ రెడ్డి



**ఇదా సంక్షేమం?** అతిథి గృహంలోని విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న దేవేంద్రన్న.



**దయనీయం..** సౌకర్యాలేమితో సతమతమవుతూ ఎవరికి చెప్పుకోవాలో తెలియని దయనీయపరిస్థితుల్లో ఉన్న విద్యార్థినులు.. వారికి ధైర్యం చెబుతున్న దేవేందర్ గౌడ్.



**సంక్షేమ స్పెషల్** వసతి గృహంలో విద్యార్థులకు పెడుతున్న ఉడికీఉడకని అన్నాన్ని పరీక్షిస్తున్న దేవేందర్ గౌడ్. చిత్రంలో మందా జగన్నాథ్, మోత్కుపల్లి నర్సింహులు తదితరులు.



**ఎలా చెప్పాలి?** వసతి గృహంలో తమకు ఎదురవుతున్న సమస్యల్ని ఏకరువు పెడుతున్న విద్యార్థినులు.



**ఆరుబయటే..** ఆరుబయటే భోజనం చేస్తున్న విద్యార్థులను పరామర్శిస్తున్న దేవేందర్ గౌడ్



**ఆడపడుచుల అభిమానం** దేవేంద్రన్నకు అభిమానంతో జొన్న రొట్టెలు అందిస్తున్న ఆడపడుచులు



**ఆలకించండి సారూ...** తమ ఇబ్బందులను సమస్యలను దేవేందర్ గౌడ్‌కు తెలియజేస్తున్న బంజారా మహిళలు



**పెత్తందారీ పోకడలు ఎండగడదాం...**

నల్గొండ జిల్లా దేవరకొండ సభలో పాలకుల పెత్తందారి పోకడలను ఎండగడదాం అంటూ నినదించిన దేవేందర్ గౌడ్.. బహిరంగ సభకు పోటెత్తిన జనం. చిత్రంలో శ్రీమతి ఉమామాధవరెడ్డి , గుత్తా సుఖేందర్ రెడ్డి తదితరులు.





**సమస్యల స్వాగతం** సంక్షేమ హాస్టల్‌ను సందర్శిస్తున్న దేవేందర్ గౌడ్



**అరకొర సదుపాయాలు** వసతి గృహం కంటే కారాగారమే మేలేమో అన్నట్లు ఉన్న విద్యార్థుల గది...



**చేదు నిజాలు** వసతి గృహాన్ని పరిశీలించిన దేవేందర్‌గౌడ్.. వెలుగుచూసిన చేదు నిజాలు.



**పారిశుద్ధ్యలేమి?** ఎక్కడ చూసినా పారిశుద్ధ్యలేమి, దుర్గంధ వాతావరణమే...



**ఎలా ఉన్నారమ్మా..** వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలను విద్యార్థులను అడిగితెలుసుకుంటున్న దేవేంద్రన్న.



**ఇదే భోజనం...** విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలిస్తున్న దేవేందర్ గౌడ్, ఇతర నేతలు



**ఏం చేయాలి?** ప్రభుత్వం అందించే అరకొర బడ్జెజ్‌తోనే విద్యార్థులకు ఆహారం పెట్టాల్సివస్తుందంటే నేతలకు వివరణ ఇస్తున్న ఉద్యోగి



**చిన్నారికి గోరుముద్ద...**

వసతి గృహంలోని పసివాడికి అన్నం ముద్ద తినిపించి, ఆప్యాయంగా అక్కున చేర్చుకున్న సంక్షేమ యాత్ర రథ సారధి దేవేందర్ గౌడ్





**సహపంక్తి** వసతి గృహ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న దేవేందర్ గౌడ్, ఇతర నేతలు.



**ఆర్ద్రత** తమ సమస్యలను బాహ్యప్రపంచానికి చాటిచెప్తున్న అభిమాన నాయకుడికి ఆప్యాయంగా అన్నం పెడుతున్న విద్యార్థినీ



ధైర్యం కోల్పోవద్దు

కష్టాలు, కడగండ్లను ధైర్యంతో ఎదుర్కొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరాలంటూ
వసతి గృహ విద్యార్థులో మనో స్థయిర్యాన్ని నింపిన దేవేందర్ గౌడ్, ఇతర నేతలు.



అక్కడే నిద్ర...

సంక్షేమ హాస్టళ్ల స్థితిగతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి..
వారి కళ్లు తెరిపించడానికి అక్కడే నిద్రించిన దేవేందర్ గౌడ్



**చలించని వారుంటారా?** కాళ్లు చాపుకోవడానికి కూడా స్థలం లేని ఇరుకు గదిలో పదుల సంఖ్యలో నిద్రిస్తున్న అభాగ్యులు



**ఇదీ పరిస్థితి...** తాము పర్యటించిన సంక్షేమ హాస్టళ్లలోని దుర్భర పరిస్థితులు, ప్రభుత్వ అలసత్వంపై మీడియాకు వివరిస్తున్న దేవేందర్ గౌడ్, ఇతర నేతలు.



**తనిఖీ...** పార్టీ సహచర నేతలు కడియం శ్రీహరి, మోత్కుపల్లి నర్సింహులు, గుత్తా సుఖేందర్‌రెడ్డిలతో కలిసి విద్యార్థుల పాఠ్యపుస్తకాలను పరిశీలిస్తున్న దేవేందర్ గౌడ్




**అన్న రాకతో..** దేవేంద్రన్నకు సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలుకుతున్న బంజారా మహిళలు



**కళ్లుతెరిపిద్దాం..** సంక్షేమ నిర్లక్ష్యంపై ప్రభుత్వం కళ్లుతెరిపించడానికై తాను సంక్షేమ హాస్టళ్ల యాత్ర చేపట్టానని తెలియజేస్తూ విద్యార్థుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేసిన దేవేంద్రన్న.





అండగా...

తమ హాస్టల్‌లో కనీస వైద్య సదుపాయాలు లేక రోగాలపాలై కొందరు మృత్యువాత పడ్డారంటూ విద్యార్థులు చెబుతుంటే చలించిన పోయిన నేతలు..
దేవేంద్రన్నతో కరచాలనం చేయడానికి ఉత్సాహపడిన చిన్నారులు.





**సంక్షేమానికి అర్థం ఇదా?** ప్రభుత్వ ప్రాధాన్యతల్లో పేదలు, బడుగు బలహీనవర్గాల సంక్షేమం లేకపోవడంపై నిప్పులు చెరిగిన దేవేందర్ గౌడ్. బహిరంగ సభకు పెద్దసంఖ్యలో ప్రజలు హాజరు.



# పేదలు ఇళ్ల స్థలం పొందటం జన్మహక్కు కావాలి

సృష్టిలోని ప్రతి మనిషికి అనుభూతులు, అవసరాలు ఒకే విధంగా ఉంటాయి. ప్రకృతి ధర్మాలు అందరికీ సమానంగా వర్తిస్తాయి. సూర్యోదయంతో పనులకు ఉపక్రమించి  సూర్యాస్తమయం తర్వాత నిద్రపోవడానికి గూడుకు చేరుకుంటారు. అయితే, తరతరాలుగా భారత సమాజంలో వ్రేళ్లూనుకొని పోయిన ఆర్థిక సామాజిక అంతరాలు కారణంగా కొద్దిమంది వద్ద మితిమీరిన సంపద పోగుపడగా, కోట్లాది మందికి కనీసం తలదాచుకోవడానికి ఇంత స్థలం దొరికే పరిస్థితి లేదు. కొన్ని ప్రభుత్వాలు స్వార్థంతో, అవినీతితో కొందరికి వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను దారాదత్తం చేస్తూ.. పేదలకు 60 గజాల జాగాలను కూడా ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. దీనివల్ల గూడులేని పేద కుటుంబాల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది.

ఇంకోపక్క ఆర్థిక సంస్కరణల పేరుతో  పారిశ్రామికాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది ఎకరాలను పేరు, ఊరు లేని సంస్థలకు కట్టబెడుతూ.. పేదలు నివసిస్తున్న స్థలాల్లోని గుడిసెలను బలవంతంగా కూలదోస్తున్నారు.  వారిని రోడ్డున పడేస్తున్నారు. సామాజిక అశాంతి ఏర్పడుతున్నది. ఈ నేపథ్యంలో 2004లో ప్రధాన ప్రతిపక్ష ఉపనాయకుడిగా ఉన్న టి. దేవేందర్ గౌడ్ ప్రభుత్వ విధానాలను దుయ్య బడుతూ.. పేదలపక్షాన నిలబడి వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలనే డిమాండ్‌పై ఉద్యమించారు. ప్రత్యామ్నాయం చూపకుండా పేదల ఇళ్లను బలవంతంగా ఖాళీ చేయించే దుర్మార్గాన్ని ప్రశ్నించారు. చట్టంలో మార్పు తెచ్చి ఇంటి జాగా పొందటం అన్నది ప్రతిఒక్కరికి జన్మ హక్కుగా సంక్రమించే రోజు రావాలన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు మిమ్మల్ని నిద్రపోనివ్వం

# ఎంతమందినైనా అరెస్టు చేసుకోండి

### దేవేందర్‌గౌడ్ హెచ్చరిక

***"ఇప్పటివరకు మేమెంతో సంయమనంతో వ్యవహరించాం. పేదలకు ఇళ్ల స్థలాల కోసం అడుగుతుంటే ఈ సర్కారు మొండికేస్తోంది. ఇక ఈ ప్రభుత్వానికి తెలుగు దేశమంటే ఏమిటో తెలిసొచ్చేలా చేస్తాం. భూ పోరాటంలో మా తడాఖా చూపిస్తాం'*** అని తెలుగుదేశం శాసనసభా పక్ష ఉపనేత టి. దేవేందర్‌గౌడ్ హెచ్చరించారు. ప్రస్తుతం పాదయాత్రల ద్వారా పేదలను సమీకృతం చేస్తామని, అయినప్పటికీ ప్రభుత్వం దారికి రాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. భూపోరాటానికి పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడంలో భాగంగా మంగళవారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో దేవేందర్‌గౌడ్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. ***'హైదరాబాద్ చుట్టుపక్కల, రంగారెడ్డి జిల్లాలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేనివారు లక్షలమంది ఉన్నారు. ఇతర జిల్లాల్లో పనులు లేక వేలాదిమంది ఇక్కడికి వలస వస్తున్నారు. వీరికి నీడ కల్పించాలన్న కనీస ధర్మాన్ని ఈ సర్కారు విస్మరిస్తోంది. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా ఉన్న జీడిమెట్ల ప్రాంతంలో 65 మురికివాడలున్నాయి. ఇతర ప్రాంతాల వాటిని కలిపితే వాటి సంఖ్య వేలకు చేరుకుంటుంది. నగర శివారు ప్రాంతంలోని జనాభాలో 70శాతం మంది మురికివాడల్లోనే జీవిస్తున్నారు'*** అని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి పేదల పట్ల చిత్తశుద్ధి కనిపించడం లేదని, పైగా మరింత వేధించే వైఖరిని అవలంభిస్తోందని దుయ్యబట్టారు. తెదేపా హయాంలో ఇచ్చిన వేలాది పట్టాలను, ఇళ్ల స్థలాలను వెనక్కి లాక్కొంటోందని ధ్వజమెత్తారు. అదేమని అడిగితే ఇల్లు కట్టుకోలేదు కనుక స్వాధీనం చేసుకోక తప్పదంటూ గుడిసెల్ని, ఇతర కట్టడాల్ని బలవంతంగా కూల్చేస్తుందని నిరసించారు. 'ఇక ఇక్కడి పేదలకు పోరాటం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదు. జిల్లా ప్రజలకు ఇళ్లు కట్టుకొనేందుకు స్థలమివ్వాలని ఈ ప్రభుత్వం రూ. 8వేల కోట్లు ఆర్జించేందుకు ఇక్కడ భూములను అమ్మేయడానికి ఆతృత పడుతోందని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌ను

**'హైదరాబాద్ చుట్టుపక్కల, రంగారెడ్డి జిల్లాలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేనివారు లక్షలమంది ఉన్నారు. ఇతర జిల్లాల్లో పనులు లేక వేలాదిమంది ఇక్కడికి వలస వస్తున్నారు. వీరికి నీడ కల్పించాలన్న కనీస ధర్మాన్ని ఈ సర్కారు విస్మరిస్తోంది.**

కూడా హుడాకు ఇచ్చేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. ఈప్రభుత్వం దళారీగా పక్కా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్రజల ఆస్తుల్ని కొల్లగొడుతోందని మండిపడ్డారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించేది లేదని స్పష్టం చేశారు'. 'ఇళ్ల స్థలాల కోసం వామపక్షాలు ఇప్పటివరకు పోరాటం చేసినా ప్రభుత్వం దిగివచ్చేలా కనిపించడం లేదు. అందుకే ఈ ప్రభుత్వాన్ని, సీఎం వైఎస్‌ను నిద్రపోనివ్వకుండా చేసే శక్తి ఒక్క తెదేపాకు మాత్రమే ఉంది. ముందు పాదయాత్రలు చేస్తాం. రెండో దశలో మండల స్థాయి పోరాటాలకు దిగుతాం. అప్పటికీ దిగిరాకుంటే హైదరాబాద్‌ను ముట్టడిస్తాం. సీఎం, మంత్రుల ఇళ్లను దిగ్బందిస్తాం. మిలిటరీని తెస్తారో, ఆర్మీనే రప్పిస్తారో మీ ఇష్టం ఎంతమందిని అరెస్టు చేస్తారో చేసుకోండి' అని హెచ్చరించారు. ఎమ్మెల్యే హరీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు ప్రాంతాల వారిగా సర్వే నిర్వహించి అర్హులైన వారి జాబితాలను రూపొందించాలని సూచించారు.

# పాదయాత్ర ప్రారంభం

రాష్ట్రంలో ఉన్న పేదలందరికీ ఇళ్లు ఇచ్చేంత వరకూ ముఖ్యమంత్రి వైఎస్‌ను నిద్ర పోనివ్వబోమని తెలుగుదేశం పార్టీ అగ్రనేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు దేవేందర్ గౌడ్ హెచ్చరించారు. పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ శివార్లలోని సూరారం కాలనీ నుంచి దేవేందర్ గౌడ్ గురువారం నాలుగురోజులు పాదయాత్రను ప్రారంభించారు. "రాష్ట్రాన్ని కొల్ల గొట్టిన మీ ఆస్తిలో వాటా అడిగామా? 60 గజాల స్థలం అడిగిన పాపానికి నిరుపేదలను కాల్చి చంపుతారా? ఇది ప్రజా ప్రభుత్వమా కిరాతక రాజ్యమా? ఇళ్ల స్థలాల కోసం విపక్షాలు ఆందోళన చేస్తే ఏడుగురిని అన్యాయంగా పొట్టనబెట్టుకున్నారు. ఈ అరాచకాలను చూస్తూ ఉండలేం. రాజధానిని ముట్టడించయినా మీ కళ్లు తెరిపిస్తాం" అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ భూముల వేలాలను వెంటనే ఆపాలని ... పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించ కుండా పట్టాలను ఇవ్వాలని... ఇళ్లు లేని వారందరికీ కొత్తగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని దేవేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. భూసమస్యపై ప్రభుత్వం పూర్తిగా మొండికేసిందున పాదయాత్ర చేపట్టక తప్పలేదని

**ఇళ్ల స్థలాల కోసం విపక్షాలు ఆందో ళన చేస్తే ఏడుగురిని అన్యాయంగా పొట్టనబెట్టుకున్నారు. ఈ అరాచకాలను చూస్తూ ఉండలేం. రాజధానిని ముట్టడించయినా మీ కళ్లు తెరిపిస్తాం .**

ఆయన వివరించారు. "తొమ్మిదేళ్లూ ఏం చేశారని నన్ను కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. వివిధ జిల్లాల్లో పనులు లేకపోవడంతో లక్షలాది మంది హైదరాబాద్‌కు వలసలు వస్తున్నారు. మేము అధికారంలో ఉన్న సమయంలో 1.36 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా పక్కా ఇళ్లను నిర్మించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశాము. నేను ఏం చేశానో తెలుసుకోవాలంటే కాంగ్రెస్ నాయకులు నాతో పాటు వస్తే చూపిస్తాను" అని సవాల్ విసిరారు. "రక్తాన్ని చెమటగా మార్చి నిర్మించిన ఇళ్లను కూలిస్తే వారెలా బతుకుతారు? మీరు ఇళ్లను ఇస్తున్నారని చెబుతున్నారు. అదెంత వాస్తవమో పార్టీల ఆందోళనలో భాగం పంచుకుంటున్న వేలాది ప్రజానీకమే సాక్ష్యం. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు" అని ఆయన విమర్శించారు. రంగారెడ్డి జిల్లాలోని భూములన్నిటినీ అమ్మేసి ప్రభుత్వం 8500 కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చుకోవాలని చూస్తోందని పేర్కొన్నారు. "పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వమని శాసనసభలో అడిగితే... స్థలం ఇచ్చేది లేదని సాక్షాత్తు ముఖ్యమంత్రి చెప్పారు. ఒక పక్క ప్రభుత్వం స్థలాలు వేలం వేసి ధరలు పెంచేసింది. సామాన్యుడు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితిని కల్పించింది. ఇందిరమ్మ ఇళ్లు అంటున్నారు. ఇక్కడికి వచ్చిన వారిలో ఏ ఒక్కరికైనా ఇల్లు వచ్చిందా చెప్పండి" అని దేవేందర్ గౌడ్ దుయ్యబట్టారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ఈ ఉద్యమం మరింత తీవ్రతరమవుతుందని హెచ్చరించారు.

## హోరెత్తిన దేవేందర్ భూపోరు

తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు టి. దేవేందర్ గౌడ్ నేతృత్వంలోని ఆ పార్టీ చేపట్టిన భూపోరాటానికి జనం నుంచి భారీ స్పందన లభించింది. జనం పాదంపాదం కలిపి నడువగా నేతల పాదయాత్ర ముందుకు కదిలింది. పాదయాత్ర పొడవునా పచ్చజెండాలు, తోరణాలు, బ్యానర్లతో పసుపుదనం ఆవరించింది. ఉత్సాహం ఉరకలేయగా చంటిపిల్లలతో సహా మహిళలు తరలివచ్చారు. పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం పదిన్నరకు కుత్బుల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని సురారం కాలనీ నుంచి ఈ పాదయాత్రను దేవేందర్ గౌడ్ ప్రారంభించారు. పార్టీ నేతలు , కార్యకర్తలు తరలిరాగా కాలనీ మధ్యలోని గ్రౌండ్‌లో జరిగిన సభలో దేవేందర్‌గౌడ్, ఇతర నాయకులు ప్రసంగించారు. పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చేంతవరకు తాము విశ్రమించేది లేదని దేవేందర్ గౌడ్, ఇతర నేతలు

ప్రజలు వెన్నంటి నడువగా దేవేందర్‌గౌడ్ పాదయాత్రను ప్రారంభించారు. హైదరాబాద్‌- నర్సాపూర్ ప్రధాన రహదారి వెంబడి సాగిన ఈ యాత్ర శాపూర్‌నగర్, జీడిమెట్లలోని సుభాష్‌నగర్, మచ్చ బొల్లారం తదితర ప్రాంతాల మీదుగా శామీర్‌పేట్ మండలం జవహర్‌నగర్‌కు రాత్రి చేరుకుంది. మధ్యాహ్నం సుభాష్‌నగర్‌లోని బస్తీ గుడిసెల వద్ద నాయకులు పేదలతో కలిసి భోజనాలు చేశారు. జవహర్‌నగర్ వద్ద ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ఆయా బస్తీల ప్రజలు ఎక్కడిక్కడ యాత్రలో భాగస్వాములు కావడంతో దారిపొడవునా వందలాది మందితో ఈ యాత్ర సాగింది. 'ఈ ప్రభుత్వం జిల్లాలోని ప్రజల ఆస్తిగా ఉన్న విలువైన భూముల్ని అమ్మి కోట్ల రూపాయలు కొల్లగొట్టేందుకు చూస్తోంది. ఇక్కడి వారికి ఇక నిలువ నీడ కూడా ఉండదు. అందుకే ప్రత్యామ్నాయం లేక పోరాటానికి దిగాల్సి వస్తోంది. వలస వచ్చిన ప్రజలు నడిరోడ్లపై నివసిస్తున్నారు. వీరిని చూసైన ప్రభుత్వం చలించడం లేదు' అని దేవేందర్ గౌడ్ దుయ్యబట్టారు.

# అమ్మటం ఆపి పేదలకు ఇళ్ల స్థలాలివ్వండి

ప్రభుత్వం తక్షణమే రియల్ ఎస్టేట్ వ్యాపారం మాని, నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే త్వరలోనే రెండో దశ ఆందోళన ప్రకటిస్తామని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, మేడ్చల్ ఎమ్మెల్యే టి. దేవేందర్ గౌడ్ పేర్కొన్నారు. జవహర్‌నగర్ గ్రామంలో పాదయాత్ర రెండోరోజు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. వాస్తవంగా నిరుపేదలను చిన్నచూపు చూస్తూ ఇష్టానుసారంగా రాజీవ్ గృహకల్ప పేరుతో పిచ్చుకగూళ్లలా ఇళ్లు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ పథకానికి డబ్బులు చెల్లించిన నిరుపేదలు వాపస్ తీసుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ పథకం పెట్టి మిగులు భూములు అమ్మి సొమ్ము చేసుకోవాలని చూస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదల పరిస్థితి మరీ దారుణంగా తయారయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పాదయాత్రలో పేద మహిళలు ఎక్కువగా పాల్గొనటంతో ఓర్వలేక మంత్రులు వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, దీన్ని ప్రజలు క్షమించరని ఆయన అన్నారు. పేదలను విస్మరిస్తే జనాన్ని సమీకరించి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చ రించారు. పాదయాత్ర అనంతరం విశ్లేషించి తదుపరి కార్యక్రమం ప్రకటిస్తామని దేవేందర్ గౌడ్ అన్నారు. జలాల సాధనకు తాను గతంలో పాదయాత్ర చేస్తే నీరు వస్తోందని ప్రకటించిన ప్రభుత్వం ఏడాదిన్నర అయినా అమలు చేయలేదని విమర్శిం చారు. పాదయాత్రలో తెదేపా అధికార ప్రతినిధి కె. హరీశ్వర్‌రెడ్డి, పి. మహేందర్‌రెడ్డి, ఎన్. రవికుమార్, ప్రభాకర్‌గౌడ్, ఎంపీపీ ఎన్.యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు బి. రామరాజుయాదవ్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

> **వాస్తవంగా నిరుపేదలను చిన్నచూపు చూస్తూ ఇష్టానుసారంగా రాజీవ్ గృహకల్ప పేరుతో పిచ్చుకగూళ్లలా ఇళ్లు నిర్మిస్తున్నారు.**

## ' పేదల నుంచి భూముల్ని గుంజుకొని పెద్దలకు పెడ్తున్నరు'

పేదలకు సుఖం లేకుండా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వలేమని తెదేపా సీనియర్ నేత దేవేందర్‌గౌడ్ హెచ్చరించారు. ఏ ప్రభుత్వమైనా పెద్దల భూములను పేదలకు పంచుతుందని, కానీ ప్రభుత్వం దానికి భిన్నంగా పేదల నుంచి గుంజి పెద్దలకు పెడుతుందని ఆయన విమర్శించారు. ఇలాంటి పాలన మన రాష్ట్రంలో తప్ప దేశంలో ఎక్కడా లేదన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని కోరుతూ దేవేందర్ గౌడ్ చేపట్టిన పాదయాత్ర ఉప్పల్ సర్కిల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఉప్పల్ రింగ్‌రోడ్డులో జరిగిన సభలో దేవేందర్‌గౌడ్, ఎమ్మెల్యే హరీశ్వర్‌రెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యులు అల్లాడి రాజ్‌కుమార్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతరావు, శాగలింగంలు పాల్గొన్నారు.

# 'ప్రజలు తిరగబడే రోజు వస్తుంది'

ఒక నియంతలా... రాష్ట్రాన్ని మీ సొంత ఎస్టేటులా మార్చి పాలన సాగిస్తున్న మీపై ప్రజల తిరుగుబాటు తప్పదు. వారంతా ఏకమై మిమ్మల్ని భూస్థాపితం చేసేరోజు ఎంతో దూరంలో లేదని ముఖ్యమంత్రిపై తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు టి. దేవేందర్‌గౌడ్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రాన్ని ఓ రియల్ ఎస్టేట్ కంపెనీగా మార్చేసి తన కుటుంబ సభ్యులు,బంధువులతో దోచుకుంటున్నారని ఆరోపిం చారు. పేదలకు ఇళ్లస్థలాల పట్టాల కోసం చేపట్టిన పాదయాత్ర మూడోరోజైన శనివారం ఆయన రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ మున్సిపాల్టీ ఎన్టీఆర్ నగర్ బస్తీలో పార్టీ ఎమ్మెల్యే హరీశ్వర్‌రెడ్డి తదితరులతో కలిసి బహిరంగ సభలో, విలేకరుల సమావేశంలో మాట్లా డారు. 'జమీన్‌లు, ఎస్టేట్లతో భూమి మొత్తం భూస్వాముల చేతుల్లో ఉన్న రోజుల్లో జమీందారీ వ్యవస్థను రద్దు చేసి భూపరిమితి చట్టాన్ని తెచ్చారు. పేదలకు ఆ భూమి పంచారు. అయితే దేశంలోనే తొలిసారి అసైన్డ్ భూముల చట్టానికి సవరణ తెచ్చి పేదల భూములను పెద్దలకు కేటాయించే అప్రజాస్వామిక చర్యలకు ఈ సీఎం ఒడిగట్టారు. వేల ఎకరాల రైతుల భూముల్ని లాక్కొని ఎస్‌ఈజెడ్‌ల పేరిట పెద్దల పరం చేస్తున్నారు. కొత్త జమీందారీ వ్యవస్థను సృష్టించి రాష్ట్రాన్ని దోచుకుం టున్నారు' అని దుమ్మెత్తిపోశారు. 'ఇక్కడి భూముల్ని పెద్దలకు అమ్మి ఆ డబ్బుల్ని ప్రాజెక్టులంటూ తీసుకుపోతున్నారు. అక్కడి కాంట్రాక్టర్లూ సీఎం సంబంధీకులే. ఆ రూపేణా సర్కారు డబ్బు వారి జేబుల్లో వేసుకుని తిరిగి ఆ ధనంతో ఇక్కడి భూములు కొని వ్యాపారం చేస్తున్నారు' అని ఆరోపించారు.

> **"భూమి మొత్తం భూస్వాముల చేతుల్లో ఉన్న రోజుల్లో జమీందారీ వ్యవస్థను రద్దు చేసి భూ పరిమితి చట్టాన్ని తెచ్చారు. పేదలకు ఆ భూమి పంచారు. అయితే అసైన్డ్ భూముల చట్టానికి సవరణ తెచ్చి పేదల భూములను పెద్దలకు కేటాయించే అప్రజాస్వామిక చర్యలకు ఈ సీఎం ఒడిగట్టారు. వేల ఎకరాల్ని ఎస్ఈజెడ్‌ల పేరిట పెద్దల పరం చేస్తున్నారు. కొత్త జమీందారీ వ్యవస్థను సృష్టించి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు"**
>
> **- దేవేందర్‌గౌడ్**

**ఇక సాగనివ్వం:** "ఇప్పటివరకు మీరు ఆడింది ఆట, పాడింది పాటగా మారింది. ఇకపై దీన్ని సాగనివ్వం. ఏ అధికారయినా పేదల గుడిసెల జోలికి వచ్చి ఇబ్బందిపెట్టాలని చూస్తే... వారి సంగతేంటో మేం తేలుస్తాం" అని దేవేందర్ హెచ్చ రించారు. ఈ పరిణామాలు పేదల్లో అలజడిని రేపుతున్నాయని, దాని ప్రతిస్పందనే

సరూర్‌నగర్లో శుక్రవారం జరిగిన సభలో మంత్రి ధర్మాన ప్రసాదరావుపై పేదల తిరుగుబాటని వివరించారు. ఇది నాంది మాత్రమేనన్నారు. పట్టణ విధానాన్ని రూపొందించి ప్రతి ఒక్క పౌరునికీ ఇంటిని ప్రాథమిక హక్కుగా అమలు చేయాలని, తమ ప్రభుత్వం వస్తే దాన్ని తాము అమలు చేయిస్తామని తెలిపారు.

**చిన్నారెడ్డీ... చేతనైంది చేసుకో:** బినామీ పేర్లతో భూములు కలిగి ఉన్నానంటే మంత్రి చిన్నారెడ్డి తనపై చేసిన ఆరోపణలపై దేవేందర్ స్పందిస్తూ 'ప్రభుత్వం నీ చేతిలో ఉంది. నావద్ద అక్రమంగా భూములుంటే నీ చేతనయింది చేసుకో.. చేతకాకుంటే నోరు మూసుకొని ఊరుకో? నీ భూముల సంగతి, నా భూముల సంగతి తరువాత తేల్చుకుందాం. ఇద్దరమూ ఎక్కడికీ పోము. ముందు పేదల సంగతి తేల్చండి' అని తీవ్రంగా మండిపడ్డారు. అసలు సమస్యను పక్కదోవ పట్టించడానికి కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడల్లో భాగమే ఈ ఆరోపణలన్నారు.

*అధికారంలోకి రాగానే భూ సంస్కరణలను అమలు చేస్తాం. మిగులు భూములను పేదలకు పంచుతాం. సాగుదారుకే అధిక ప్రయోజనముండేలా కౌలుదారు చట్టాలను సవరిస్తాం అని దేవేందర్ గౌడ్ ప్రకటించారు. బడి మానేస్తున్న వారి సంఖ్యను పూర్తిగా తగ్గించేందుకు మధ్యాహ్న భోజన పథకాన్ని పదోతరగతి వరకు తాము పొడిగిస్తామని దేవేందర్ ప్రకటించారు. పేదల పిల్లల్లో పౌష్ఠికాహార లోపం నివారణకు గ్లాసు పాలు కూడా అందజేస్తా మన్నారు. వాడవాడలా పేదల పిల్లల కోసం గురుకుల పాఠశాలలు నెలకొల్పి పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తాం. సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు పెంచుతాం అని తెలిపారు.*

# సర్కారీ భూముల్ని అమ్మనివ్వం

## ముగిసిన దేవేందర్‌గౌడ్ పాదయాత్ర
## బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన జనం

బడుగులకు ఇళ్లస్థలాలివ్వాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత టి.దేవేందర్‌గౌడ్ రంగారెడ్డి జిల్లాలో చేపట్టిన పాదయాత్ర నాలుగవ రోజున ముగిసింది. ఆ సందర్భంగా రాజేంద్రనగర్ మున్సిపాల్టీ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి వద్ద జరిగిన బహిరంగ సభలో చంద్రబాబుతో పాటు సీనియర్ నేతలు హరీశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, పెద్దిరెడ్డి, రాజకుమారి, రంగారెడ్డి జిల్లా తెదేపా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. భారీ జనసందోహాన్ని ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగిస్తూ ప్రభుత్వ భూములు విక్రయాలను ఎక్కడికక్కడ అడ్డుకోవాలన్నారు. పేదలందరికీ ఇళ్ల స్థలాలిచ్చే వరకూ సర్కారు భూములను అమ్మకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల ఇంటి జాగాల కోసం సాగిస్తున్న పోరును మరింత ఉధృతం చేస్తామన్నారు. దీన్ని రాష్ట్ర వ్యాప్తం చేసి పేదలకు అండగా నిలుస్తాం. రాష్ట్రంలో ప్రతి ఒక్కపేద కుటుంబానికీ ఇంటి స్థలం వచ్చే దాకా రాజీలేని పోరు సాగిస్తాం. ఈ ప్రభుత్వం ఉండేదింకా 20 నెలలు. అప్పటివరకు ప్రభుత్వంపై అన్ని విధాలా ఒత్తిడి తెచ్చి పేదలకు తలదాచుకోవడానికి ఇంటి జాగాలివ్వకపోతే .. మేం అధికారంలోకి రాగానే ఈ భూములన్నిటినీ పేదలకు పంచుతాం. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలిస్తాం." అని ప్రకటించారు. ఇంటి జాగాలడిగిన పాపానికి ముదిగొండలో నిరుపేదలను అతి కిరాతకంగా కాల్చించిన చరిత్ర ఈ ప్రభుత్వానిదన్నారు. "పోలీసు జులంతో పేదల ఉద్యమాలను అణచివేద్దామని వైఎస్ భావిస్తున్నారు. అది సాధ్యం కాదు, పేదలంతా ఏకమైతే ఆయన పారిపోకతప్పదు. ఆయన ఆటలు సాగనివ్వం" అని హెచ్చరించారు.

> **ప్రభుత్వం ఉండేదింకా 20 నెలలు. అప్పటివరకు ప్రభుత్వంపై అన్ని విధాలా ఒత్తిడి తెచ్చి పేదలకు తలదాచుకోవడానికి ఇంటి జాగాలివ్వకపోతే .. మేం అధికారంలోకి రాగానే ఈ భూములన్నిటినీ పేదలకు పంచుతాం.**

**కబ్జాదార్ల సంగతి మాకు వదిలేయండి :** తాము రాజకీయ లబ్ధి కోసమో, ఎన్నికల్లో లాభం కోసమో ఈ ఉద్యమాన్ని చేపట్టడం లేదని బాబు తెలిపారు. "సొంతింట్లో పేద వాడు ఆనందంగా గడపాలనేది నా కోరిక. రాష్ట్రంలో పేదలకు దక్కాల్సిన భూములను

కాం(గెస్ వాళ్లు అన్యాక్రాంతం చేస్తున్నారు. ప్రభుత్వ భూములను సీఎం అనుయాయులు, మంత్రులు, ఎమ్మెల్యేలు కబ్జా చేస్తున్నారు. పేదల దగ్గరున్న భూములను ప్రభుత్వం తీసేసుకొని.. డబ్బున్న వారికి కట్టబెడుతోంది. ఈ ప్రభుత్వం పేదల వ్యతిరేక విధానాలనే మేం తప్పుపడుతున్నాం. అంతే తప్ప నాకు, సీఎం వైఎస్‌కు మధ్య వ్యక్తిగత తగాదా కాదిది" అని స్పష్టం చేశారు. తెదేపా హాయాంలో హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధితో భూముల విలువలు పెరగడంతో పేదల ఇంటి జాగాలపై ఈ ప్రభుత్వం కన్ను పడింది. వీళ్లు అధికారంలోకి వచ్చాక పేదలకు ఇళ్ల స్థలాల్విలేదు సరికదా, నాడు బడుగులకు మేం ఇచ్చిన భూములను సైతం వెనక్కు లాగేసుకొని, డబ్బున్నవాళ్లకు కట్టబెడుతున్నారు." అని ధ్వజమెత్తారు. ప్రత్యేక ఆర్థిక మండళ్ల పేరుతో పేదల భూములను, వ్యవసాయ భూములను బడాబాబులకు ధారాదత్తం చేస్తున్నారనీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. వందల ఎకరాలను ఐటీపార్కులకు, సెజ్‌లకు కట్టబెడుతున్న ప్రభుత్వం.. పేదవాడు తలదాచుకోవడానికి జానెడు జాగా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్ చుట్టుపక్కల కనపడ్డ భూమినల్లా కాం(గెస్ వారు కబ్జా పెట్టేస్తున్నారని నిందించారు. ఇలాంటి వారెవరైనా సీఎం పేరుచెప్పుకొని హైదరాబాద్, రంగారెడ్డి పరిధిలో భూ ఆక్రమణలకు పాల్పడి మిమ్మల్ని బెదిరిస్తే వాళ్లను పట్టుకొని ఓ గదిలో బంధించి, నాకు సమాచారం ఇవ్వండి వాళ్ల సంగతి మేం తేలుస్తాం" అని జనానికి పిలుపునిచ్చారు.

> **ఇప్పటికైనా పేదల కష్టాలను గమనించండి. మీ వైఖరి మార్చుకొని, బడుగులకు తలదాచుకునేందుకు ఇంటి జాగాలివ్వండి. కాదంటే చూస్తూ ఊరుకోం. పేదలందరినీ సమీకరించి హైదరాబాద్‌ను ముట్టడిస్తాం.**

**వైఎస్! మీ ఇంట్లోకొస్తాం!! దేవేందర్‌గౌడ్ హెచ్చరిక**

పేదలకు ఇళ్లస్థలాలివ్వాలన్న డిమాండ్‌ను ముఖ్యమంత్రి పట్టించుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని తెదేపా సీనియర్ నేత దేవేందర్‌గౌడ్ హెచ్చరించారు. ***"వైఎస్ ఇప్పటికైనా పేదల కష్టాలను గమనించండి. మీ వైఖరి మార్చుకొని, బడుగులకు తలదాచుకునేందుకు ఇంటి జాగాలివ్వండి. కాదంటే చూస్తూ ఊరుకోం. పేదలందరినీ సమీకరించి హైదరాబాద్‌ను ముట్టడిస్తాం. మీ ఇంటిని ముట్టడిస్తాం. పేదలందరితో మీ ఇంటికి వస్తాం. పేదలకు ఇళ్లను ఇచ్చేంతవరకు అక్కడి నుండి కదలం. ఏ సైన్యాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకుంటారో పెట్టుకోండి తేల్చుకుందాం"*** అని సవాల్ విసిరారు. వైఎస్ నియంతృత్వ ధోరణితో పేదల హక్కులను కాలరాస్తున్నారంటూ దేవేందర్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వమే దళారీగా వ్యవహరి స్తోంది. తమ భూ అమ్మకాలను ఆపేది లేదని,

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వబోమని వైఎస్ అంటున్నారు. సీఎం తన నియంతృత్వ పోకడలు మానుకోకపోతే, పేదల ఉసురు కొట్టుకొని కాలగర్భంలో కలిసిపోతారు అని అన్నారు.

**కొత్త పెత్తందార్లను సృష్టిస్తున్నారు:** ***'స్వాతంత్ర్యానంతరం దేశంలో భూస్వామ్య వ్యవస్థను పోగొట్టడానికి వివిధ ప్రభుత్వాలు అనేక చట్టాలు చేశాయి. భూస్వాముల వద్ద ఉన్న భూములను పేదలకు ఇవ్వడానికి యత్నించాయి. వైఎస్ మాత్రం మళ్లీ తిరోగమనంలో పోతున్నారు. పేదల భూములు లాగేసుకుని పెద్దలకు ఇచ్చేస్తున్నారు"*** అని దేవేందర్ ధ్వజమెత్తారు. వైఎస్ బంధువులు, అనుయాయులు, కాంగ్రెస్ నేతలకు భూములు కట్టబెడుతూ ఈ ప్రభుత్వం కొత్త పెత్తందార్లను మళ్లీ సృష్టిస్తోందన్నారు. ఇది పెత్తందారుల ప్రభుత్వమని, దుర్మార్గపు సర్కారని మండిపడ్డారు. "నీ పాలన ఎంతో బాగుంటుందని కితాబునిచ్చుకుంటున్నావు. ఒక్కసారి మాతో రా.. గ్రామాల్లోకి వెళదాం. నీ పరిపాలన ఎంత చక్కగా ఉందో తెలుసుకుందువుగాని" అంటూ ఎద్దేవా చేశారు.

## పాదయాత్రకు అనూహ్య స్పందన

తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఆ పార్టీ శాసనసభాపక్ష ఉపనేత టి. దేవేందర్‌గౌడ్ నేతృత్వంలో చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించినట్లు రాజకీయవర్గాలు విశ్లేషించాయి. భూపోరాటంపై పార్టీ ఉధృతంగా ముందుకు సాగడానికి, ప్రభుత్వంపై ఉద్యమ గళమెత్తడానికి ఈ పాదయాత్ర నాంది పలికింది. ఈ పాదయాత్ర ముగింపు సభ ద్వారా దేవేందర్ గౌడ్ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూముల వేలం తక్షణమే నిలిపివేయాలని, ఇకముందు ఈ భూముల పందేరాలు తమ శవాలపై నుంచి గాని సాగనీయబోమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ముందుకు కదలనీయబోమని, ప్రాణాలైన అర్పించి పేదలను కాపాడుతామని ప్రతినబూనారు. మరోపక్క ఈ యాత్ర ద్వారా పార్టీ శ్రేణుల్లోని స్తబ్ధత తొలగించి పోరుదిశగా అడుగులు వేయించడానికి వీలుకల్గింది.



**పేదల గూడు** నివేశన స్థలాలు లేక రోడ్డుపక్కనే గుడారాలు వేసుకుని తలదాచుకుంటున్న పేదలు.



**పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందే...** బడాబాబులకు వందల ఎకరాల భూములను అప్పజెప్పుడతూ పేదలను నిర్లక్ష్యం చేస్తున్న సర్కార్ తీరును ఎండబడుతూ పాదయాత్ర ప్రారంభించిన దేవేంద్రన్న.




**మహిళల మద్ధతు** దేవేంద్రన్న ప్రారంభించిన ఇళ్లస్థలాల ఉద్యమానికి మహిళల మద్ధతు.




**చిన్నారుల కేరింతలు** అభిమాన నేతను చూసిన ఆనందంలో చిన్నారుల కేరింతలు



**మడమతిప్పేది లేదు...**

పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలంటూ ప్రారంభించిన యాత్రను
ఎట్టి పరిస్థితుల్లో విరమించేది లేదు.. పేదలకు న్యాయం జరగాల్సిందే...



**నీరాజనం...** దేవేంద్రన్న పాదయాత్రకు జనం అడుగడునా నీరాజనాలు పలికారు. మహిళలు హారతులిచ్చారు.





**అడుగడుగునా...** పేదల తరుపున పాదయాత్ర చేస్తున్న దేవేంద్రన్నకు అడుగడుగునా మహిళల అభినందనలు.. ఆశీస్సులు.





**ఇది కూడా దక్కనివ్వరా?...** తమ గూడును ప్రభుత్వం ఉంచుతుందో లేదోనన్న భయాన్ని వ్యక్తం చేస్తున్న బాధితులు.





**మేము సైతం...** దేవేంద్రన్న చేస్తున్న భూ పోరాటానికి మద్ధతు పలికిన మైనార్టీ సోదరులు,సోదరీమణులు.





అర్జీలు పాదయాత్ర పొడవున దేవేంద్రన్న అర్జీలు సమర్పించిన పేదలు.




**చెకప్** పాదయాత్రలో పాల్గొంటున్న దేవేంద్రగౌడ్ వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు.



**ప్రజల మధ్యనే** యాత్ర సందర్భంగా రాత్రి వేళల్లో విశ్రమించిన దేవేందర్ గౌడ్



**ప్రాథమిక హక్కు కావాలి**

ప్రతి పౌరుడికి ఇంటి జాగాను పొందడం ప్రాథమిక హక్కు కావాలంటూ..
తన ఆలోచన విధానాన్ని ఆవిష్కరించిన దేవేందర్ గౌడ్.. శ్రద్ధగా ఆలకిస్తున్న సామాన్యులు





**సామాన్యులతో కలసిమెలిసి...** పాదయాత్ర సందర్భంగా సామాన్యులతో కలిసి భోజనం చేస్తున్న దేవేంద్రన్న.






**పూలే స్ఫూర్తి** సామాజిక విప్లవం రావాలన్న జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ప్రజ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానన్న దేవేంద్రన్న.




**కోలాహలం** దేవేంద్రన్న యాత్రలో కళాకారుల కోలాహలం




**భారీ సభ** మైలార్‌దేవ్‌పల్లి (రాజేంద్రనగర్, హైదరాబాద్) వద్ద జరిగిన బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు.



**అభివాదాలు** బహిరంగ సభకు తరలివచ్చిన ప్రజలకు అభివాదం తెలుపుతున్న చంద్రబాబునాయుడు, దేవేందర్ గౌడ్ తదితరులు




**అల్టిమేటం** పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూముల వేలం తక్షణమే నిలిపివేయాలని, ప్రాణాలైన అర్పించి పేదలను కాపాడుతామని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు.





**అనూహ్య స్పందన...**

దేవేందర్ గౌడ్ చేపట్టిన భూ పోరాటానికి అనూహ్య స్పందన లభించింది. ప్రజలు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేశారు.





**రాజీపడేది లేదు...** పేదల హక్కుల పరిరక్షణలో రాజీలేని పోరాటం చేస్తామని బహిరంగ సభ సాక్షిగా స్పష్టం చేసిన దేవేందర్ గౌడ్.